ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM, SRIKAKULAM
26-3-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 54, పేజీలు : 12 వెల : 8.00

నన్ను అరెస్టు చేస్తే అమెరికాలో విధ్వంసమే: ట్రంప్
హత్య కేసులో చిలుక సాక్ష్యం.. దోషులకు జీవిత ఖైదు



## మొదటి సారి.. మోడీ కళ్లలో భయాన్ని చూశా

### రూ. 20వేల కోట్ల పెట్టుబడులు ఎవరివి?

### అదానీకి డొల్లకంపెనీలు లేవా?: రాహుల్

**న్యూఢిల్లీ, మార్చి 25:** సూరత్‌కోర్టు రెండేళ్ల జైలుశిక్ష విధిస్తూ చెప్పిన తీర్పు వెలువడిన మరుసటిరోజే రాహుల్ గాంధీని వాయనాడు ఎంపిగా అనర్హతవేటు పడిన తర్వాత ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ మొదటిసారిగా మీడియా ముందుకువచ్చారు. అదానితో ప్రధాని మోడీకి, బిజెపికి ఉన్న సంబంధాలను స్పష్టంచేయాలన్న తన పోరాటం ఇంతటితో ఆగదని, ప్రజలకోసం పోరాడుతూనే ఉంటానన్నారు. అందువల్లనే మోడీ ప్రభుత్వం ఇలాంటి పద్ధతులను అవలంభిస్తోందన్నారు. మొదటిసారిగా మోడీ కళ్లల్లో భయం కనిపిస్తున్నదని రాహుల్ పేర్కొన్నారు. అంతేకాకుండా తనను ఒబిసి కులాల వ్యతిరేకిని అని చిత్రించడం కూడా ఆదాని వ్యవహారంనుంచి ప్రజలను పక్కదారిపట్టించడానికేనని అన్నారు. తనపేరేమీ వీర్‌సావర్కర్ కాదని రాహుల్ గాంధీ అని క్షమాపణ చెప్పేప్రసక్తేలేదని ఆయన స్పష్టంచేస్తూ అదానికి డొల్లకంపెనీలున్నాయని తాను ఒక్కటే ప్రశ్న వేసానని, 20వేల కోట్లు పెట్టుబడులుపెట్టారని, ఈ సొమ్ము అదానిది కాదాని, ఈ సొమ్ము ఎవరిదన్నదే తానుప్రశ్నించినట్లు రాహుల్ తెలిపారు.

అంతేకాకుండా పార్లమెంటులో తాను ఆధారాలను ప్రస్తావించానని అదానికి ప్రధాని నరేంద్రమోడీకి ఉన్న సాన్నిహిత్యంపై రుజువులు చూపానని ఆయన అన్నారు. అయితే తన వ్యాఖ్యలు, ప్రసంగాలను రికార్డులనుంచి తొలగించారని స్పీకర్‌కు తాను సమగ్ర లేఖను కూడా రాసినట్లు తెలిపారు. ≫2



## నేడు షార్ నుంచి 'ఎల్‌విఎం3' రాకెట్ ప్రయోగం

### వన్‌వెబ్ ఉపగ్రహాలు కక్ష్యలోకి

### తర్వాత మరిన్ని కమర్షియల్ రాకెట్లు: చైర్మన్ సోమనాథ్

**శ్రీహరికోట (తడ), మార్చి 25 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ మరో వాణిజ్య ప్రయోగానికి సిద్ధమైంది. ఆదివారం ఉదయం 9 గంటలకు తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఎల్‌విఎం3-ఎం3 రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. ఈ రాకెట్ ద్వారా యుకెకి చెందిన వన్‌వెబ్ కంపెనీ వారి 36 ఉపగ్రహాలను అంతరిక్ష కక్ష్యలోకి చేర్చడం భారత్ లక్ష్యం. జిఎస్‌ఎల్‌వి మార్క్3 సిరీస్‌లో ఇది 6వ ప్రయోగం. ఉపగ్రహాలను ఈ తరహా రాకెట్ల ద్వారా ప్రయోగించడం ఇది మూడోసారి. జిఎస్‌ఎల్‌వి మార్క్3 అంటే భారత్ ప్రయోగించిన అతిపెద్ద రాకెట్లలో ప్రథమ స్థానంలో ఉంటుంది. అందుచేతనే దీనికి ఇటీవల బాహుబలిగా ప్రచారం ఉంది. ఈ సారి ఎల్‌విఎం3-ఎం3 పేరుతో ఈ రాకెట్‌ను శాస్త్రవేత్తలు రూపొందించారు. లాంచ్ వెహికల్ మిషన్-3, మోడల్-3గా ఈ పేరు పెట్టారు. శ్రీహరికోట నుంచి గత అక్టోబర్ 23న ఎల్‌విఎం3, ఎం2 పేరుతో నిర్మించిన రాకెట్ ద్వారా వన్‌వెబ్‌కు చెందిన 36 ఉపగ్రహాలను కక్ష్యకు చేర్చి ఉన్నారు. ప్రస్తుతం అదే తరహాలో ఈ రాకెట్‌ను రూపొందించి అదే సంస్థకు చెందిన ఇంకో 36 ఉపగ్రహాలను ప్రయోగిస్తున్నారు. అప్పటి, ఇప్పటి రాకెట్ నిర్మాణానికి, ఉపగ్రహాల అమరికకు పెద్ద తేడాలేదు. అయితే ఇప్పటిదాకా న్యూ స్పేస్ ఇండియా ≫2



సభా వేదిక మీద సీఎం జగన్‌తో సెల్ఫీలు దిగుతున్న రాష్ట్ర మంత్రులు

## మహిళా సాధికారతే లక్ష్యం

### 2.25లక్షల కోట్లు సంక్షేమ పథకాల రూపంలో అందించాం

### బ్యాంకుల ద్వారా మహిళల ఆర్థిక పరిపుష్టికి పూర్తి సహకారం

### దెందులూరులో వైఎస్ఆర్ ఆసరా పథకాన్ని ప్రారంభించిన సిఎం జగన్

**ప్రభాతవార్త-ఏలూరు:** రాష్ట్రంలో మహిళల పొదుపు సంఘాలకు వివిధ రూపాల్లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు భారతదేశంలో మరే రాష్ట్రంలో కుడా అమలు కావడంలేదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి అన్నారు.వైఎస్సార్సీ ప్రభుత్వం అధికారం చేపట్టిన 45నెలల్లో మహిళలకు వివిధ సంక్షేమ,అభివృద్ధి రూపంలో ఇప్పటి వరకు 2లక్షల 25వేల కోట్లరూపాయలు అందించామని అన్నారు. రాష్ట్రంలో మహిళలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,పొదుపు సంఘాల అభివృద్ధి చూసి యావత్తు భారతదేశం ఆంధ్రప్రదేశ్ వైపు తొంగి చూస్తుందని అన్నారు.ఏలూరు జిల్లాలో దెందులూరులో జరుగతున్న సభకు భారీ స్థాయిలో మహిళలు హజరుకావడం, మహిళ సాధికారతకు అద్దం పడుతుందని అన్నారు. శనివారం ఏలూరుజిల్లా దెందులూరు గ్రామంలో జాతీయ రహదారి వద్ద ఏర్పాటు చేసిన భారి బహిరంగ సభలో సిఎం జగన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైఎస్ఆర్ ఆసరా పథకాన్ని ముడోవ విడతగా దెందులూరు సభ వేదిక నుండి అధికా రికంగా బటన్ నొక్కి నిధులను విడుదల చేసారు.ఈ సందర్బంగా సిఎం జగన్ మాట్లడుతూ గత ప్రభుత్వ హాయంలో డ్వాక్రా మహిళలకు అప్పటి సిఎం చంద్రబాబు రూణమాఫి చేస్తామని గాలికి వదిలేసారు.అదే విధంగా 2016సం. అక్టోబరు నెల నుండి పొదుపు సంఘాలకు అందించే సున్నా వడ్డీ పథ కాన్ని సైతం నిలిపివేసరాన్నారు.అయితే నా పాదయాత్ర సమయంలో ఎంతో మంది మహిళలు తమ గోడు ఆవేదన చూసి ≫11

## రైతులకు మేలుచేసే 'ఇ-క్రాపింగ్'

### చిన్న, మధ్యతరహా రైతులకు 1.5 లక్షలు పైగా పంప్‌సెట్లు

### ఆధునిక సాంకేతికతతో రైతు భరోసా కేంద్రాలు

### వైఎస్సార్ అగ్రిటెస్టింగ్ ల్యాబ్‌లు అందుబాటులోకి: సిఎం జగన్



**విజయవాడ.మార్చి25 ప్రభాతవార్తప్రతినిధి:** రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే ఇ-క్రాపింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 10,500లకు పైగా రైతు భరోసా కేంద్రాలతో పాటుగా హైరింగ్ సెంటర్లోను ఇంటర్నెట్,ఇతర టెక్నాలాజీని అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.రైతులతో ఏర్పడ వ్యవసాయ సలహామండళ్ల సమావేశాలు రెగ్యూలర్‌గా జరగాలన్నారు. ఎప్పటికప్పుడు సమావేశ అంశాలను జిల్లా కలెక్టర్లు దృష్టికి తీసుకుని వెళ్ళాలన్నారు. రైతుల వ్యవసాయ అవసరాలకు అనుగుణంగా నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా తొమ్మిది గంటల పాటు ఉచితం అందజేయాలన్నారు. పోలం బడి షేడ్యూల్‌ను ఆర్బీకెల్లో ఉంచాలన్నారు, వైఎస్సా ర్ లగ్రి టెస్టింగ్ ల్యాబులను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులకు ధృవీకరణను ఇవ్వాలన్నారు. సిఎం యాప్ వినియోగంపై గ్రామ సచివాలయాల్లో సిబ్బందికి పరిజ్ఞానం ఉండాలన్నారు. ఉద్యానశాఖకు సంబంధించి గ్రామ సచివాలయాల్లో ఖాళీగా ఉన్న 2038 పోస్టులను భర్తీ చేయాలన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల కోరిన ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు నిర్దేశిత సమయంలోగా అందాలని స్పష్టం చేసారు. నేచరల్ ఫార్మింగ్‌పైన రైతులకు అవగాహన కలిగించాలన్నారు. వ్యవసాయరంగానికి ఉచిత విద్యుత్తు, బోరుబావుల ఏర్పాటు ఇతర ప్రయోజిత అంశాలపై సిఎం జగన్ ఆయా విభాగాల అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.

తొమ్మిదిగంటల పాటు పగటి సమయాల్లో ఉచిత విద్యుత్తును అందిస్తామన్న వాగ్దానాన్ని కచ్చితంగా అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. ఇప్పటికే అమలులోకి వచ్చిన ఈ వాగ్దానాన్ని నిరాటంకంగా ముందుకు తీసుకుని పోతామన్నారు. వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక విజ్ఞానానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తునే సేంద్రీయ విధానాలను ప్రోత్సహిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.చిరుధాన్యాలను ప్రోత్సహించే దిశలో చర్యలు చేపట్టామన్నారు. రాష్ట్రంలో వర్షపాతం, పంటల సాగు, ఇ- క్రాపింగ్, వ్యవసాయ మండళ్ల సమావేశాలు, ఎరువుల పంపిణీ, వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలపై సిఎం జగన్ వివరిస్తూ ఈ ≫2

## 'స్కిల్' స్కాంలో జివిఎస్ భాస్కర్ అరెస్టు

**విజయవాడ, మార్చి25, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కుంభకోణంలో సీమెన్స్ మాజీ ఉద్యోగి జివిఎస్ భాస్కర్‌ను అరెస్ట్ చేసినట్లు సిఐడి అధికారికంగా వెల్లడించింది. భాస్కర్‌ను సిఐడి తన అదుపులోకి తీసుకుంది. ఆయ నను ట్రాన్సిట్ వారంట్‌పై విజయవాడలోని కోర్టులో సిఐడి ప్రవేశపెట్టనుంది.స్కిల్‌డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రాజెక్టు ధరను కృతిమంగా పెంచడంలో భాస్కర్ కీలక పాత్ర వహించారని సిఐడి అభియోగించింది.సిమెన్ సంస్థ రూపొందించిన ప్రోగ్రామ్ అసలు ధర రూ.58 కోట్లు ఉంటే దానిని రూ.3300 కోట్లుగా ప్రభుత్వానికి చూపించినట్లు భాస్కర్, ఆయన అనుచరబృందంపై ఆరోపణలున్నాయి. గత ప్రభుత్వంలోని పెద్దల సహాయంతో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రాజెక్టులో మోసాలకు పాల్పడినట్లు సిఐడి కథనం,రూ.3300 కోట్ల ప్రాజెక్టు ధరగా నిర్ణయించి ప్రభుత్వానికి వాటా కింద రూ.371 కోట్లు కొట్టేసి ≫2

## పోలీసు వలలో అంతర్రాష్ట్ర దొంగల ముఠా

### రూ.2 కోట్ల విలువైన బంగారు, వెండి నగలు స్వాధీనం




విలేకరులతో మాట్లాడుతున్న ఎస్పీ రిశాంత్‌రెడ్డి

**చిత్తూరు, మార్చి 25 ప్రభాతవార్త:** కరుడుగట్టిన ఏడు మంది అంతర్రాష్ట్ర దొంగలను వి.కోట పోలీసులు పట్టుకొన్నారు. వారి నుండి 2 కోట్ల రూపాయల విలువైన బంగారు, వెండి నగలతో పాటు 3 కార్లు, 6 ద్విచక్రవాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. ఎస్పీ రిశాంత్‌రెడ్డి శనివారం చిత్తూరు పోలీస్ గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ ముఠా పుట్టు పుర్వోత్తరాలు, వీరు సాగించిన దోపిడిలను వివరించారు. ఈ ముఠా సభ్యులు డబ్బులను సులభంగా సంపాదించాలని భావించి దొంగతనాలను ప్రారంభించి ఇప్పటికే అధిక మొత్తంలో ప్రజల నుండి దోచుకొన్నారన్నారు. ముఠా సభ్యులు ప్రజల నుండి దోచుకొన్న సొమ్ముతో సుమారు 60 లక్షల రూపాయల విలువైన భూమిని సైతం కొనుగోలు చేశారన్నారు. ఈ ముఠాలో తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరి జిల్లాకు చెందిన ఎం.తిరుపతి అలియాస్ సంతోష్(35) ముఠాకు నాయకుడన్నారు. ఇతని ముఠాలో తిరపత్తూరు జిల్లా సహదేవన్‌కోటకు చెందిన సుధాకర్(33), కుప్పం మండలం నిమ్మకారుపల్లి గ్రామంకు చెందిన కె.చిన్నస్వామి(57), తమిళనాడు తిరపత్తూరు జిల్లాకు చెందిన ఎస్.అరవింద్(24), పలమనేరు గంటావూరు గ్రామంకు చెందిన శివ(45), కృష్ణగిరి జిల్లా నాటంకొటైకు చెందిన ఎస్.చంద్రప్రకాష్ (23), తిరున్నామళై జిల్లాకు చెందిన సెల్వన్(37)లు ముఠాగా ఏర్పడి 2021 ≫2

## గ్రూప్-4 మెయిన్ పరీక్ష ఏప్రిల్ 4న

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ శాఖలో 670 జూనియర్ అసిస్టెంట్ కం కంప్యూటర్ అసిస్టెంట్ -గ్రూప్ 4 పోస్టులకు సంబంధించి మెయిన్స్ పరీక్ష తేదిని ఎపిపిఎస్సీ ప్రకటించింది.జిల్లా కలక్టరేట్‌లో ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ శాఖ 670 జూనియర్ పోస్టులకు సంబంధించి మెయిన్స్ పరీక్షతేదిన ఎపిపిఎస్సీ ప్రకటించింది. జిల్లా కేంద్రాల్లో ఏప్రిల్ 4న రెండు షిప్టుల్లో మెయిన్స్ పరీక్షను ఆన్‌లైన్ విదానంలో నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఎపిపిఎస్సీ ఇందుకు సంబంధించి అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. ఈ పరీక్షకు సంబంధించిన అన్ని వివరాలను మార్చి 27 నుంచి కమిషన్ అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుకోవచ్చునన్నారు. ఎపిపిఎస్సీ గ్రూప్-4 ప్రిలిమినరీ పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 2,11,341 మంది హజరయ్యారు.వీరిలో మెయిన్స్ పరీక్షకు 11,574 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. అర్హత సాధించిన అభ్యర్థులందరికి ఏప్రిల్4వ తేదిన మెయిన్స్ పరీక్ష నిర్వహించనున్నారు. హాల్ టిక్కట్లు,పరీక్షకు సంబంధించిన పలు వివరాలను ఎపిపిఎస్సీ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం ఉంటుంది.ఈ పరీక్షలకు సైతం అభ్యర్థులు నిర్దేశిత వ్యవధికి కచ్చితంగా ఎటువంటి ఆలస్యం కాకుండా పరీక్షలకు హాజరు కావాల్సి వుంటుంది.పరీక్షల నిబంధనలను అనుసరించి నిర్దేశిత వ్యవధికి పరీక్షకు హాజరు కాకుంటే వారిని అనుమతించరు.



## మళ్లీ కోరలు చాస్తున్న కరోనా

### ఒక్క రోజులోనే 1590 కేసులు

**న్యూఢిల్లీ, మార్చి 25:** భారత్‌లోకరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గడచిన 146 రోజుల్లో ఎన్నడూలేనంతగా ఒక్కసారిగా కొత్తకేసులు నమోదవుతుండటంతో కేసుల ఉధృతి ఉన్న రాష్ట్రాలను కేంద్రం మరింత అప్రమత్తంచేసింది. గడచిన 24 గంటల్లో 1590 కొత్తకేసులు నమోదయ్యాయి. దీనికితోడు దేశరాజధానిలో కేసులు మరింతగా పెరుగుతున్నాయి. ఎక్స్ బిబి.1.16 వేరియంట్ కేసులే ఎక్కువ నమోదవుతున్నట్లు తెలుస్తోంది. అందువల్లనే ప్రజలు విధిగా కొవిడ్‌ప్రమాణాలను పాటించాలని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. అంతేకాకుండా కొవిడ్ బూస్టర్ డోసులను వేసుకోవాలనికూడా మార్గదర్శకాలు జారీచేసింది. ఇందుకోసం వచ్చేనెల 10,11 తేదీల్లో దేశంలోని ఆసుపత్రులన్నింటినీ వైరస్‌పై సన్నద్ధతకోసం మాక్‌డ్రిల్‌చేయించాలని కేంద్రం భావిస్తోంది. ఇదిలా ఉంటే ఈ వైరస్ కారణంగా ఆరుగురుచనిపోయారు. మహారాష్ట్రలోమూడు, కర్ణాటక, రాజస్థాన్, ఉత్తరాఖండ్‌లలో ఒక్కొక్కరు చొప్పున చనిపోయారు. ఇక రోజువారి పాజిటివిటీరేటు 1.33శాతం కాగా వారం ప్రాతిపదికన పరిశీలిస్తే 1.23శాతంగా ఉందని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. మొత్తం దేశంలో వైరస్‌రోగులు 5,30,824మంది చనిపోయారు. కొత్తకేసులతో భారత్‌లో కొవిడ్‌రోగుల సంఖ్య 4,47,02,257కి చేరినట్లు ఆరోగ్యశాఖ బులిటెన్ వెలువరించింది. అలాగే క్రియాశీల కేసులు 0.02శాతంగా ఉన్నాయి. జాతీయ స్థాయిలో రికవరీరేటు 98.79శాతంగా ఉంది. ఇక రికవరీ అయిన వారి సంఖ్య 4,41,62,832 మందివరకూ ఉన్నట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది.

## కలకలం రేపుతున్న 'గంజాయి'!

### అలిపిరి తనిఖీకేంద్రం ఎలా దాటారనే విస్మయం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** పవిత్రపుణ్యక్షేత్రం తిరుమలకొండపై తాజాగా 130గ్రాముల గంజాయి పట్టుబడటం కలకలం రేపుతోంది. టిటిడిలో సులభకాంట్రాక్టు ఏజెన్సీలో వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్ లగేజీకేంద్రంలో కార్మికుడుగా పనిచేస్తున్న గంగాధరం కాలికి గంజాయితో ఉన్న ప్యాకెట్లును కట్టుకుని ఉండటం విజిలెన్స్ అధికారులు గుర్తించి పట్టుకోవడం విదితమే. నిత్యం గోవింద నామస్మరణలతో వేలాదిమంది భక్తుల తాకిడితో కిటకిటలాడే వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌లోకే గంజాయిని తీసుకుని రావడం వెనుక అసలు సూత్రధారులు ఉంటారనే అనుమానాలను అటు టిటిడి విజిలెన్స్ ఇటు ప్రజాసంఘాలు బలంగా వ్యక్తంచేస్తున్నాయి. లక్షలాదిమంది భక్తుల మనోభావాలతో ముడిపడిన పవిత్రమైన తిరుమలకొండపై ఏకంగా గంజాయి వ్యాపారం జరగడం ఆందోళన కలిగించే విషయం. ఈ అక్రమరవాణా వెనుక రాకెట్‌ను చేధించాలని కార్మికసంఘాల నాయకులు, ప్రతిపక్షాలు తీవ్రస్థాయిలో డిమాండ్ చేస్తున్నాయి. కొండపైకి దర్జాగా గంజాయి తీసుకువస్తుండటంపట్ల ఆందోళన చెందుతున్నారు. తిరుమలకు చేరుకునే ప్రధాన ప్రవేశద్వారం అలిపిరి సప్తగిరితనిఖీకేంద్రం దాటుకుని ఎలా దీన్ని తీసుకువచ్చారనేది విజిలెన్స్,పోలీసు వర్గాలను కుదిపేస్తోంది. అందులో లగేజీ కేంద్రంలో పనిచేసే కార్మికుడు గంజాయిప్యాకెట్‌లతో వచ్చినా అలిపిరి తనిఖీ కేంద్రంలో ఎందుకు తనిఖీ చేసి పట్టుకోలేకపోయారనే విస్మయం కూడా ఉన్నతాధికారులు వ్యక్తం చేస్తున్నారు. దేశవిదేశాల నుంచి వాహనాల్లో, కాలినడకన తిరుమలకు చేరుకుంటున్న భక్తులను, వారి లగేజీలను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాత అనుమతిస్తున్న భద్రత సిబ్బంది తిరుమలలో సులభ ఏజెన్సీతో బాటు పలురకాల ఔట్‌సోర్సింగ్, సొసైటీల క్రింద కార్మికులుగా పనిచేస్తున్న వారిని తనిఖీ చేయడం లేదా?!అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తిరుమలలో అనేక విభాగాలలో,పలు కార్యాలయాల్లో, చివరకు విజిలెన్స్ సెక్యూరిటీ విభాగంలోనూ, వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లు 1, 2లలోనూ కాంట్రాక్టు కార్మికుల అవసరం ఉంటుంది. దీన్ని ఆసరాగా చేసుకున్న కొందరు కార్మికులు అక్రమ మార్గంలో సులభంగా సంపాదనకు అలవాటుపడ్డారు. ఇలా చేతివాటం చూపెట్టి యధేచ్ఛగా గంజాయి, మాంసం,మద్యం కూడా కొండపైకి చేర్చుతున్నారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. రెండునెలల క్రిందట తిరుమలలో షాపింగ్ కాంప్లెక్స్ సమీపంలోని టెలిఫోన్ ఎక్స్చేంజి మార్గంలో ఓ షికారి కుటుంబం ఏకంగా కోడిమాంసం వండుకుని భోజనం చేయడం విజిలెన్స్ కంట పడింది. దీంతో వారిని పట్టుకుని విచారణ చేయగా తప్పు జరిగిందనే క్షమాపణతో శ్రీవారికానుక కట్టించుకుని వదలిపెట్టేశారు. అయితే వీరికి ఈ మాంసం ఎలావచ్చిందనేది ఆరా తీయకపోవడం ఇప్పుడు ఏకంగా గంజాయి తిరుమలకు ≫2



శనివారం మీడియాతో మాట్లాడుతున్న ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

# రాకెట్ ప్రయోగం

>> లిమిటెడ్ వారితో వన్‌వెబ్ కంపెనీ వారు 72 ఉపగ్రహాలను వారి అంతరిక్ష కక్ష్యకు చేర్చడానికి ఒప్పందం కుదుర్చుకొని ఉన్నారు. శనివారం దీనిపై ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ మాట్లాడుతూ ఈ పరంపర ఇంకా కొనసాగే అవకాశం లేకపోలేదని స్పష్టం చేశారు. ఆదివారం నాటి ప్రయోగంలో వన్‌వెబ్‌కు చెందిన ఉపగ్రహాలను మనం విజయవంతంగా ప్రవేశపెట్టగలిగితే మరిన్ని వారి ఉపగ్రహాల శ్రేణిని మన రాకెట్ల ద్వారా ప్రయోగించి వాణిజ్య లాభాలను ఆర్జించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఒకేసారి 36 కెవి మరియు కెయు బాండ్ ఉపగ్రహాలను అంతరిక్ష కక్ష్యకు చేర్చడం ఇది కొత్త కాకపోయినప్పటికీ ఇవి విదేశీ ఉపగ్రహాలైనా మనకూ ఇందులో వాటా ఉంది. భారత్‌లో ప్రైవేటు సంస్థలకు ఈ ప్రయోగం ఎంతో ఉపయోగ పడనుంది. ముఖ్యంగా యుకెకి చెందిన వన్‌వెబ్ కంపెనీతో భారత ప్రైవేటుసంస్థ భారతి ఇండియాకి భాగస్వామ్యం ఉంది. మన భారతీయ ప్రైవేటు సంస్థ భారతి ఇండియా ఈ కమ్యూనికేషన్ ఉప గ్రహాలను స్వయంగా వినియోగించుకోవడంతో పాటు అవసరమైతే ఇతర సంస్థలకు కూడా వాణిజ్యం కోసం అందుబాటులోకి తీసుకురావచ్చు. ఈ కారణంగా 5జి వంటి అత్యున్నత టెలికాం సాంకేతిక వ్యవస్థ మరింత మెరుగుపడే అవకాశం ఉంది. ఈ ఉపగ్రహాల డేటా భూమికి అతి దగ్గర నుంచి అందుతున్న కారణంగా డిజిటల్ రంగంలో స్పష్టమైన సాంకేతిక వ్యవస్థ అందుబాటులోకి వస్తుందని పలువురు నమ్ముతున్నారు.

**9 గంటలకు రాకెట్ ప్రయోగం**

శ్రీహరికోట నుంచి ఆదివారం ఉదయం ముందుగా ప్రకటించినట్లుగానే 9 గంటలకు ఈ రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. శనివారం ఉదయం 8.30 గంటలకు మొదలైన కౌంట్‌డౌన్ నిర్విఘ్నంగా కొనసాగుతోంది. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌తో పాటు దేశంలోని వివిధ ఇస్రో కేంద్రాల డైరెక్టర్లు, వన్‌వెబ్ నిర్వాహకులు ఈసా శాస్త్రవేత్తలు షార్‌ని చేరుకుని ప్రయోగ ఏర్పాట్లలో పాలుపంచు కుంటున్నారు.

షార్‌లో పటిష్టమైన నిఘాఉంచారు. ఈ ప్రయోగా నికి వీక్షకులకు సైతం అవకాశం లభించడంతో లాంచ్ ప్యాడ్‌కు సమీపంలోని విజిటర్స్ గ్యాలరీ వద్ద చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు.

# రైతులకు మేలుచేసే 'ఇ-క్రాపింగ్'

>> దశలోనే నాణమైన విద్యుత్తును అందించడానికి కీలక చర్యలు చేపట్టామన్నారు. ఉచిత విద్యుత్తు, మోటార్ల బిగింపు, రైతులకు అవగాహన తదితరంశాలపై ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు అనుగుణంగా వ్యవహరించాలని అధికారులకు సిఎం జగన్ కీలక ఆదేశాలను జారీ చేసారు. 10వేల మెగా వాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ పనులు వేగవంత కావాలన్నారు. పవన విద్యుత్తును వినియోగించే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. తద్వారా వ్యవసాయానికి ఎటువంటి ఆటంకం తలెత్తకుండా విద్యుత్తును అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. రైతులకు గత ప్రభుత్వం విద్యుత్తు రాయితీని భారీ మొత్తంలో పెండింగ్ పెట్టిందన్నారు. తమ ప్రభుత్వం రూ.8655 కోట్లు విద్యుత్తు రాయితీలను రైతులకు చెల్లించిందన్నారు. పగటి పూట నాణ్యమైన విద్యుత్తును తొమ్మిదిగంటల పాటు, నిరంతరాయంగా సరఫరా చేయడం కోసమే మీటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ విషయంపై రైతులకు అధికారులు అవగాహన కలిగించాలన్నారు. క్షేత్ర స్థాయిలో గ్రామసచివాలయాల ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లు ఉచిత విద్యుత్తు మోటారుల గురించి రైతులకు నేరుగా వివరించాలన్నారు. వ్యవసాయ మోటార్లు అమర్చినంత మాత్రం చేత రైతులకు అదనంగా ఒక్క రుపాయి కుడా పడదన్నారు. మీటర్లు ఏర్పాటు చేయడం వలన ప్రతి 15 నిమిషాలకు ఒక పర్యాయం విద్యుత్తు సరఫరాను గురించి తెలుసుకునే వీలు కలుగుతుందన్నారు. దీని వల ఎటువంటి అంతరాయం కలుగకుండా తొమ్మిదిగంటల పాటు విద్యుత్తు సరఫరా చేయవచ్చునన్నారు. గ్రామ సచివాలయాల్లో పోస్టర్లు తప్పని సరిగా ప్రదర్శించాలన్నారు. నాణ్యమైన విద్యుత్తును పగటిపూట తొమ్మిదిగంటల పాటు సరఫరా చేయడానికే మీటర్లు వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు అధికారులు రైతులకు అర్ధమయ్యే విధంగాచెప్పాలన్నారు. ఆ ప్రక్రియలో భాగంగా గ్రామ, మండల, డివిజన్. జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు, మీటర్లు ఏర్పాటులో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. మీటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటుల్లో నాణ్యత విషయంలో రాజీపడకూడదన్నారు. అవసరమైతే కేంద్రప్రభుత్వ ఎజెన్సీ (ఇఇఎస్‌ఎల్)తో మాట్లాడాలన్నారు. రైతులు ఐఎస్‌ఐ ప్రమాణాలు కలిగిన మోటార్లు వినియోగించే విధంగా అవగాహన కల్పించాలన్నారు. కెపాసిటర్లు కుడా ఐఎస్‌ఐ ప్రమాణాలతో ఉండాలన్నారు. మీటర్లు ఏర్పాటుకు సంబంధించి లైనుమెన్లు అందరికి శిక్షణను ఇచ్చివున్నామన్నారు. ఉచిత విద్యుత్తు, మీటర్లు ఏర్పాటుకు సంబంధించి అన్ని స్థాయిల విద్యుత్తు శాఖాధికారుల్లో స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. ఉచిత సరఫరా, మీటర్లు అమరిక తదితర అంశాలపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగించాలని అధికారులను ఆదేశించారు. 10వేల మెగా వాట్ల సౌర్యవిద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటుకు సంబందించిన ప్రణాళిక, ఏర్పాట్లు చురుగ్గా ముందుకు సాగాల న్నారు. మనం ఒక పథకాన్ని ప్రకటించిన తరువాత కార్యచరణలో జాప్యం ఉండకూడదన్నారు. తమ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలు రైతు భరోసా ఛానల్‌ద్వారా వ్యవసాయ రంగంలో నూతన సాగుపద్ధతులు, సస్యరక్షణ అంశాలతో పాటు ఎక్కడ ఏ పంటకు మార్కెటింగ్ డిమాండ్ ఉంది తెలియజేస్తున్నామన్నారు. సమాచార శాఖద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి సిఎం జగన్మోహనరెడ్డి వ్యవసాయాన్ని కీలకా దాయ వనరుగా తీర్చిదిద్దాలని భావిస్తున్నారు. ఇదే సందర్భంలో అనుబంధ సేద్యపు పద్ధతులను అందు బాటులోకి తీసుకుని వస్తున్నారు. అధికారులకు మార్గదర్శకాలు జారీ చేస్తున్న సందర్భంలో సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అనుబంధసేద్యపు పథకాలను ప్రోత్సహిస్తుందన్నారు. వ్యవసాయ బావులకు ఉచిత విద్యుత్తును అందించే విషయంలో ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానానికి కట్టుబడి పనిచేస్తోందని సిఎం వైఎస్ జగన్ వెల్లడించారు. ఆయా సీజన్లో వ్యవసాయ అవసరాలకు సంబంధించి విద్యుత్తు సరఫరాకు ఎటువంటి ఆటంకం ఉండకూడదన్నారు. చిన్న, మధ్య తరహా రైతులకు 1.5లక్షల పంప్‌సెట్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. దీని వలన మూడు లక్షల రైతులు ప్రయోజనం పొందుతారని అంచనా అన్నారు. 5లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. బోర్ వేయాలని ఏ రైతు దరఖాస్తు చేసినా, ఎప్పుడు ఆ బోర్ వేస్తామన్నది స్పష్టంగా చెప్పాలన్నారు. అందుకోసం ఎస్ఓపీ ఖరారు చేయాలన్నారు. ఇచ్చిన తేదిని ఖచ్చితంగా బోరు వేయాలన్నారు. బోరు వేయడంతోనే సరిపోదన్నారు. నీరు పడిన తరువాత ఖచ్చితంగా నెల రోజులలోపు విద్యుత్తు కనెక్షన్ ఇచ్చి, పంపుసెట్ బిగించాలన్నారు. సొంతంగా బోర్లు వేసుకున్న రైతులు ఎవ్వరైనా పంప్‌సెట్‌లు కోరితే వారికి ఇవ్వాలన్నారు. ఆ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఇంధన శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. బోర్లు లోతుపై ఉన్న నిబంధనలు సడలించి, జియాలజిస్టులు పరీక్ష చేయాలన్నారు. ఎంత లోతు వరకు బోరు వేయవచ్చు అంటే, అంత వరకు వెళ్లండన్నారు. ప్రతి నియోజకవర్గంలో నెలకు కనీసం 20 బోర్లు వేయాలన్నారు. అదే అధికారులు లక్ష్యంగా తీసుకోవాలన్నారు. గ్రామీణ మంచినీటి సరఫరా వ్యవస్థలో జల్‌జీవన్ మిషన్(జెజెఎం) ద్వారా చర్యలు చేపట్టాలన్నారు. జగనన్న కాలనీల్లో కుడా మంచినీటి వసతి ముఖ్యం కావాలన్నారు. వ్యవసాయాన్ని రాష్ట్రానికి ప్రధాన ఆదాయ వనరుగా భావిస్తోందన్నారు. నానికి అనుగుణంగా రైతులందరికి పగటి పూట వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదిగంటల పాటు నిరాటంకంగా విద్యుత్తును సరఫరా చేస్తుందన్నారు.



హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ నుంచి సంసద్ రత్న అవార్డును స్వీకరిస్తున్న విజయసాయి

# విజయసాయిరెడ్డికి సంసద్ రత్న అవార్డు

**విశాఖపట్నం, మార్చి 25, ప్రభాతవార్త :** రాజ్యసభ సభ్యుడు టూరిజం, ట్రాన్స్‌పోర్ట్ కల్చర్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ విజయసాయిరెడ్డి ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్నారు. స్థాయి సంఘం ఛైర్మన్ హోదాలో అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ నుంచి ప్రతిష్టాత్మకమైన సంసద్ రత్న అవార్డును విజయసాయిరెడ్డికి అందజేశారు. తాను ఛైర్మన్‌గా ఉన్న స్థాయి సంఘానికి అవార్డురావడం సంతోషంగా ఉందని, అవార్డు గౌరవం సభ్యులందరికీ అలాగే పూర్వపు ఛైర్మన్‌కు దక్కుతుందని అన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా ప్రజలతో సంతోషాన్ని పంచుకున్నారు.

# కలకలం రేపుతున్న 'గంజాయి'!

>> రావడం పెద్ద విస్మయం కాదనేది భద్రత వర్గాల్లోనే విమర్శలు.

ప్రపంచంలోనే పవిత్ర పుణ్యక్షేత్రంగా, పవిత్రమైన, శక్తివంతమైన దేవుడుగా తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని కోట్లాదిమంది భక్తులు ఏటా దర్శించుకుంటున్నారు. తిరుమల పేరు చెప్పగానే ఆధ్యాత్మికత ఉట్టిపడుతుంది. అలాంటిది తిరుమలకొండకు మద్యం, మాంసం, ధూమపానం, గంజాయి వంటి నిషేధిత వస్తువులు తీసుకు రావడం నియంత్రిస్తూ రెండుదశాబ్దాల క్రిందటే దేవాదాయశాఖ చట్టం తీసుకువచ్చింది. ఈ చట్టం ప్రకారం తిరుపతి అలిపిరి వద్ద తనిఖీ చేస్తుంటారు. అలాంటిది కొందరు అక్రమార్కులు ఏకంగా మద్యం, మాంసం, బీడీలు, సిగరెట్లు ఏకంగా గంజాయి కూడా తీసుకువచ్చేస్తున్నారు. తిరుమల పవిత్రతను కాపాడటంలో ఉద్యోగులు, స్థానికులు, యాత్రికులపై ఎంతైనా బాధ్యత ఉంది. అలాంటిది కొందరు కాంట్రాక్టు కార్మికులే ఇలాంటి అక్రమమార్గాల్లో సంపాదనకు పాల్పడుతున్నారనేది ఇప్పుడు హాట్‌టాఫిక్‌గా మారింది. అంతేగాక తిరుమలలోని జిఎన్‌సి టోల్‌గేట్ వద్ద తనిఖీలు చేస్తున్న ట్రాఫిక్ పోలీసులకు ప్రతిరోజూ చేపడుతున్న తనిఖీల్లో మద్యం సేవించి వస్తున్న టిటిడి సిబ్బంది, ట్యాక్సీ డ్రైవర్లు, కార్మికులు పట్టుబడుతుండటం మరో విశేషం. ఇలా పట్టుబడిన వారిని ఐదుసంవత్సరాలవరకు తిరుమలకు రానీయకుండా చూడాలని పలువురు భక్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు గంజాయి 130గ్రాములు పట్టుబడటం వెనుక లోతుగా విచారణ చేయాలనే డిమాండ్ ప్రతిపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు వ్యక్తంచేస్తున్నారు.

# భాస్కర్ అరెస్టు

>> నట్లు గుర్తించినట్లు సిఐబి తెలిపింది. ప్రైవేటు సంస్థలు మిగిలిన వ్యయం భరించాల్సి వుంది. ప్రైవేటు వాటా డబ్బుకు సంబంధించి ఎంఒయులో ఎలాంటి ప్రస్తావన లేకుండా కేవలం ప్రభుత్వం వాటా రూ.371కట్లు వర్క్ ఆర్డర్ రిలీజ్ చేసే విధంగా ఎవోయూను భాస్కర్ మార్చేసారు. యూపి క్యాడర్ ఐఎస్ అయిన తన భార్య అపర్ణను స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ డిప్యూటీ సిఇఒగా నియమించుకునేందు అప్పటి సిఇఒ ఘంటా సుబ్బారావుతో లాలూచి పడినట్లు ఆరోపణ లున్నాయి. ప్రభుత్వ నిధులు విడుదలయ్యేందుకు ప్రాజెక్టు విలువను థర్డ్‌పార్టీ ద్వారా నిర్ధారించు కునేందుకు సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూల్స్ డిజైన్ ద్వారా ప్రాజెక్టు స్టడీ చేయించారు. సెంట్ల్ ఇనిస్టిటూ ఆఫ్ టూల్స్ డిజెన్ అధికారులను ప్రభావితం చేయడం ద్వారా ప్రాజెక్ట్ విలువను పెంచుకున్న భాస్కర్. నిధులను దారి మళ్లించేందుకు ఆప్షన్ హెల్త్‌కేర్ అనే డొల్ల కంపెనీని ఏర్పాటు చేసినట్లు సిఐడి అధికారులు తెలిపారు.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:25/03/23

DAY - SINGAM SERIES Dr No:179
1st Prize Rs.100000/- 172136
2nd Prize Rs.7000/- 74172
3rd Prize Rs.3500/-
22362 36094 48966 65434 66551
68808 69832 72988 90743 99536
4th Prize Rs.200/-
1159 1395 1625 3670 4236 5292 5465
6590 7186 7503
5th Prize Rs.100/-
2226 2397 2559 2919 4369 4683 5727
7026 7965 9002
6th Prize Rs.50/-
0089 1489 2714 4487 6201 7876 9016
0111 1606 2850 4760 6577 7885 9059
0116 1665 3013 4769 6715 7905 9098
0195 1678 3128 4846 7044 7943 9323
0207 1813 3225 4917 7121 8031 9350
0290 1909 3601 5239 7189 8090 9475
0345 1953 3612 5240 7222 8117 9767
0424 2338 3641 5277 7325 8291 9913
0597 2419 3658 5318 7419 8460 9938
0773 2421 3703 5483 7437 8466 9972
0884 2491 3725 5509 7540 8573
1204 2504 4179 5657 7631 8706
1273 2678 4255 5957 7704 8758
1294 2688 4296 6041 7834 8918
1357 2708 4354 6177 7840 8927

DAY - KUIL SERIES Dr No:179
1st Prize Rs.100000/- 589872
2nd Prize Rs.7000/- 46988
3rd Prize Rs.3500/-
09719 13130 14791 16515 29871
38237 38253 66657 91381 99581
4th Prize Rs.200/-
0264 1590 3120 3248 4587 5065 6196
7603 8000 9653
5th Prize Rs.100/-
1029 1373 1960 3554 5154 5427 7082
7303 8916 9434
6th Prize Rs.50/-
0293 2249 3531 4631 5822 7771 9228
0432 2294 3623 4775 5854 8014 9231
0446 2460 3816 4855 5858 8227 9282
0503 2469 3822 5019 5930 8274 9334
0552 2544 3844 5079 6112 8293 9341
0737 2585 3852 5168 6187 8330 9572
1028 2690 3876 5226 6481 8340 9583
1121 2780 4186 5233 6666 8400 9680
1137 2784 4205 5238 6867 8528 9817
1483 2785 4234 5281 6904 8669 9834
1748 2852 4293 5364 7092 8898
1992 2863 4447 5436 7116 8983
2090 3152 4460 5458 7142 9040
2092 3218 4552 5577 7612 9145
2102 3300 4563 5651 7759 9167

**ROSA DEAR DIAMOND SATURDAY**
DrawDate on:25/03/23

DAY - ROSA SERIES Dr No:179
1st Prize Rs.100000/- 185638
2nd Prize Rs.7000/- 24577
3rd Prize Rs.3500/-
03053 08402 11176 24778 33775
35847 40505 51095 77911 82424
4th Prize Rs.200/-
0057 0198 1673 2240 3226 4282 4710
4844 6666 7178
5th Prize Rs.100/-
1135 1168 3035 4456 6158 6528 7080
7227 9013 9396
6th Prize Rs.50/-
0153 1472 3688 4693 6199 7831 9204
0399 1580 3767 4702 6414 7841 9233
0498 1691 3903 4928 6488 7870 9235
0599 1775 3943 5044 6839 7893 9263
0641 1844 4049 5109 6903 8015 9348
0672 2206 4060 5112 6948 8018 9358
0772 2612 4068 5121 6992 8081 9407
0824 2759 4171 5463 7002 8249 9489
0856 2858 4317 5509 7135 8340 9491
1151 3104 4354 5522 7147 8411 9827
1154 3117 4355 5542 7162 8474
1195 3139 4470 5608 7296 8655
1264 3223 4515 5652 7317 8708
1285 3531 4671 5816 7368 8822
1373 3653 4685 5837 7819 9172

DAY - DEAR SERIES Dr No:179
1st Prize Rs.100000/- 433693
2nd Prize Rs.7000/- 55758
3rd Prize Rs.3500/-
00551 04623 11656 23185 47608
55095 79396 80927 85596 95596
4th Prize Rs.200/-
0498 1501 1897 2890 3070 4074 5246
6380 9255 9792
5th Prize Rs.100/-
0170 0202 0565 0761 2195 2255 3535
4173 5972 9616
6th Prize Rs.50/-
0039 1293 2840 5072 6669 8447 9257
0143 1340 2931 5147 6698 8502 9373
0189 1383 3492 5216 6836 8520 9446
0342 1389 3563 5534 7276 8548 9497
0586 1390 3566 5603 7316 8603 9683
0624 1484 3796 5729 7329 8663 9732
0632 1585 3802 5892 7345 8670 9740
0722 1662 3979 5904 7495 8762 9741
0789 2053 4097 6275 7535 8874 9894
0824 2103 4107 6278 7632 8890 9986
0860 2254 4517 6475 7824 8903
0956 2466 4545 6498 7827 8946
1025 2525 4685 6524 7874 9007
1034 2622 4864 6543 8082 9021
1172 2793 4939 6564 8409 9073

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:25/03/23

DAY - THANGAM SERIES Dr No:179
1st Prize Rs.100000/- 321359
2nd Prize Rs.7000/- 00517
3rd Prize Rs.3500/-
26817 30029 39874 45137 46141
70291 70852 73461 81975 84052
4th Prize Rs.200/-
0900 1771 2000 2942 2958 3240 3296
3671 7499 9401
5th Prize Rs.100/-
0413 1537 3655 4144 4542 4622 5375
5795 6546 9049
6th Prize Rs.50/-
0166 1319 2475 3896 5179 7032 8803
0346 1449 2629 4084 5198 7133 8805
0384 1514 2782 4094 5213 7197 9062
0432 1524 2851 4198 5253 7263 9236
0482 1596 2979 4211 5444 7464 9354
0500 1732 3019 4256 5931 7582 9391
0560 1892 3053 4260 6250 7602 9396
0782 1949 3140 4482 6308 7941 9622
0792 2126 3431 4536 6400 7989 9747
0798 2138 3608 4597 6465 8171 9979
0822 2232 3630 4689 6521 8345
0833 2267 3719 4840 6613 8437
0997 2278 3733 4898 6666 8525
1006 2395 3769 4959 6688 8602
1115 2425 3830 5153 6951 8785

DAY - VAIRAM SERIES Dr No:38
1st Prize Rs.50000/- 526318
2nd Prize Rs.7000/- 70756
3rd Prize Rs.3500/-
01671 14433 29924 35553 37907
53911 55565 59834 64799 66568
4th Prize Rs.200/-
1178 1349 3791 5832 6171 6263 6605
7014 7920 9316
5th Prize Rs.100/-
0133 1126 2290 3373 5459 6688 7575
9089 9426 9492
6th Prize Rs.50/-
0023 1976 3307 4770 6120 8166 9306
0027 2379 3386 4998 6224 8333 9416
0062 2633 3517 5195 6366 8351 9436
0088 2707 3832 5291 6384 8391 9670
0148 2713 3907 5322 6690 8515 9731
0153 2722 4072 5402 6730 8638 9790
0495 2770 4104 5424 6918 8675 9806
0678 2772 4326 5659 6964 8769 9959
0843 2854 4523 5865 7299 8828 9961
0941 2949 4596 5897 7301 8858 9967
1266 2985 4610 5901 7530 8997
1417 3117 4643 5935 7604 9156
1623 3125 4726 5958 7763 9166
1624 3201 4756 6069 7812 9176
1937 3202 4763 6073 8009 9249

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:25/03/23

DAY - NALLANERAM SERIES Dr No:179
1st Prize Rs.50000/- 673548
2nd Prize Rs.7000/- 29540
3rd Prize Rs.3500/-
05487 13279 14058 16350 17971
21956 55749 68012 84007 92407
4th Prize Rs.200/-
0260 0368 1383 3462 3497 3942 6121
7064 7598 9158
5th Prize Rs.100/-
0169 1874 3967 4411 5179 6315 6571
8385 9051 9661
6th Prize Rs.50/-
0085 1278 2656 4206 5868 7958 9011
0141 1567 2732 4279 6001 7970 9281
0143 1576 2852 4324 6113 7994 9344
0146 1593 2893 4415 6187 8025 9372
0224 1653 3074 4866 6549 8047 9408
0252 1721 3140 4931 6691 8049 9524
0297 1728 3210 5096 6890 8160 9651
0359 1878 3328 5267 6942 8250 9687
0493 1879 3413 5275 7067 8260 9931
0633 1914 3487 5278 7115 8292 9947
0647 2176 3709 5285 7123 8321
0687 2414 3853 5308 7138 8583
0696 2490 3924 5473 7233 8593
1036 2557 4065 5680 7526 8653
1237 2588 4168 5732 7636 8878

DAY - MANI SERIES Dr No:38
1st Prize Rs.50000/- 249361
2nd Prize Rs.7000/- 14410
3rd Prize Rs.3500/-
13912 26327 30018 42668 46016
51708 62033 72701 82358 84009
4th Prize Rs.200/-
2102 2385 2652 4147 5651 5918 6912
6965 7262 9966
5th Prize Rs.100/-
0240 1724 4114 5902 6863 6999 8185
8898 9102 9933
6th Prize Rs.50/-
0162 1234 2563 4037 5869 7290 9055
0190 1272 2584 4171 5872 7383 9138
0212 1438 2696 4302 6048 7510 9227
0228 1465 2706 4746 6083 7723 9273
0250 1583 2772 4783 6264 7774 9376
0304 1631 2859 4869 6386 7995 9446
0339 1702 2865 5057 6395 8026 9873
0582 1759 2949 5120 6621 8283 9900
0598 1822 2954 5197 6790 8317 9926
0644 1994 3069 5345 6802 8437 9942
0870 2119 3083 5399 6831 8467
0891 2174 3291 5581 6936 8517
0991 2235 3580 5721 6997 8887
1014 2467 3595 5768 7086 8905
1227 2527 3655 5776 7104 9020

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:25/03/23

DAY - KUMARAN SERIES Dr No:179
1st Prize Rs.50000/- 469394
2nd Prize Rs.7000/- 29716
3rd Prize Rs.3500/-
14526 16001 21267 60530 67814
68038 79449 80210 82305 99027
4th Prize Rs.200/-
1066 3690 3932 4909 5673 5744 5813
7216 7626 9317
5th Prize Rs.100/-
1107 2594 4182 4313 4820 6472 6662
7485 8540 9794
6th Prize Rs.50/-
0028 1139 2707 4274 5768 7472 9041
0057 1161 2747 4458 5943 7584 9441
0121 1266 2885 4477 5952 7721 9687
0127 1271 3171 4709 6138 7980 9718
0141 1443 3229 4948 6177 8021 9753
0543 1467 3271 4966 6305 8046 9766
0616 1559 3382 5048 6516 8180 9809
0731 1609 3491 5050 6664 8332 9824
0810 1672 3536 5070 6964 8396 9930
0869 1735 3809 5271 6966 8572 9996
0871 1932 3813 5277 7011 8611
0934 2017 4010 5343 7029 8669
0936 2075 4091 5668 7242 8795
1028 2081 4101 5719 7287 8827
1125 2344 4237 5766 7392 8847

DAY - VISHNU SERIES Dr No:179
1st Prize Rs.50000/- 134467
2nd Prize Rs.7000/- 73648
3rd Prize Rs.3500/-
19787 35579 56981 57737 58132
69300 77253 86106 87523 88445
4th Prize Rs.200/-
0515 0536 1044 2212 2621 3569 6604
7371 7476 7754
5th Prize Rs.100/-
1197 1618 1960 3651 4375 4873 6321
7527 8129 9816
6th Prize Rs.50/-
0046 1277 3309 5140 6299 7685 8685
0069 1282 3374 5202 6319 7703 8790
0093 1472 3464 5280 6391 7718 8854
0104 1727 3580 5305 6428 7751 9115
0145 1933 3586 5331 6558 7830 9287
0368 2218 3771 5397 6608 7834 9425
0464 2246 3839 5677 6793 8010 9525
0646 2615 3841 5731 6825 8012 9661
0740 2712 4033 5936 6858 8059 9796
0850 2770 4053 5941 6953 8396 9828
0860 2822 4626 6022 7016 8420
0957 2963 4868 6045 7113 8446
1121 3233 4908 6076 7407 8474
1224 3238 5037 6145 7545 8502
1232 3245 5114 6168 7604 8621

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:25/03/23

SWARNALAXMI SERIES Dr No:179
1st Prize Rs.50000/- 685852
2nd Prize Rs.7000/- 46439
3rd Prize Rs.3500/-
15796 16429 18598 26890 36857
68904 69681 75279 89534 98368
4th Prize Rs.200/-
0211 1673 1942 1955 2276 3520 6320
9331 9538 9691
5th Prize Rs.100/-
1742 2261 2505 2650 3029 3497 3664
6185 7742 8807
6th Prize Rs.50/-
0092 1281 2981 4507 5614 7525 9147
0112 1308 3043 4528 5624 7573 9151
0158 1804 3140 4529 5656 7622 9183
0253 1990 3203 4600 5671 7629 9199
0493 2022 3332 4677 5755 7694 9440
0513 2095 3396 4836 5877 7790 9502
0613 2147 3469 4863 6139 7799 9657
0615 2207 3492 4890 6297 7929 9810
0655 2371 3527 4981 6328 8008 9813
0728 2375 3625 5004 6580 8254 9994
0768 2380 3635 5128 6681 8271
0802 2491 3688 5141 6722 8322
0963 2592 3722 5181 6791 8546
0988 2754 4115 5225 7020 8652
1114 2855 4379 5334 7192 8758

DAY - LION SERIES Dr No:38
1st Prize Rs.50000/- 449793
2nd Prize Rs.7000/- 57942
3rd Prize Rs.3500/-
13685 15789 24854 36278 42705
51352 67955 71259 85679 90632
4th Prize Rs.200/-
0959 1940 2380 2530 4331 5089 6094
6525 8519 9102
5th Prize Rs.100/-
0225 0293 0349 0956 1541 4326 4914
7332 7427 9278
6th Prize Rs.50/-
0192 2132 4055 5248 6762 8098 9236
0255 2181 4193 5361 6861 8153 9269
0417 2185 4294 5410 6864 8297 9475
0500 2231 4299 5613 6899 8339 9526
0742 2464 4315 5812 6957 8390 9530
0784 2552 4325 5942 6973 8457 9563
0925 2805 4381 5985 7282 8545 9653
0961 2879 4399 6095 7352 8686 9698
1647 3751 4541 6135 7497 8866 9893
1662 3764 4783 6180 7498 8930 9905
1665 3792 4797 6218 7562 8950
1856 3807 4833 6302 7600 9009
1906 3828 4906 6501 7652 9041
1926 3899 5058 6529 7834 9042
2022 3927 5063 6567 8067 9120

# దొంగల ముఠా

>> సంవత్సరం నుండి ఇప్పటి వరకు 50కు పైగా దోపిడిలు, దొంగతనాలకు పాల్పడి పోలీసులకు పట్టుబడకుండా భారీగా ఆర్జించారన్నారు. గత నెలలో వి.కోటలోని ఓ ఇంట్లో దొంగలు పడి 10 లక్షల విలువైన నగలు, వస్తువులు దోచుకొని వెళ్లడంతో వి.కోట సిఐ ప్రసాద్‌బాబుకు వచ్చిన సమాచారంతో వి.కోటలోని జవునుపల్లి బస్టాప్ వద్ద పోలీసులు వాహన తనికీలు నిర్వహిస్తుండగా పోలీసులను చూసి రెండు ద్విచక్రవాహనాల్లో పారిపోవడానికి ప్రయత్నించిన తిరుపతి, సుధాకర్, ఆరవింద్, కళైసెల్వన్‌లను పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. వీరిని విచారించగా తమ ముఠా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల్లోని తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని తాళాలు పగులగొట్టి ఇళ్లలోకి ప్రవేశించి నగదు, డబ్బులు, కార్లు, ద్విచక్రవాహనాలు దొంగతనం చేసుకొని వెళ్లేవారమన్నారు. 2022 డిసెంబర్ నెలలో ఎస్ఆర్ పురంలో మామిడి తోపులో జరిగిన హౌస్ బ్రేకింగ్, 2023 ఫిబ్రవరిలో వి.కోటలో జరిగిన మరో హౌస్ బ్రేకింగ్‌తో పాటు జిల్లా వ్యాప్తంగా జరిగిన హౌస్ బ్రేకింగ్ కేసుల్లో ఈ ముఠా పాత్ర కీలకంగా వుందని ఎస్పీ వివరించారు. ఈ మేరకు జిల్లాలో పలు చోట్ల జరిగిన హౌస్ బ్రేకింగ్‌కు సంబంధించిన వివరాలను ముఠా సభ్యులను విచారిస్తే ఆ మేరకు ఆ హౌస్ బ్రేకింగ్‌లకు పాల్పడింది తామేనని ముఠా సభ్యులు అంగీకరించినట్లు ఎస్పీ వెల్లడించారు. పట్టుబడిన నలుగురిని విచారించడంతో వెల్లడైన వివరాలతో పలమనేరు డిఎస్పీ సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో వి.కోట ఇన్స్‌పెక్టర్, గంగవరం ఎస్ఐ, బంగారుపాళ్యం ఎస్ఐ, గుడుపల్లి ఎస్ఐలతో నాలుగు టీమ్‌లు ఏర్పాటుచేసి తమిళనాడులోని పలు ప్రాంతాల్లో గాలింపులు జరిపితే ఈ ముఠా సభ్యులు దొంగలించిన సొమ్ముతో పాటు ఈ ముఠాలోని ఇతర సభ్యులను పోలీసులు పట్టుకొని అరెస్టు చేశారు. ఈ ముఠా సభ్యుల్లో ఒకరిపై ఆరు హత్యా కేసులు వున్నాయని, అలాగే ఒకొక్కరిపై 10 నుండి 50 వరకు దోపిడి, దొంగతనాల కేసులు నమోదై వున్నాయని ఎస్పీ వివరించారు. ముఠా సభ్యులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు.

# పేపర్ లీక్ స్కాంలో మరొకరి అరెస్టు

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్ స్కాంలో మరో వికెట్ పడింది. ఈ కేసులో శనివారం నాడు ఇంకో నిందితుడిని అరెస్టు చేశారు. దీంతో ఈ స్కాంలో అరెస్టయిన వారి సంఖ్య 13కు చేరింది. ఈ కేసుకు సంబంధించి మొదట టిఎస్‌పిఎస్‌సి కా ర్యదర్శి అనితా రామచంద్రన్ పిఎగా వున్న జూనియర్ అసిస్టంట్ ప్రవీణ్, సిస్టం అడ్మిస్ట్రేటర్‌గా వున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగి రాజశేఖర్, మహబూబ్‌నగర్‌లో గురుకుల పాఠశాలలో హిందీ టీచర్‌గా వున్న రేణుక, ఆమె సోదరుడైన రాజేందర్ నాయక్, వికారాబాద్ జిల్లాలో డిఆర్‌డిఎ ఉద్యోగిగా వున్న ఆమె భర్త డాక్యా నాయక్, వీరి బంధువులైన కేతావత్ నీలేష్ నాయక్, కేతావత్ రాజేశ్వర్, పతివత్ గోపాల్ నాయక్, కేతావత్ శ్రీనివాస్‌లను అరెస్టు చేయగా గురువారం గ్రూప్ 2 అధికారిణి షమీం (43), అవుట్ సోర్సింగ్ ఉద్యోగి రమేష్ (30), సురేష్ (34)లను అరెస్టు చేశారు.

# భయాన్ని చూశా

>> అదానికి ఎయిర్‌పోర్టులు ఇవ్వడానికి నిబంధనలను ఎలా సవరించారని కోరానని అయితే స్పీకర్‌నుంచి స్పందన లేదని ఆయన చెపుతూ తన మొత్తం ప్రసంగాన్నే రికార్డులనుంచి తొలగించారన్నారు. అందుకు బదులుగా మంత్రులు తనపై అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారన్నారు. తాను ఈ కల్లబొల్లి ఆరోపణలపై వివరణ ఇచ్చేందుకు అనుమతించాలని స్పీకర్‌నుసైతం కోరానని, అయితే తనకు అనుమతివ్వలేదన్నారు. తర్వాత తాను ఆయన్ను కలిసానని, తనను మాట్లాడేందుకు అనుమతించాలని కోరానని, చిరునవ్వే సమాధానంగా స్పీకర్ చెప్పారన్నారు. అంతేకాకుండా తనను మాట్లాడేందుకు అనుమతించలేమని కూడా చెప్పారన్నారు. లండన్‌లో భారత ప్రజాస్వామ్య వ్యవస్థపై తాను చేసిన వ్యాఖ్యలపట్ల రాహుల్ స్పందించారు. విదేశీ శక్తుల ప్రమేయం జోక్యంచేసుకోవాలని తానెప్పుడూ ప్రస్తావించలేదని వాస్తవానికి ఇది భారత్‌లో సమస్య అని మేం పరిష్కరించుకోగల సత్తా ఉందని చెప్పానన్నారు. ఇప్పటికీ ఎప్పటికీ తాను ప్రశ్నలుసంధిస్తూనే ఉంటానని, 20 వేల కోట్లు పెట్టుబడులు అదానికి ఎవరిచ్చారని, ఎక్కడివని ఆయన ప్రశ్నించారు. తనను అనర్హుడిగా ప్రకటించడమే వారి లక్ష్యమని, అయినా కూడా వెనకడుగు వేసే ప్రశ్నేలేదని, తానేమీ పిరికిపందను కానని అన్నారు. ప్రజల ప్రజాస్వామ్య హక్కులపరిరక్షణకు తానెప్పుడూ సిద్ధంగానే ఉంటానని, జైలుశిక్షలకు భయపడేదిలేదన్నారు. ఒబిసి కులాలను కించపరిచారన్న గుజరాత్‌నేతల వ్యాఖ్యలపై స్పందించిన రాహుల్ అన్ని కులాలు తనకు సమానమేనని భారత్‌జోడో యాత్రలో తన ప్రసంగాలు పరిశీలించుకోవచ్చున్నారు. ప్రతి చోటా కూడా అన్ని కులాలు తనకు ఒక్కటేనని అన్నారు. ఇది ఒబిసి సమస్యకాదని, అసలు ప్రశ్న 20 వేల కోట్లు ఎక్కడివన్నదేనన్నారు. ఆదాని అంశానికి సంబంధించి ప్రధానిమోడీ కలవరపాటుకు గురయ్యారని, ఆయన కళ్లల్లోభయంచూసానని రాహుల్‌పేర్కొన్నారు. ముందు విధ్వంసం సృష్టించారని, ఆ తర్వాత అనర్హత వేటు వారి వ్యూహంలో భాగమేనన్నారు. అనర్హతవేటు నోటిఫికేషన్ తర్వాత స్పందించిన అన్ని విపక్ష పార్టీలకు రాహుల్ ధన్యవాదాలు చెపుతూ సమిష్టిగా కలిసి ముందుకుపోదామని పిలుపునిచ్చారు.

## వారం - వర్జ్యం

**26-3-2023 ఆదివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తి ఉత్తరాభాద్ర
పంచమి సా.06-52; కృత్తిక సా.04-21
వర్జ్యం లేదు
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొం టారు. క్రయ-విక్రయాలు బాగుంటాయి.

**వృషభం:** దీర్ఘకాలిక సమస్యలు పరి ష్కారం. సంతానాభివృద్ధి సంతృప్తికరం.

**మిథునం:** రుణాలు తీరుస్తారు. సామాజిక సంఘర్షణకు లోనవుతారు.

**కర్కాటకం:** ప్రయాణాల్లో జాగ్రత్తలు పాటించండి. ఓర్పు చాలా అవసరం.

**సింహం:** రుణాలు లభిస్తాయి. శుభ కార్య చర్యలు ఫలించే సూచనలు.

**కన్య:** భోజన సౌఖ్యం. ఆరోగ్యం బాగుంటుంది. ధన లాభ సూచన.

**తుల:** సమస్యలు పరిష్కారమవుతాయి. ఉద్యోగులు సంయమనం పాటించండి.

**వృశ్చికం:** ఉత్సాహంగా గడుపుతారు. శుభ వార్తలు వింటారు.

**ధనుస్సు:** ఆకస్మిక ధన ప్రాప్తి. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**మకరం:** వివాదాలకు దూరంగా ఉండడం మంచిది. ఆచి తూచి వ్యవహరించండి.

**కుంభం:** వ్యాపారులకు ఆర్థికంగా బాగుం టుంది. ఉద్యోగులకు శుభ యోగం.

**మీనం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఆసరా లబ్ధిదారులకు రూ.7.2కోట్లు సహాయం

**శ్రీకాళహస్తి,మార్చి 25 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలో శనివారం మెప్మా సభ్యులకు మూడవ విడత ఆసరా పథకంలో రూ.7.2కోట్లు సహాయాన్ని అందజేసారు. శనివారం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఏలూరు జిల్లా దెందులూరులో ఈ పథకాన్ని ప్రారంభించారు. వర్చువల్ కార్యక్రమం ద్వారా మున్సిపల్ కార్యాలయంలో మహిళా సంఘాలు హాజరయ్యారు.శ్రీకాళహస్తి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు మున్సిపల్ కమిషనర్ బాలాజి నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బాలాజి నాయక్ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను సాధించటంలో స్థానిక శాసనసభ్యులు బియ్యపు మధుసూధనరెడ్డి ఎంతో చొరవ చూపు తుందన్నారు. ముఖ్యమంత్రి పాదయాత్రలో అక్క చెల్లెల కష్టాలను ప్రత్యక్షంగా చూసారు. వారు నేను విన్నాను, నేను ఉన్నాను అంటూ భరోసా ఇచ్చారు. మహిళల ఆర్థికాభివృద్ధియే లక్ష్యంగా డ్వాక్రాసంఘాల రుణభారాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని ఇచ్చిన హామీని అమలు పరుస్తున్నారు. నాడు అక్క చెల్లెమ్మలకు ఇచ్చిన హామీనే వైయస్ఆర్ భరోసా కార్యక్రమం అన్నారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తరువాత రెండు సార్లు ఆసరా సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించారన్నారు. శనివారం శ్రీకాళహస్తి మున్సిపల్ కార్యాలయం మహిళా సభ్యులతో నిండిపోయింది. కళ కళ లాడింది.మూడవ విడత వైయస్ఆర్ ఆసరా సొమ్ములను వారి ఖాతాల్లో జమ చేయటానికి ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వినిపించుటకు కార్యక్రమాలు రూపొందించారు.ఈ నేపధ్యంలో 836 మెప్మా సంఘాల్లోని7570 మంది లబ్ధిదారులకు రూ.7.2కోట్ల మొత్తన్ని జమ చేయటం జరిగింది.ఈ సందర్భంగా థ్యాంక్యూ ముఖ్యమంత్రి గారూ'అంటూ నినాదాలు చేసారు.అలాగే శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డికి థ్యాంక్యూ అంటూ తమ అభివాదాన్ని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో సిటి మిషన్ మేనేజర్ ఎన్ ప్రసాద్, మెప్మా కమ్యూనిటి ఆర్గనైజర్ ఎం.కావమ్మ, అమ్మాజి, అజీజిన్నిసా,అన్ని వార్డు మెప్మా రిసోర్స్ పర్సన్స్ ఆర్పియస్, సమాఖ్య పదాధికారులు, టిఎల్ఎఫ్ ఆర్పి ముంతాజ్‌బేగంలు పాల్గొన్నారు.



ఆసరా మూడవ విడత పథకంలో సొమ్ములు జమ చేసిన కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

# మానవ వనరుల వినియోగంలో సమన్యాయం అవసరం

## - జాతీయ సదస్సులో ఏఎన్‌యు విసి రాజశేఖర్ వెల్లడి




**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి25, ప్రభాతవార్త:** ఏసంస్థ అయినా వృద్ధి సాధించాలంటే మానవ వనరుల వినియోగంలో సమన్యాయం అంతర్భాగమవ్వాలని ఏఎన్‌యు వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ అన్నారు. వర్సిటీలోని మానవ వనరుల నిర్వహణా విభాగం ఆధ్వర్యంలో మానవ వనరుల నిర్వహణలో వైవిద్యం- సమన్యాయం- అంతర్భాగం' అనే అంశంపై రెండు రోజుల జాతీయసదస్సు శనివారం ప్రారంభమైంది. ప్రారంభసభకు సదస్సు డైరెక్టర్ డా॥బట్టు నాగరాజు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న వీసి మాట్లాడుతూ దేశంలో ఉన్న అనేక సంస్థలలో మానవ వనరుల నిర్వహణ ఎలా ఉందో వివరించారు. అన్నిరంగాలలోనూ సమన్యాయం అవసరంగా పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను అలవర్చుకోవాలని, వాటి ఆధారంగా స్థిరపడాలని సూచించారు. దీనికి కృషి, పట్టుదల, కష్టించేతత్వం అవసరమన్నారు. మానవ వనరుల సద్వినియోగంపై ప్రతీ హెచ్.ఆర్ దృష్టిసారించి ఆయా సంస్థల అభ్యున్నతికి పాటుపడాలని సూచించారు. కీలకోపన్యాసకులుగా పాల్గొన్న రాజమండ్రిలోని ఓఎన్‌జిసి మానవవనరుల విభాగాధిపతి రాఫ్ నవేద్ మాట్లాడుతూ మానవ వనరులు ఉద్యోగి ఉత్పాదకతను గరిష్టస్థాయికి పెంపొందించే వ్యాపార రంగమన్నారు. ఆయా సంస్థలలోని ఉద్యోగులను నిర్వమించడంతో పాటు విధివిధానాలను, పద్దతులను మానవ వనరుల నిర్వాహకులు రూపొందిస్తారన్నారు. ఉద్యోగుల శిక్షణ, సంబంధాలు, జీతబత్యాలలో నిపుణులై ఉంటారని తెలిపారు. సంస్థకు కావలసిన ప్రతిభాపాటవాలను గుర్తించి వాటిని కలిగిఉన్న నిపుణులను గుర్తించడం హెచ్ఆర్‌ల బాధ్యతగా పేర్కొన్నారు. గౌరవ అతిధులుగా పాల్గొన్న శ్రీలక్ష్మీ ఆగ్రో పేపర్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ఉన్నత చదువులేకపోయినా ఉన్నత లక్ష్యాలతో, పట్టుదలతో వ్యాపారం చేసి ఉన్నతస్థాయిలో ఉన్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు నైపుణ్యాలు ముఖ్యమని, వాటిని సరైన పద్దతిలో నిర్వహిస్తే విజయాలు సాధిస్తారని సూచించారు. సదస్సు డైరెక్టర్ డా॥ బట్టు నాగరాజు మాట్లాడుతూ సదస్సు లక్ష్యాలను వివరించారు. మానవ వనరులను సక్రమంగా వినియోగించేందుకు, ఆయా సంస్థల్లో ఉన్న లోటుపాట్లును అవగాహన చేసుకునేందుకు, వాటికి పరిష్కారమార్గాలు కనుగొనేందుకు ఇటువంటి సదస్సులు దోహదపడతాయన్నారు. ఈ సదస్సులో రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య స్వరూపరాణి, హైద్రాబాద్‌కు చెందిన వై ఫౌండేషన్ సిఇఓ టి.విశ్వేశ్వర, గుంటూరు జయ కాటన్ ఇండస్ట్రీస్ ఎండి ఎస్.సందీప్, ఇందిరాఫుడ్స్ ఎండి మండవ విశాల్, గణపవరంకు చెందిన సీనియర్ హెచ్ డా॥బి.బాబూరావు, జె.ఎస్.డబ్ల్యూ సిమెంట్స్ నుంచి టి.వి.సాంబశివరావు, రాజమండ్రి గైట్ విద్యాసంస్థల నుంచి ఆచార్య పి.ఆర్.కె.రాజు, విట్‌ఏపి నుంచి ఆచార్య శామ్యూల్ జాన్సన్, హిందూ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ఎస్.వి.రమణ, డా॥అనిత, ఆచార్య సరస్వతీరాజు అయ్యర్‌లు పాల్గొన్నారు. సదస్సుకు కోశాధికారిగా డా॥వి.తులసీదాస్ వ్యవహరించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రలోభాలు పెట్టుంటే 50మంది ఎమ్మెల్యేలు మాతోనే!

## ఎమ్మెల్సీ రామ్మోహన్



**తిరుమల,మార్చి 25 ప్రభాతవార్తప్రతినిధి:** ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్యేలను టిడిపి ప్రలోభపెట్టి ఉంటే 50 మందివరకు మావైపే వచ్చేవారని, అలా చేయకుండా అధినేత చంద్రబాబు నిజాయితీగా మా అభ్యర్థిని గెలి పించు కోగలిగారని ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ తెలి పారు. తెలుగుదేశంపార్టీ మళ్ళీ అధికారంలోకి వస్తుం దని, అప్పుడే రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి, పూర్వ వైభవం వస్తుందన్నారు. యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. చంద్రబాబునాయుడు పనితీరును,ఆయన పై విశ్వాసం ప్రజలకు ఉంద న్నారు. రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వస్తామని జోస్యం చెప్పారు. శనివారం ఉదయం ఆయన తిరుమలేశుని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# వినియోగదారులకు అదనపు కరెంటు చార్జీలు ఉండవు

## ఇఆర్సీచైర్మన్, జస్టిస్ సివి నాగార్జునరెడ్డి



**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ విద్యుత్తు వినియోగదారులకు 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఎటువంటి అదనపు చార్జీలు పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఏపీ ఈఆర్సీ చైర్మన్, జస్టిస్ సీవీ నాగార్జునరెడ్డి 2023-24కి సంబంధించిన విద్యుత్తు టారిఫ్‌ను విడుదల చేసారు,ఆర్థిక అవసరాలపై డిస్కంలు ఇచ్చిన టారిఫ్ ప్రతిపాదనలపై ప్రజాభిప్రాయసేకరణ చేపటిన్ట టారిఫ్‌పై నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.రైతులకు ఫ్రీ కరెంటు, ఎస్సీ,ఎస్టీలకు 200 యూనిట్లు వరకు ఇస్తున్న రాయితీ, ఆక్వారంగం,నాయీ బ్రాహ్మణులకు ఇస్తున్న విద్యుత్తు రాయితీలతో కలిపి మూడు డిస్కంలకు ప్రభుత్వం ఇచ్చే రాయితీ విద్యుత్తు వల్ల రూ.10,1135 ఆదాయ లోటు వచ్చిందన్నారు.సాధారణ, పారిశ్రామిక వినియోగాదారుల కేటగిరిలో ఎవరిపై అదనపు చార్జీలు ఉండబోవన్నారు.ఈ ఏడాది విద్యుత్తు వినియోగ దారులు ఎటువంటి భారం మోపడం లేదన్నారు.ఎనర్జీ ఇంటెన్సివ్ ఇండస్ట్రీస్ కంపెనీలకు ఇచ్చే హెచ్‌టీ వినియోగదారులకు మాత్రం కిలో వాట్‌కు రూ.475 అదనపు డిమాండ్ చార్జీల ప్రతిపాదనను అంగీకరించామన్నారు. వీటి టారిఫ్ దేశంలో మిగతా రాష్ట్రాలతో పోలిస్తే ఎపీలో తక్కువేనన్నారు. మిగతా పెంపు ప్రతిపాదనలను తిరస్కరించామన్నారు.

# బోయి వాల్మీకులను ఎస్టీలో చేర్చాలన్న అసెంబ్లీ తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలి

## గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షుడు లోతా రామారావు

**రాజవొమ్మంగి, మార్చి 25, ప్రభాతవార్త:** బోయి వాల్మీకిలను ఎస్టీల జాబితాల్లో చేర్చుతూ అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలంటూ అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో శనివారం గిరిజన సంఘ రాష్ట్రఅధ్యక్షులు లోతా రామారావు ఆధ్వర్యంలో అల్లూరి జంక్షన్ వద్ద ఆదివాసీలు, ప్రజాప్రతినిధులు నిరసన కార్యక్రమాన్ని చేసారు. ఈ సందర్భంగా గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో బిసి (ఏ)కు చెందిన 40 లక్షలు జనాబా గల బోయివాల్మీకి లను ఎస్టీ జాబితాలో చేర్చుతూ అసెంబ్లీలో తీర్మానం చేస్తుంటే ఏడుగురు గిరిజన ఎమ్మెల్యేలు ఎందుకు మాట్లాడలేద న్నారు. అన్ని గిరిజన తెగలు కలిపి రాష్ట్రంలో 20 లక్షలు ఉంటే 6 శాతం రిజర్వేషను ఉండగా మరో 40 లక్షలు చేరితే భవిష్యత్‌లో గిరిజనులకు విద్య, వైద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా పోతాయని అన్నారు. ఏడుగురు ఎమ్మెల్యేలు, ఒక యంపి స్థానాలలో వైసిపి పార్టీని గెలిపించిన గిరిజనులు పట్ల ముఖ్యమంత్రి జగనోహ్మన్‌రెడ్డికి ఎందుకంత ఆక్రోశమన్నారు. నాన్ షెడ్యూల్ ఏరియాలో గిరిజన గ్రామాలను 5వషెడ్యూల్ ఏరియాలో చేర్పించాలని, జివో నెంబరు 3కి చట్టభద్రత కల్పించడంపై కనీసంనముఖ్యమంత్రి దృష్టి సారించలేదన్నారు. ఎస్టీ జాబితాలో చేర్చిన బోయి వాల్మీకిల తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘ రాష్ట్రఅధ్యక్షులు లోతా రామారావు, గిరిజన సంఘ నేతలు కోండ్ల సూరిబాబు, కుంజం జగన్నాధం, వంతు బాలకృష్ణ, తాము సూరిబాబు, పాండవుల సత్యనారాయణ,పొత్తూరి రాంబాబు, బుడమ బాబూరావు, పెయ్యల పాపారావు, జనుమూరి శ్రీను, వెంకటరమణ పాల్గొన్నారు.






# అందరికీ శుభాలు కలగాలి

## - హైకోర్టున్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్

**తిరుమల,మార్చి 25 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఏపి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్ తెలిపారు. శనివారం ఉదయం న్యాయమూర్తి ఆలయంలోకి ధ్వజస్తంభం మొక్కారు. ఆనంద నిలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకుని, ఆశీస్సులందుకున్నారు. రంగ నాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి శ్రీవారి ప్రసాదాలను, చిత్ర పటాన్ని అందించారు.

# అడ్డ దారులపై కఠినంగా వ్యవహరించాలి

## క్యూలైన్లను పరిశీలించిన ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,మార్చి 25 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం రోజుకు రోజుకు భక్తుల తాకిడి పెరుగుతుంది.ఈ నేపథ్యంలో వచ్చిన భక్తులకు సుదర్శనం సత్వర దర్శనం కోసం పాలకులు పరుగులు తీస్తున్నారు. సంస్కరణలను అమలు చేయటానికి ఆదేశిస్తున్నారు.కానీ ఎందుకో సంస్కరణలు అమలు జరగటం లేదు.దాంతో నిత్యం అధికారులు, సిబ్బంది,పాలకులు విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుంది.ముఖ్యంగా శుక్రవారం నుంచి మంగళవారం వరకు భక్తుల తాకిడి అధికంగా ఉంటుంది. ఈ సమయంలో దళారుల పండగ సాగుతుంది. వ్యాపారులు అడ్డదారుల్లో అమ్మకాలు నిర్వహిస్తున్నారు. శని,ఆది,సోమవారాల్లో కనీసం పాతికవేల మంది భక్తులకు తక్కువ కాకుండా వస్తున్నారు.రాహుకేతుదోష నివారణ పూజలు కనీసం 5 నుంచి 6వేలు దాటుతున్నాయి.ఈ సమయంలో దళారులు పక్కా ప్రణాళికతో భక్తుల్ని దోచుకుంటున్నారు. సన్నిధివీధిలోని కార్‌పార్కింగ్ వద్ద తిష్టవేసి వచ్చిన భక్తులకు సుదర్శనం కల్పిస్తామని కాంటాక్టు చేసు కుంటున్నారు. శివయ్యకు శఠగోపం పెడు తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాల యంలో శని వారం కూడా సుమారు పాతిక వేల మంది భక్తు లు దర్శనం చేసుకున్నట్లు ఫుట్ ఫాల్ చెబుతుంది. వచ్చిన భక్తులకు దర్శనాలు, పూజలకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసారు. శనివారం ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆలయంలోని క్యూలైన్లను పరిశీలించారు. ఇక్కడ అడ్డదారుల్లో వెళ్లెదళారుల మీద సెక్యూరిటి,హోంగార్డులు ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని ప్రశ్నించారు.సామాన్యభక్తులకు ఎలాంటి అసౌకర్యంకల్గకుండా ఎందుకు స్పందించటం లేదని ప్రశ్నించారు.క్యూలైన్లను క్రమబద్ధీకరించాలని సూచించారు.భక్తులకు అడ్డంగా వచ్చే దళారుల ఆట కట్టించాలని సిబ్బందికి సూచించారు. దళారుల పట్ల కఠినంగావ్యవహరించాలని సూచించారు. ముఖ్యంగా స్వామి అమ్మవార్ల గర్భగుడి వద్ద ప్రతి సామాన్య భక్తుడు దర్శనం చేసుకునేటట్లు సిబ్బంది చూడాలని చైర్మెన్ సూచించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి సిహెచ్ మానవేంద్రనాథ్‌రాయ్ కుటుంబసభ్యులతో విచ్చేసారు. వారికి దక్షిణగోపురం వద్ద వేదపండితులతో స్వాగతం పలికారు. ఆలయంలో పూజలు నిర్వహించుటకు ఆదేశించారు. వారితో పాటుతిరుపతి 2వ అదనపు జూనియర్ సివిల్‌జడ్జి వై.వీర్రాజు,సీనియర్ సివిల్‌జడ్జి కోటేశ్వరరావుజడ్జిలు బి.బేబీరాణి,కృష్ణప్రియ తదితరులు ఉన్నారు. వారికి ఎఇఓ సతీష్‌మాలిక్ టెంపుల్ సూపరింటెండెంట్ నాగభూషణం,టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్,పర్యవేక్షించగా శ్రీకాళహస్తి వన్‌టౌన్ సిఐ అంజూ యాదవ్ పర్యవేక్షించారు.



# గజ్జల ఉమామహేశ్వర్‌రెడ్డి కుటుంబ సభ్యులను విచారించిన జమ్మలమడుగు కోర్టు

## - ముగ్గురు వాంగ్మూలాలను నమోదు చేసిన న్యాయమూర్తి

**కడప క్రైం, మార్చి 25, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వైఎస్.వివేకా హత్య కేసులో 3వ నిందితుడిగా ఉన్న గజ్జల ఉమామహేశ్వర్‌రెడ్డి భార్య స్వాతి, ఆయన తల్లి సూరమ్మ, సోదరుడు జగదీష్‌రెడ్డిలు శనివారం జమ్మలమడుగు కోర్టులో హాజరయ్యారు. ఉమామహేశ్వర్‌రెడ్డి భార్య స్వాతిరెడ్డిని ఇటీవల కాలంలో పులివెందులకు చెందిన కొమ్మ పరమేశ్వర్‌రెడ్డి, కొమ్మ సునీల్‌కుమార్‌రెడ్డిలు ఆమె వద్దకు వచ్చి ఆమెను బెదిరించడంతో పాటు నీ భర్తను వివేకాను చంపినట్లే చంపుతామని భయభ్రాంతులకు గురి చేయడంతో వారిరువురిని పులివెందుల పోలీసులు అరెస్టు చేశారు. ప్రస్తుతం పరమేశ్వర్‌రెడ్డి, సునీల్‌రెడ్డిలు జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. అయితే శనివారం ఉమా మహేశ్వర్‌రెడ్డి భార్య స్వాతి, ఆయన తల్లి కాంతమ్మ, సోదరుడు జగదీష్‌రెడ్డిలు జమ్మలమడుగు కోర్టులో విచారణకు హాజరయ్యారు. జడ్జీ ముగ్గురిని విచారించి 164 సీఆర్‌పీసీ కింద వారి వాంగ్మూలాన్ని నమోదు చేసినట్లు తెలుస్తోంది. అయితే జడ్జీ ఎదుట హాజరైన వీరిని విచారణ ముగిసిన తరువాత పోలీసులు ప్రత్యేక బందోబస్తుతో పులివెందులకు తతీసుకెళ్లారు. వివేకా హత్య కేసులో గజ్జల ఉమామహేశ్వర్‌రెడ్డి 3వ నిందితునిగా సీబీఐ తన దర్యాప్తులో రుజువైందని ఏడాది క్రితం సీబీఐ అరెస్టు చేసింది. ప్రస్తుతం ఉమామహేశ్వర్‌రెడ్డి జైలులో రిమాండ్‌లో ఉన్నారు. తనకు బెయిల్ ఇవ్వాలని ఉమామహేశ్వర్‌రెడ్డి కడప జిల్లా కోర్టుతో పాటు ఏపీ తెలంగాణ హైకోర్టులో బెయిల్ పిటీషన్ దాఖలు చేసినప్పటికీ బెయిల్ ఇవ్వడానికి కోర్టు తిరస్కరించింది. ఉమామహేశ్వర్‌రెడ్డి బెయిల్ పిటీషన్ దాఖలు చేసిన సమయంలో వివేకా భార్య సౌభాగ్యమ్మ అతనికి బెయిల్ ఇవ్వరాదని ఇస్తే కేసులో సాక్షులను బెదిరించి తారుమారు చేసే అవకాశం ఉందని ఆమె తన తరుపు న్యాయవాది ద్వారా పిటీషన్ దాఖలు చేసింది.

అప్పట్లో గజ్జల ఉమామహేశ్వర్‌రెడ్డి వేసిన బెయిల్ పిటీషన్‌ను కోర్టు వేసింది. తాజాగా ఉమా మహేశ్వర్‌రెడ్డి భార్యను బెదిరించిన పరమేశ్వర్‌రెడ్డి, సునీల్‌కుమార్‌రెడ్డిలు ముదా ్దయిలుగా ఉన్న నేపథ్యంలో అతని కుటుంబ సభ్యుల వాంగ్మూలాన్ని జడ్జీ నమోదు చేయడం గమనార్హం.

# రేపు రూ.300 దర్శనటిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదల

## - ఏప్రిల్ నెలకోటాకు డిమాండ్

**తిరుమల,మార్చి 25ప్రభాతవార్తప్రతినిధి:** సాధారణంగా ప్రతినెలా దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం ఆన్‌లైన్‌లో టిక్కెట్లు, టోకెన్‌లను విడుదల చేస్తోంది. అయితే రానున్న ఏప్రిల్,మే,జూన్‌నెలలకు సంబంధించి కొంత ప్రత్యేకత ఉంది. దేశవ్యాప్తంగా వేసవిసెలవులు మొదలుకానుండటం, పది,ఇంటర్ విద్యార్థులకు పరీక్షలు ముగిసి ఫలితాలు వెలువడటం వంటివాటితో సెలవుల్లో ఏడుకొండల వెంకన్న దర్శనాలకు భారీగా భక్తులు తిరుమలకు చేరుకోవడం పరిపాటి. అనాదిగా వస్తున్న ఈ రద్దీని తట్టుకునేలా టిటిడి అధికారులు కూడా ముందుగానే ఊహించి తగిన ఏర్పాట్లు చేస్తుంటారు. ఇప్పుడు రానున్న ఏప్రిల్‌నెలకు సంబంధించి 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్ల కోటాను 27వతేదీ (రేపు)సోమవారం ఉదయం 11గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్నారు. రోజుకు 25వేల టిక్కెట్లు లెక్కన 30రోజులకు ఈ టిక్కెట్లు కోటాను జారీచేయనున్నారు. ఈ దర్శన టిక్కెట్లు అందుకోవడానికి దేశవిదేశాల్లోని భక్తులు ఎదురుచూస్తున్నారు. ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి ప్రత్యేక ప్రవేశ దర్శనాలు విడుదల చేస్తోంది. రానున్న ఏప్రిల్ నెలకు సంబంధించి భక్తులకు ఈ టిక్కెట్లు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచుతుంది. భక్తులు "ఁతిరుపతి బాలాజీ.ఎపి.జివోవి,ఇన్"వెబ్‌సైట్‌ద్వారా బుక్‌చేసుకోవాలి. టిక్కెట్లు అందుకున్న భక్తులు ఆయా రోజుల్లో తిరుమలకు చేరుకుంటే సాఫీగా, సంతృప్తిగా నాలుగుగంటల్లో ఇష్టదైవాన్ని దర్శించుకునే వీలు కలుగుతుంది.



# ప్రజలు సుభిక్షంగా ఉండాలి

## -కేంద్రసహాయమంత్రి డాక్టర్ మురుగన్

**తిరుమల,మార్చి 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో దేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు కేంద్ర సమాచార ప్రసార శాఖ సహాయమంత్రి డాక్టర్ మురుగన్ తెలిపారు. కుటుంబసమేతంగా శనివారం ఉదయం ఆయన తిరుమలకు చేరుకున్నారు. ఆలయం వద్దకు రాగానే టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు.రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు శ్రీవారి ప్రసాదాలను,చిత్ర పటాన్ని అందించారు.

# వెంకన్న సేవలో అల్లుఅర్జున్ సతీమణి స్నేహారెడ్డి

**తిరుమల,మార్చి 25 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని శనివారం ఉదయం సినీనటుడు అల్లుఅర్జున్ సతీమణి స్నేహారెడ్డి శ్రీవారిని దర్శించుకుని, ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.స్వామివారి తీర్థ ప్రసాదాలను,చిత్ర పటాన్ని అందించారు. ఆలయం వెలుపల ఆమెను చూసేందుకు అభిమానులు ఆసక్తిచూపారు.



# ఇంటర్ పరీక్షల్లో ముగ్గురు డిబార్

**రాజవొమ్మంగి, మార్చి 25, ప్రభాతవార్త:** శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి ఎపి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ఇంటర్ పరీక్షాకేంద్రంలో స్లిప్పులుతో ఉన్న ముగ్గురు విద్యార్థులను స్పెషల్ స్కాడ్, ఫ్లయింగ్ స్కాడ్ యంఇఒ కె,.తాతబ్బాయిదొర పట్టుకుని డిబార్ చేసినట్లు చీఫ్ సూపరిండెంట్ ఆర్ విజయ్ మోహన్‌రావు తెలిపారు. జనరల్, ఒకేషనల్ కలిపి 350 మంది విద్యార్థులకు 13 మంది గైర్హాజరయ్యారని అన్నారు.

# దేవస్థానంకు 80 శాతం టోల్‌గేట్ నిధులు

## - 8 వేల మందికి నిత్యాన్నదానం పెంపు
## - వేసవిలో భక్తులకు మజ్జిగ పంపిణీ
## - పాలకమండలి తీర్మానం

**కాణిపాకం, మార్చి 25 ప్రభాతవార్త:** సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంకు కాణిపాకం గ్రామ పంచాయతీకి సంభందించి టోల్‌గేట్ నిధుల్లో 80 శాతం కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని పాలకమండలి తీర్మానించినట్లు ఆలయ ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశులు తెలిపారు. శనివారం పాలకమండలి ఛైర్మన్ మోహన్‌రెడ్డి అధ్యక్షతన ఈఓ కార్యాలయం సమావేశ మందిరంలో పాలకమండలి సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆలయ అభివృద్ధికి సంభందించి పలు అంశాలపై పాలకమండలిలో సుదీర్ఘంగా చర్చించి కీలక నిర్ణయాలను తీసుకున్నట్లు ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ వెంకటేశులు సమావేశం అనంతరం విలేకరులకు వివరించారు. గతంలో గ్రామ పంచాయతీ టోల్‌గేట్‌కు సంభందించి దేవస్థానంకు 40 శాతం గ్రామ పంచాయతీకి 60 శాతం నిధులు అందుతుండేవని తెలిపారు. అయితే గ్రామ పంచాయతీకి సంభందించి పార్కింగ్ స్థలం, వాహనాలు రాకపోకలు సాగించే 100 అడుగుల రోడ్డు దేవస్థానం పరిధిలో వుండడంతో పాటు పార్కింగ్ స్థలంలో పారిశుధ్య నిర్వహణకు పెద్దఎత్తున దేవస్థానం నిధులు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. కావున గ్రామ పంచాయతీ నిర్వహించే టోల్ గేట్ నిధులలో దేవస్థానంకు 80 శాతం కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని పాలకమండలి తీర్మానించినట్లు తెలిపారు. ఈమేరకు ఉన్నతాధికారులతో చర్చించి వచ్చేనెల నుండి ఈపద్ధతి అమలయ్యేలా చూడాలని నిర్ణయించినట్లు వారు తెలిపారు. అలాగే మాస్టర్ ప్లాన్‌లో భాగంగా చేపట్టిన పలు అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టి పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని కూడా పాలకమండలిలో తీర్మానించినట్లు ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశులు తెలిపారు.అలాగే ప్రస్తుతం దేవస్థానం అన్నదాన భవన్‌లో ప్రతి రోజూ సుమారు రెండున్నర వేల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేస్తున్నట్లు తెలిపారు. అయితే దేవస్థానం సామూహిక కళ్యాణ మండపంలో తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి మేనెల 1 నుండి 8 వేల మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రస్తుత వేసవి దృష్ట్యా భక్తులకు ఏప్రిల్ 1 నుండి భక్తులకు మజ్జిగ, త్రాగునీరును పంపిణీ చేయాలని తీర్మానించినట్లు ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశులు తెలిపారు. అలాగే భక్తులకు అందించే ఉచిత ప్రసాదాలను పంపిణీని పెంచుతున్నట్లు తెలిపారు. ఈమేరకు ప్రతి రోజూ ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 3 వరకు,సాయంత్రం 6 నుండి రాత్రి 9 గంటల వరకు ఉచిత ప్రసాదాలను అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. దేవస్థానంలో వివిధ విభాగాల్లో మంజూరైన పోస్టులను ఇప్పటి వరకు భర్తీ చేయకపోవడంతో ఆలయంలో అభివృద్ధి పనులు కుంటుపడుతున్నట్లు తెలిపారు. ఈనేపథ్యంలో మంజూరైన పోస్టుల్లో సిబ్బందిని వెంటనే భర్తీ చేసేందుకు కమీషనర్‌ను కోరనున్నట్లు తెలిపారు. దీనితో పాటు ఫిబ్రవరి, మార్చి నెలల్లో జరిగిన వివిధ టెండర్లను పాలకమండలి ఆమోదం తెలిపినట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో పాలకమండలి సభ్యులు నరసింహులు శెట్టి, మారుతీశ్వరరావు, ప్రతిమ, రామసుబ్బమ్మ, సోమశేఖర్ గురుకుల్, ఈఈ వెంకట నారాయణ, ఏఈఓలు విద్యాసాగర్‌రెడ్డి, రవీంద్రబాబు, హరి మాధవరెడ్డి,హేమమాలిని, ఎస్వీ.కృష్ణారెడ్డి,,సూపరెండెంట్‌లు కోదండపాణి, శ్రీధర్‌బాబు, ఎక్స్ అఫిసియో సభ్యుడు సోమశేఖర్ గురుకుల్ ,అర్చకులు వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.



ఆలయ పాలకమండలి సమావేశంలో ప్రసంగిస్తున్న ఆలయ ఛైర్మన్, ఈఓలు

# ఐఎఫ్‌టియు జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

## - రాష్ట్ర సహాయక కార్యదర్శి యు.వెంకటేశ్వరరావు



జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ప్రచారం చేస్తున్న వెంకటేశ్వరరావు,తదితరులు

**తిరుపతి ప్రెస్‌క్లబ్,మార్చి 25 ప్రభాతవార్త:** భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్‌టియు) జాతీయ మహాసభలు ఏప్రిల్ 16,17,18 తేదీలలో తిరుపతిలో జరగనున్నాయని, కార్మికులు,విద్యార్థులు,మహిళలు,ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయక కార్యదర్శి యు.వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని పలు ప్రాంతాల్లో కరపత్రాలు పంచుతూ విస్తృతంగా ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ-షాల ప్రభుత్వంలో కార్మిక వర్గంలో తీవ్రమైన దాడులు జరుగుతున్నాయని,ముఖ్యంగా మహిళా కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని మండిపడ్డారు.దీనిని అరికట్టడానికి బదులు కార్మిక వ్యతిరేక,పారిశ్రామిక వేత్తల,కార్పొరేట్ కంపెనీల అనుకూల చట్టాలను చేస్తూ,నిరంకుశ విధానాలకు పాల్పడుతోందని దుయ్యబట్టారు.అలాగే ఆంధ్రప్రదేశ్ లోనూ ప్రభుత్వ విధానాల వల్ల కార్మిక వర్గం తీవ్రమైన ఆటుపోట్లకు గురవుతోందని వాపోయారు.పెరుగుతున్న నిత్యవసర ధరలతో పెరగని వేతనాలు,సకాలంలో అందని జీతాలతో ఉద్యోగులు,అన్ని వర్గాల ప్రజలు అవస్థల పాలవుతున్నారని అన్నారు.

ఆంధ్రరాష్ట్ర ప్రజల కలల సాకారం.. పోలవరం ప్రాజెక్టు... కృష్ణా, గోదావరి నదులను అనుసంధానం చేస్తూ ఏలూరుజిల్లా, పోలవరం సమీపంలో నిర్మాణంలో ఉన్న బహుళార్థ సాధక నీటిపారుదల పథకం. విశాఖపట్నం, ఉభయగోదావరి, కృష్ణా జిల్లాల్లోని మెట్ట ప్రాంతాలకు సాగునీటిని అందించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈపథకాన్ని జాతీయ ప్రాజెక్టుగా కేంద్ర ప్రభుత్వం గుర్తించిన విషయం విదితమే. అయితే నేటికీ



కూడ ఈ ప్రాజెక్టు కలసాకారం కాలేదంటే.. పోలవరం విషయంలో ఎక్కడ దోషం ఉంది. ఎక్కడ పాపం ఉంది అన్నది ఎవరికీ అర్థంకావటం లేదు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గిస్తున్నారని చాలా కాలంగా ప్రచారం సాగుతోంది. ఎత్తు తగ్గిస్తే పోలవరం బహుళార్థ సాధక ప్రాజెక్టు కానేకాదు. అదే సమయంలో దీనిపై ఆంధ్రప్రదేశ్ పెట్టుకున్న ఆశలు నెరవేరవు. అస్సలు పోలవరం జీవనాడి కూడ కాదు.

# పోలవరం..‘ఎత్తులు..పైఎత్తులు’


కంచి సురేష్ బాబు

పోలవరం ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ జీవనాధారంగా ప్రజలు కలలు కంటున్నారు.. సర్ అర్థర్ కాటన్ భారతదేశపు నదుల అనుసంధానం గురించి ప్రాథమిక సూచనలు చేసినప్పటికీ, 1930-40 కాలం వరకు పెద్దగా ఎవరూ పట్టించుకోలేదు.. 1941లో మద్రాసు రాష్ట్ర ప్రధానఇంజనీరు, దివాన్ బహుద్దూర్ ఎల్.వెంకటకృష్ణ అయ్యర్, గోదావరి నదిపై పోలవరం వద్ద జలాశయాన్ని నిర్మించాలని ప్రతిపాదించారు.. 1946-47లో ప్రఖ్యాత ఇంజనీర్ కెఎల్‌రావు ఇచ్చిన నివేదిక భద్రాద్రి రాముని పేరునో రామపాద సాగరం'గా పిలవబడ్డ ప్రాజెక్టు ఇది..

**ప్రాజెక్టు వివరాలు:** 130.0 మీటర్ల గరిష్ట ఎత్తు ఉన్న ఆనకట్ట, ఎడమవైపు విశాఖపట్నం ఒడరేవు వరకు 209 కిమీ. పొడవైన కాలువ, కుడివైపు కృష్ణానది వరకు 200 కి.మీ పొడవైన కాలువ... అటుపైన గుండ్లకమ్మ నది వరకు మరో 143 కి.మ పొడవైన కాలువ. 150 మెగావాట్ల సామర్థ్యం కలిగిన విద్యుదుత్పత్తి కేంద్రం..

అప్పట్లో రామపాద సాగర్‌గా పిలవబడ్డ ఈ పథకాన్ని ప్రస్తుతం పోలవరం సాగునీటి ప్రాజెక్టు అనే పేరుతో వ్యవహరిస్తున్నారు. పోలవరం జలాశయం,, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతోపాటు చత్తీస్‌గఢ్, ఒరిస్సాలోకి కూడ విస్తరించి ఉంది.. ఈ పథకం పూర్తయిన తర్వాత విశాఖపట్నం, ఉభయ గోదావరి, కృష్ణాజిల్లాల సాగునీటి అవసరాలే కాక , విశాఖ మహానగరం మంచినీటి అవసరాలు , విశాఖపట్నం చుట్టు పక్కలనున్న తీరప్రాంత పరిశ్రమల పారిశ్రామిక అవసరాలు తీరుస్తుందని అంచనా.. అంతేకాకుండా విద్యుత్ ఉత్పాదన, జలరవాణాలోని ఇబ్బందులను అధిగమించటానికి, చేపల పెంపకానికి దోహదపడనుంది.. ఈ పథకంలో భాగంగా 80 టిఎంసిల గోదావరి నీటిని కృష్ణానదిలోకి మళ్లిస్తారు.. మిగులు జలాలు అధికరంగా ఉన్న నదుల నుంచి నీటికొరత ఉండే నదులకు నీటిని మళ్లించే బృహత్ పథకరో గంగా-కావేరి నదుల అనుసంధానం'లో పోలవరం ఒక భాగమైంది.. ఇక్కడ గోదావరి మిగులు జలాల ఉన్న నది.. కృష్ణానది నీటి కొరత ఉన్న నది.. పశ్చిమ గోదావరి జిల్లాలోని రామాలపేట గ్రామం వద్ద (రాజమండ్రి-కొవ్వూరు రోడ్డు నుంచి 34కి.మీ,దూరం. ధవళేశ్వరంలోని కాటన్ ఆనకట్టకి 42 కి.మీ ఎగువన) నిర్మిస్తున్న ఈ పథకం అంచనాలు విలువ గడచిన లెక్కల ప్రకారం 16,716కోట్లుగా ఉంది.

**నేపథ్యం ఇలా:** ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ ప్రధానంగా వ్యవసాయాధారితమైంది.. భారతదేశంలోని సగటు సాగుభూమి 22 శాతంగా ఉంది.. ఉత్తరప్రదేశ్ సాగుభూమి 22శాతంగా ఉంది.. కాగా పంజాబ్ సాగుభూమి 35శాతంతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్



సాగుభూమి 14శాతం మాత్రమే.. చాలా తక్కువ కాలువల ద్వారా నీటి లభ్యత ఉన్న కృష్ణా-గోదావరి డెల్టాల్లోని 22 లక్షల ఎకరాల్లోనూ ,నాగార్జునసాగర్ ద్వారా నీటిలభ్యత ఉన్న నల్లగొండ, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోని 20 లక్షల ఎకరాల్లోనే సాగుజరుగుతోంది. గోదావరికి ఎడమవైపు ఉన్న తూర్పుగోదావరి, విశాఖపట్నం జిల్లాలోని మెట్ల ప్రాంతాలు, కుడివైపున్న పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలోని మెట్ట ప్రాంతాలకు గోదావరి తప్ప మరో నమ్మకమైన నీటివనరు లేదు.. కాగా వర్షాలు సరిగా కురవని సమయాల్లో కరువుకి గురవుతూ ఉండటం మనం గమనించిందే.. ఈ ప్రాంతాల్లో ప్రవహించే ఏరులు, నదులు పూర్తిగా వర్షాధారాలు అయినందున ఆధారపడిదగినవి కావు. అందువల్ల ఈ ప్రాంతాల్లో సాగుని ఆధారపడదగిన నీటిపారుదల సౌకర్యాన్ని కల్పించటం ద్వారా పరిరక్షించాల్సి ఉంది.. అది పోలవరం వలన మాత్రమే ఈ అనిశ్చిత పరిస్థితులు, ఈ ప్రాంతాల వెనుకబాటుతనాన్ని పోగొట్టగలదు..

**ఎత్తిపోతల పథకాలు:** పోలవరం పూర్తికావటానికి చాలా కాలం పట్టనుంది.. అందుకే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా రాష్ట్ర ప్రభుత్వం సొంత నిధులతో పట్టిసీమ, పురుషోత్తమపట్నం ఎత్తిపోతల పథకాలను చేపట్టింది..పట్టిసీమ ఎత్తిపోతల పథకం,పోలవరం మండలంలోని పట్టిసీమ వద్ద పోలవరం కుడికాలువకు నీరు తరలించటానికి నిర్మించారు. 2015లో దీని నిర్మాణం రూ.1299 కోట్లు ఖర్చుతో పూర్తయింది.. రూ.1,638 కోట్ల అంచనా వ్యయంతో పురుషోత్తమపట్నం ఎత్తిపోతల పథకం 2017 ఆగస్టులో తొలివిడత పూర్త యింది.. దీన్ని ద్వారా ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలను ఏలేరు జలాశయానికి తరలించనున్నారు.

**జాతీయ ప్రాజెక్టుగా గుర్తింపు :** పోలవరం ప్రాజెక్టును 2014లోనే జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించారు. 2017 జనవరినాటికి పోల వరంపై రూ.8,898 కోట్లు ఖర్చుపెట్టారు. జాతీయప్రాజెక్టుగా ప్రకటించిన తర్వాత 2014 నుంచి 2017 వరకు ఖర్చుపెట్టిన నిధులు రూ.3,349.70కోట్లుగా లెక్కలు చెబుతున్నాయి.. కాగా 2014 మార్చి నుంచి 2017 జనవరి నాటికి పోలవరం అథారిటీ ద్వారా కేంద్రం ఇచ్చిన నిధులు పరిశీలిస్తే రూ, 2,918.54 కోట్లుగా ఉంది.. పోలవరం నిర్మాణానికి అయ్యే నిధులను నాబార్డు కేంద్రానికి రుణంగా ఇవ్వనుంది.. కాగా వీటిని పోలవరం ప్రాజెక్టు అథారిటీ ద్వారానే ఖర్చుచేస్తున్నారు. 2014 జనవరి 1 నాటి అంచనాల ప్రకారమే ప్రాజెక్టు వ్యయాన్ని పూర్తిగా భరిస్తామని కేంద్రం ప్రకటించింది.. అయితే ఈ అంచనాల కంటే అదనంగా ఖర్చు అయితే దాన్ని రాష్ట్రమే భరించాల్సి ఉందనే సంగతి తెలిసిందే.

**ఇపుడేం జరుగుతుందంటే..?:** పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది.. పోలవరం ప్రాజెక్టు నీటినిల్వపై లోక్‌సభలో జలశక్తి శాఖ ఆశ్చర్యకరమైన సమాధానం ఇచ్చింది.. పోలవరం ఎత్తు ప్రస్తుతానికి 41.14 మీటర్లకే పరిమితం అని తేల్చింది.. తొలి దశలో 41.15 మీటర్ల మేరకు పోలవరం ప్రాజెక్టులో నీటిని నిల్వ చేయనున్నట్టు పేర్కొంది.. కాగా తొలిదశ సహాయ, పునరావాసం అంతవరకే అని జలశక్తి శాఖ తేల్చిచెప్పేసింది.. ఇదిలా ఉండగా తాజా పార్లమెంట్ సమావేశాల్లో వైకాపా ఎంపి సత్యవతి అడిగిన ప్రశ్నకు కేంద్ర జలశక్తి శాఖ సహాయమంత్రి ప్రహ్లాద్ సింగ్ పటేల్ లిఃతపూర్వక సమాచారంతో వివరాలు వెల్లడిం చారు..తొలిదశ సహాయ, పునరావాసం 2023 మార్చినాటికే పూర్తికావాల్సి ఉందని పేర్కొన్నారు..

**ప్రాజెక్టు నిర్మాణం మరింత ఆలస్యంపై కేంద్రం కీలక ప్రకటన**

తొలిదశలో 20,946 నిర్వాసిత కుటుంబాలకే సహాయ, పున రావాసం ఖారారైనట్టు వెల్లడించింది.. ఇప్పటి వరకు కేవలం 11,677 నిర్వాసిత కుటుంబాలకే సహాయ, పునరావాసం కల్పించినట్టు పేర్కొంది. సహాయ, పునరా వాసం మార్చి నాటికే పూర్తికావాల్సి ఉన్నా అందులో కూడ జాప్యం జరినట్టు తెల్చిచెప్పింది.

**ప్రస్తుతానికి 41.15మీటర్ల ఎత్తుకే పరిమితి: ఎపి సిఎం జగన్ :** పోలవరం విషయానికొస్తే ప్రస్తుతం దాని ఎత్తు 41.15 మీటర్లకే పరిమితం చేసినట్టు ఎపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అసెంబ్లీలో పేర్కొ న్నారు.. ఇది తొలిదశ మాత్రమే అని స్పష్టం చేశారు. ఇక పోలవ రం పూర్తిగా 45.7 మీటర్ల వెడల్పు వరకూ కడతామని సిఎం జగన్ పేర్కొన్నారు.. ఈ ప్రాజెక్టు విషయంలో తమ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని అన్నారు. పోలవరంలో ప్రవహించే ప్రతినీటిబొట్టు వైఎస్సార్ పేరుతోనే ఉంటుందని ఆయన కష్టం ఆయన కలల ఫలితమే పోలవరం ప్రాజెక్టు అంటూ సిఎంజగన్ పేర్కొన్నారు. పోలవరం విషయంలో చంద్రబాబు అబద్ధాలు తప్పా చేసిందేమీ లేదని ఎపి సిఎం జగన్ దుయ్యబట్టారు..

**తెలుగుదేశం సహా విపక్షాల ధ్వజం:** ఇదిలా ఉండగా ఈ ప్రాజెక్టు విషయంలో ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు అంటే కేంద్రం నిధులు ఇస్తే తప్ప కుదిరేది కాదు.. ఏపి సర్కార్ అది పెట్టుకోవటం అసాధ్యం,,, పోలవరం పునరావాసం ఖర్చుని తగ్గించుకోవాలంటే ఎత్తుని తగ్గించటమే మార్గం అని భావిస్తే,, మాత్రం 41.14 మీటర్ల వద్దనే ఈ ప్రాజెక్టు ఆగిపోతుంది.. దీని మీదనే తెలుగుదేశం సహా విపక్షాలు అంతా ధ్వజమెత్తుతున్నాయి. చూడబోతే ఎపి అసెంబ్లీలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిందీ,, కేంద్రం చెప్పింది ఒక్కటిలాగే అన్పిస్తోంది. నిత్యం ఇది తొలి దశ మాత్రమే అంటున్నారు.. కానీ మలిదశ ఉంటే అది 45.7 మీటర్ల ఎత్తు రియల్ డిజైన్ ప్రకారం పూర్తిచేస్తేనే పోలవరంకు సార్థకత ఉంటుందని అంటున్నారు. ఏదేలా ఉన్నా పోలవరంచుట్టూ ఎత్తులు పైఎత్తులు అల్లుకుపోతున్నాయి. అంతిమంగా ఇం దులో నిజమెంతో జరిగేది అనే ప్రశ్న తల్లెత్తుతోంది..అసలు పోలవరం ఎత్తు విషయంలో ఎత్తులు, పల్లాలు, వ్యూహాలు ఎవరిని అన్నది తెలియాలంటే కొన్నాళ్లు వేచిచూడాల్సిందే మరి. ●

---

పంజాబ్

# చిక్కడు.. దొరకడు!

ఎ.వి.వి ప్రసాద్

దేశంలోని పోలీసులను, నిఘా విభాగం అధికారులను నిద్రపోనివ్వకుండా ఉరుకులు, పరుగులు పెట్టిస్తున్న వ్యక్తి ఇప్పుడు ఒకడున్నాడు. మూడు పదుల వయసు దాటకుండానే అనేక రాష్ట్రాల అధికార యంత్రాంగాన్ని ముప్పుతిప్పలు పెడుతున్నాడు. వారం రోజులుగా అతడొక సంచలన వార్త. సిక్కులను సార్వభౌమాధికార దేశం కావాలన్న ఖలిస్థానీ జెండాను చేతపట్టుకొని, ఆ ముసుగులో ప్రజలను భయభ్రాంతులను చేస్తూ ‘ఉగ్రముద్ర’ వేయించుకున్నాడు. నెల రోజుల క్రితం అమృత్‌సర్‌లో ఓ పోలీసు స్టేషన్‌పై అతడి బృందం దాడి చేసినప్పటి నుంచి వార్తల్లోకి ఎక్కువగా వస్తున్నాడు. అతడి కోసం గాలింపు కూడా ఉధృతమైంది. చిక్కినట్లే చిక్కి తప్పించుకొంటున్నాడు. అతడు చేసిన హెచ్చరికలు అందరిలో గుబులు పుట్టిస్తున్నాయి. ఏక్షణాన ఎక్కడ, ఎవరిపై దాడులు జరుపుతాడో అనేభయం అందరిలో పెరిగిపోతోంది. ముఖ్యంగా రాజకీయ నాయకులు గుండెలు భద్రంగా పట్టుకొని తిరుగుతున్నారు. ఒకవర్గం రాజకీయ నాయకులు, అధికారులు అతడి పేరు చెప్తేనే హడలిపోతున్నారు. అతడే అమృత్‌పాల్ సింగ్. ఇప్పుడు పంజాబ్‌లో మళ్లీ పెరుగుతున్న వేర్పాటువాదానికి అతడే కేంద్రబిందువు. ‘వారిస్ దే పంజాబీ’ (పంజాబ్ వారసులం) అనే వేర్పాటువాద సంస్థను స్థాపించి, ఆ సంస్థ మాటున ప్రత్యేక వాదంతో అమృత్‌పాల్ గత కొంతకాలంగా చెలరేగుతున్నాడు. అతడి పేరు, అతడి కదలికలు, అతడి వ్యవహారాన్ని బట్టి పంజాబీగానే అనుకోవాలి. కానీ అతడి మూలాలు పాకిస్థాన్‌లో ఉన్నాయని కూడా వినిపిస్తోంది. నటుడు, ఖలిస్థాన్ ఉద్యమానికి బహిరంగ మద్దతు ప్రకటించిన సందీప్‌సింగ్ సిద్దూ స్థాపించిన ‘వారిస్ పంజాబ్ దే'కు ప్రస్తుతం అమృత్‌పాల్ నాయకత్వం వహిస్తున్నాడు. అచ్చం భింద్రన్‌వాలే తరహాలో వేషం వేసుకొని 40యేళ్ల క్రితం నాటి వేర్పాటు వాదాన్ని మళ్లీ రగిలిస్తూ ఉద్రిక్త పరిస్థితులు సృష్టిస్తున్నాడు. పాకిస్థాన్ ఐఎస్ఐ నుంచి, కొన్ని పాశ్చాత్య దేశాల్లోని ఉగ్రసంస్థల నుంచికూడా అతడికి మద్దతు లభిస్తున్నట్లుగా తెలుస్తోంది. దుబాయ్‌లోని తమ బంధువుల ట్రాన్స్‌పోర్ట్ కంపెనీలో చాలా కాలం ట్రక్కు డ్రైవర్‌గా పనిచేసిన అమృత్‌పాల్ హఠాత్తుగా ఉగ్రరూపం దాల్చడమే అందరిని ఆశ్చర్యపరుస్తోంది. అక్కడి నుండి భారత్‌కు తిరిగిరాగానే ఖలిస్థాన్ ఉగ్రవాదిగా మారిపోయాడు. పోలీసు స్టేషన్లపై దాడులు జరుపుతూ తుపాకులు, తూటాలు పోగుచేసి ఓ పెద్ద మిత్రబృందాన్ని తయారు చేసుకొని వారి సాయంతో చెలరేగిపోతున్నట్లుగా చెబుతున్నారు. 1984లోఅమృతసర్ స్వర్ణాలయంలో జరిగిన ఆపరేషన్ బ్లూస్టార్ అందరికి గుర్తుండే ఉంటుంది. ఖలిస్థానీఉగ్రనేత భింద్రన్‌వాలేను అక్కడే హతమార్చారు. ఆతర్వాత నాటి ప్రధాని ఇందిర, పంజాబ్ సిఎంబియాంత్ సింగ్‌లకు ఎటువంటి ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడిందో, ఇప్పటికే కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు



అమృత్‌పాల్ సింగ్

కూడా అదే గతిపడుతుందంటూ అమృత్‌పాల్ ఇటీవల ఒకహెచ్చరిక చేయడంతో అధికారయంత్రాంగ మంతా అప్రమత్తమైంది. నిజంగానే అతడినుంచి ఏదో ప్రమాదం ముంచుకురావచ్చని మొత్తం నిఘా విభాగాన్నంతటిని గాలింపులోకి దించారు. గతవారం పంజాబ్‌లో అతడు దొరికినట్లేదొరికి తప్పించుకొనడంతో ఇప్పుడు మరింతగా అందరూ ఉక్కిరిబిక్కిరవుతున్నారు. పంజాబ్‌లో 80వేలమంది పోలీసులున్నా అమృత్ పాల్‌ను పట్టుకోలేకపోవడం నిఘావర్గాల వైఫల్యమేనని పంజాబ్, హర్యానా హైకోర్టు రెండు రోజుల క్రితం చేసిన వ్యాఖ్యలు కూడా ఆలోచింపతగినవే. ఎంతో పకడ్బందీగా ప్రణాళిక రూపొందించినా నిందితుడు తప్పించుకోవడంపై కోర్టుఆగ్రహం వ్యక్తంచేసింది. కోర్టువ్యాఖ్యల నేపథ్యంలో చూస్తే అతడు తప్పించుకొనడం వెనుక రాజకీయం ఉన్నదా? అనే అనుమానం కూడా కలుగుతుంది. ఎందుకంటే పోలీసులు లేదా నిఘా అధికారులు నిజంగా తలచుకొంటే భింద్రన్‌వాలే వంటి వారినే మట్టుపెట్టగలరు. అఫ్జల్‌గురు వంటివారినిసైతం పట్టుకోగలరు. కానీ వారి ప్రయత్నాలపై రాజకీయ నీడపడితే ఓ చిన్న దొంగకూడా వారికి దొరకకుండా తిరుగుతాడు. అంటే వారే చూసీచూడనట్టు వదిలేస్తారని అర్థం. అమృత్‌పాల్ ఏకోవ లోకి వస్తాడో తేలవలసిఉంది. ఆయుధాలతో ఉన్న పోలీసులు ఓ కత్తితప్ప ఇతర మారణాయుధాలు లేని అమృత్‌పాల్‌ను ఎలా పట్టుకోలేకపోయారనే ప్రశ్నకు సమాధానం లభించవలసిఉంది. నిందితుడు తప్పించుకోడానికి సహకరించిన ఓ నలుగురిని అరెస్టు చేయగలిగారట. ఇది మరింత చోద్యం. ఆ నలుగురు అమృత్‌పాల్‌కు సహకరించిన వారే అనడానికి ఏ ఆధారాల్లేవు. ఏవో కొన్ని అరెస్టులు జరపాలి గనుక జరిపినట్లు ఉందిగానీ పోలీసులు చిత్తశుద్ధితో కృషిచేస్తున్నట్లుగా మాత్రం కనిపించదు. అతడు గత ఆదివారం కురుక్షేత్ర ప్రాంతంలో ఒక మహిళతో పాటు ఉన్నట్లుగా కనుగొన్నామని పోలీసులు అంటున్నారుగానీ ఎందుకు పట్టుకోలేకపోయారన్నది మాత్రం చెప్పడంలేదు. అతడికి చాలామంది మహిళలతో సంబంధాలున్నట్లుగా కూడా చెబుతున్నారు. వారందరు కూడా ఖలిస్థాన్ సానుభూతి పరులేకావచ్చు. ఆతర్వాత అతడు ఉత్తరాఖండ్‌లో కనిపించినట్లుగా వార్తలు వచ్చాయి. అక్కడ కనిపించాడు, ఇక్కడ కనిపించాడు అనేవారేగాని, అతడిని పట్టుకొన్నామని మాత్రం ఒక్కరూ చెప్పలేకపోతున్నారు. అమృత్‌పాల్ వార్తలు వెలువడుతున్నప్పటి నుంచి లండన్, మరికొన్ని చోట్ల కూడా ఖలిస్థాన్ మద్దతుదారుల ఆందోళనలు పెరిగిపోయాయి. ఇది పంజాబ్ విషయమనుకొని వదిలేయకుండా అన్ని రాష్ట్రాల నిఘా విభాగాలు, పోలీసులు పకడ్బందీగా వలపన్నితేనే అతడు దొరుకుతాడు. అతడిని పట్టుకొనడంలో ఆలస్యం చేస్తే అది చాలా ప్రమాదకరమనే చెప్పాలి. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో అతడికి మద్దతుదారులు ఏర్పడుతున్నారు. ప్రభుత్వాలు మెలకువతో వ్యవహరించాల్సి ఉంది. ●

---

ఉజ్బెకిస్థాన్

# ఆమె అక్రమాస్తులు వేలకోట్లు!

గన్ని మోహన్

ప్రపంచదేశాల్లో ఈమె పేరు ఇపుడు ఎక్కడ చూసినా చర్చనీయాంశంగా మారుతోంది. ఒక నియంత కూతురు అయిన ఆమె రెండువేల కోట్ల ఆస్తులను కూడబెట్టారంటే రాజకీయ అధిపతులతోపాటు ప్రపంచ దిగ్గజాలు సైతం నోరెళ్లబెడుతున్నారు. రష్యా కూటమి విచ్ఛిన్నం తర్వాత స్వతంత్ర దేశంగా ఆవిర్భవించిన ఉజ్బెకిస్థాన్‌ను మూడుదశాబ్దాలపాటు పాలించిన ఇస్లామ్ కరిమోవ్ కుమార్తె గురించే ఈ ఆసక్తికరమైన చర్చ అంతా. ఇస్లామ్‌కరిమోవ్ తన అధికార పరిరక్షణ కోసం అత్యంత నియంతృత్వ పోకడలను అనుసరించారని ఉజ్బెక్ ప్రజలు ఇప్పటికీ చెప్పుకుంటారు. 1989 నుంచి 2016 వరకూ ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడుగా ఉన్న ఇస్లామ్‌కరిమోవ్ తన పాలనలో పాత రష్యా విధా నాలంటే పడిచచ్చేవారని వినికిడి. అంతేకాకుండా కెజిబి తరహాలోనే ఆయన ఇంటెలిజెన్స్ వ్యవస్థను కూడా నడిపారు. వేలాదిగా రాజకీయ ప్రత్యర్థులను జైళ్లపాలు చేసారు. తనపై విమర్శ అనేది కనపడకుండా మీడియాను సైతం తన ఆధీనంలోకి తెచ్చుకున్న కరిమోవ్ ఆధునిక నియంతగానే పేరుపడ్డారు. ఇపుడు ఆయన కుమార్తె గుల్నారా కరిమోవా పేరు ఎక్కడచూసినా ధ్వనిస్తోంది. పైగా లండన్‌నుంచి హాంకాంగ్ వరకూ రెండువేల కోట్లకు పైగా ఆస్తులను అక్రమ మార్గాల్లో కూడబెట్టిందని లంచం అవినీతితో కూడబెట్టిన సొమ్ముతో ఇల్లు, ఒక ప్రైవేటు జెట్ కూడా కొనుగోలు చేసిందని ఫ్రీడమ్‌ఫర్ యూరేసియా అధ్యయన నివేదిక వెలువరించింది. వాస్తవానికి ఇస్లామ్ కరిమోవా అధ్యక్షుడుగా ఉన్నపుడు గుల్నారా ఒక జ్యూయెలరీ కంపెనీని నడిపింది. స్పెయిన్ అంబాసిడర్‌గా కూడా పనిచేసి గూగూషా అనే పాప్ విడియోల్లో సింగర్‌గా కూడా పనిచేసింది. 2014నుంచి ఆమె బాహ్యప్రపంచంలో కనిపించలేదు. ఆమె తండ్రి అధికారంలో ఉన్నపుడే అవినీతి ఆరోపణలపై నిర్బంధం కూడా చవి చూసింది. గృహనిర్బంధం నిబంధనలు ఉల్లంఘించిం దని గుల్నారాను జైలుకు పంపించారు. తదనంతరం ఆమెపై జరిపిన దర్యాప్తుల్లో భారీ సంపద విలువలు వెలుగులోకి వచ్చాయి. రష్యా, బ్రిటన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌తో పాటు 12 దేశాల్లో బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో 8241 కోట్లకుపైగా ఆస్తులు కొల్లగొట్టినవారిలో గుల్నారా కూడా పాలు పంచుకున్నట్లు యూరేసియా నివేదికలు చెపుతున్నాయి. అవినీతి ఆస్తుల్లో కొంతమేర అమ్మేసిన కరిమోవా ఇప్పటికీ యుకె, స్విట్జర్లాండ్, దుబాయ్, హాంకాంగ్ వంటి దేశాల్లో ఈ నిధులతోనే 14కిపైగా ఆస్తులు కొన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఒక్క లండన్‌లోనే 501 కోట్ల విలువైన ఆస్తులు ఆమె కూడబెట్టింది. బల్‌గ్రేవియా, మైఫెయిర్ వంటి ప్రాంతాల్లోని ఆస్తులకు సమస్యలు వస్తాయని తెలిసి ముందే అమ్మేసుకుంది. ఆతర్వాతనే సీరియస్‌ఫ్రాడ్ అధికారులు కొన్ని ఆస్తులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ప్రధానంగా కరిమోవా ప్రియుడు రుస్తుమ్ మదుమరోవ్ పేరిట ఒక జెట్‌ను కూడా కొనుగోలు చేసిందని సమాచారం. అక్రమాస్తులు కొనుగోలు కోసం కరిమోవా ప్రమాదకరమైన వ్యూహాలను కూడా అనుసరించినట్లు ఫ్రీడమ్‌ఫర్ యూరేసియా సంస్థ ఉటంకించింది. 2017 వరకూ ఆమెపై ఎలాంటి దర్యాప్తులు లేకపోయినా కొన్ని దేశాలు మాత్రం కరిమోవా బ్యాంకు ఖాతాలు, ఆస్తులను స్తంభింపచేసాయి. నియంతపాలనలో ఒక కుమార్తె ఈస్థాయిలో సంపాదించిందంటే ఇపుడు ఇంకెంత మేరకు ఆస్తులను కూడబెట్టిందన్నది ఇపుడు ఉజ్బెక్‌తోపాటు ఇతర దేశాల్లోను ఆసక్తిగా మారింది. గుల్నారా తన తండ్రి హయాంలో స్పెయిన్ రాయబారిగా పనిచేయడంతోపాటు ఐక్యరాజ్యసమితిలో ఉజ్బెకిస్థాన్ తరపున శాశ్వతరాయబారిగా కూడా పనిచేసారు. తండ్రి హయాంలోనే ఆమె అత్యంత శక్తివంతమైన నేతగా ఎదిగింది. తన వాణిజ్యసామ్రాజ్యం విస్తరించడంతోపాటు కుటుంబ లావాదేవీల్లోను ఆమెదే పైచేయిగా సాగింది. అయితే 2013 నుంచి ఆమె తండ్రితో విభేదాలు తీవ్రస్థాయికి రావడంతో ఆమె క్రమేపీ పట్టుకోల్పోతూ వచ్చింది. 2014నుంచి ఉజ్బెక్ రాజధాని తాష్కెంట్‌లో గృహనిర్బంధంలో గడిపింది. మనీలాండరింగ్ పరంగా స్విస్ ప్రాసిక్యూషన్ కూడా ఆమెపై నడిచింది. కరిమోవాతో ఎలాంటి లావాదేవీలు జరపకూడదని అమెరికా ట్రెజరీ బ్యాన్ విధించింది. తర్వాత పదేళ్లపాటు జైలుశిక్ష పడితే ఆ తర్వాత ఐదేళ్ల గృహనిర్బంధంగా మారింది. అయితే నిబంధనలు ఉల్లంఘించిందని మరోసారి ఆమెను జైలుకు తరలించారు. అఫ్ఘానీ ఉజ్బెక్ సంతతికి చెందిన అమెరికా వానయపారి మన్సూర్ మఖ్సూదిని వివాహం చేసుకుంది. 2001తర్వాత మక్సూదితో వేరుపడిన గుల్నారా తాను సొంతంగానే తన సామ్రాజ్యాన్ని చూసుకోసాగింది. రానురానను దర్యాప్తులు ముమ్మరం అయి గృహనిర్బంధం నుంచి జైలుకు తరలినపుడే స్లోపాయిజన్ ఇచ్చి అంతం చేసారన్న ఆరోపణలు కూడా వెల్లువెత్తాయి. 2016 నవంబరు ఐదో తేదీ కరిమోవా విషప్రభావంతో చనిపోయినట్లు మధ్య ఆసియా న్యూస్‌పోర్టల్ సెంటర్‌వన్ ప్రకటించింది. అంతేకాకుండా ఆమెను తాష్కెంట్‌లోని ఒక మైనర్ సిమెటరీలో సమాధి చేసినట్లు కూడా ఉటంకించింది. ఆశ్చర్యం ఏమిటంటే ఆమె మరణవార్తను కుటుంబ సభ్యులు నిర్ధారించలేదు. అలాగని ఆమె ఎక్కడ ఉంటున్నదన్న ఆధారాలు వారు చెప్పలేకపోతున్నారు. ఏది ఏమైనా ఒక నియంత కుమార్తె తన సామ్రాజ్య విస్తరణను వందలకోట్ల డాలర్లతో విస్తరించిందంటే నియంతపోకడలున్న దేశాల్లో వారసులు ఇంకెంత విస్తరణ కాంక్షతో ఉన్నారో అన్న సందేహాలు మరింతగా వ్యక్తం అవుతున్నాయి. వేలకోట్లు ఆర్జించినా చివరకు ఎక్కడో అనామకంగా చరిత్ర పుటల్లో వీరు కలుస్తారనడానికి గుల్నారా కరిమోవా ప్రత్యక్ష నిదర్శనం అని చెప్పవచ్చు. ●



గుల్నారా కరిమోవా

---

# నూతన విద్యావిధానంతో సమ్మిళిత విద్య సాధ్యమేనా?

మల్లాడి శ్రీనగేష్

కేంద్రప్రభుత్వం ఆమోదించిన నూతన విద్యావిధానం దేశంలో ప్రాథమిక విద్యాస్థాయి నుండి అనుసరించాల్సిన వివిధ వ్యూహాలు మొదలుకొనిఉన్నతస్థాయి విద్య, సాంకేతికత, వృత్తివిద్య, గ్రామీణ, పట్టణస్థాయి విధివిధానాలను మేళవించి 1986లో రూపొందించిన విద్యావిధానానికి ఒక కొత్తరూపు, ఒక ఒరవడిని దిద్దడానికి రచించబడింది. ఈ విద్యావిధానం నిజమైన స్ఫూర్తితో రూపుదాలిస్తే దేశంలో పిల్లలు ఎదుర్కొంటున్న అభ్యసనా సామర్థ్యాల సవాళ్లకు ఒక సమాధానమేకాక ఉన్నతవిద్యలో విద్యార్థులు సులభంగా తాము అనుకున్న విద్యాలక్ష్యాలను సాధించడానికి తద్వారా దేశం సమ్మిళిత విద్యాచట్రంలో వివిధ నేపథ్యాల నుండి పాఠశాలకు వచ్చే విద్యార్థుల అందరికీ నాణ్యమైన, సమాన విద్యాసామర్థ్యాలు సమకూర్చడానికి సానుకూలత ఏర్పడుతుంది. అంతేకాక ప్రభుత్వం విద్యార్థి తన మాతృభాషలో చదువుకొనే వెసులుబాటు కలిగించడం అంటే విద్యార్థి ప్రాథమిక, ఉన్నత విద్యవరకు తాను మాతృభాషలో చదువుకొనే అవకాశం ఏర్పరచింది. ఆంగ్లం లేదా స్థానికభాషలోనే చదవాలనే నిబంధన లేకుండా ఆయా రాష్ట్రాల భాషా బోధనలో తన నిర్ణయం తీసుకోవచ్చు. ఈ ప్రతిపాదనలన్నీ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి, బాలలకు చదువుతోపాటు మనోబలాన్ని అందించడానికి చక్కటి వెసులుబాటు కలిగిస్తుంది. దీనికి తోడు విద్యార్థికి పటిష్టమైన పునాది ఏర్పరచడానికి ప్రాథమిక స్థాయిలో ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ కార్యక్రమాన్ని బలోపేతం చేయడం ద్వారా ప్రాథమికపాఠశాలల్లో 2026-27వ సంవత్సరానికి విద్యార్థి మూడవ తరగతికి చేరే నాటికి అవగాహనతో చదవడం, రాయడం, గణిత సామర్థ్యాలు సాధించడం తద్వారా ఎలిమెంటరీ స్థాయికి విద్యార్థి చేరేనాటికి ప్రతి విద్యార్థి తమ తరగతి స్థాయి విద్యాసామర్థ్యాలు సాధించడం, తదనుగుణంగా ఉపాధ్యాయులను అన్ని స్థాయిల్లోనూ తగిన నైపుణ్యాలతో సంసిద్ధం చేయడం సమ్మిళిత విద్యాలక్ష్య సాధనలో నూతన విద్యావిధాన ప్రధాన భూమికయని చెప్పవచ్చు. ఈ ప్రక్రియలో పాఠశాలలు, తమపాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థి నేపథ్యాన్ని, పరిగణనలోకి తీసుకోవడం, అనువైన బోధనా వ్యూహాలను రచించుకోవడం, తరగతిని చైల్డ్ ఫ్రెండ్లీ తరహాగా తీర్చిదిద్దడం, భారంలేని విద్యను అందించడం ద్వారా జాతీయ విద్యా చట్రం (నేషనల్ కరికులం ఫ్రేంవర్క్) ప్రధాన సూత్రాన్ని కూడా బోధనా విధానంలో తు.చ తప్పక పాటించడమే ప్రధాన లక్ష్యంగా చెప్పవచ్చు. ఈ కీలకాంశాలను పాఠశాల యాజమాన్యాలు గ్రహించాలని, అందుకు విద్యావ్యవస్థలో ఉన్నవివిధ విభాగాలు ఉమ్మడిగా అకడమిక్ అభ్యున్నతికి కృషి చేయాలని నూతన విద్య విధానం సమ్మిళిత విద్యాసాధనకు ఈ విషయాలను ఓ ప్రధాన భూమికగా నిర్వచించింది. ఇక సమ్మిళిత విద్య లక్ష్యాలను పరిశీలిస్తే పిల్లల సామర్థ్యాల, వారు నేర్చుకొనే నేపథ్యంలో ఎదుర్కొంటున్న సమస్యలను ప్రతిపాఠశాల యాజమాన్యం తప్పక పరిగణనలోకి తీసుకోవాలి. అనగా సమ్మిళిత విద్య అనగానే ఒక దివ్యంగులైన విద్యార్థులే కాకుండా పాఠశాలకు వచ్చే వివిధ ఆర్థిక, సాంఘిక, సామాజిక నేపథ్యాల నుండి పాఠశాలకు వచ్చే విద్యార్థుల అభ్యసనా ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను తద్వారా పాఠశాల లేదా ఉపాధ్యాయుడు అనుసరించాల్సిన వ్యూహాలను తప్పక పరిగణనలోనికి తీసుకోవాలి. తద్వారానే సమ్మిళిత విద్యాలక్ష్యాలను సాధించడం సాధ్యమవుతుంది. సమ్మిళిత విద్య అంటే సమాజంలో ఉండే పిల్లలందరినీ ఒకే గొడుగు కింద ఉన్న పాఠశాలలో చేర్చినాణ్యమైన, సమాన విద్యను అందించడం. పాఠశాలలో చేరిన విద్యార్థులందరికి సమాన స్థాయిలో అనగా కుల, వర్గ, మత, లింగ, భాష, ప్రాంతీయ, ధనిక, పేద, గ్రామ, పట్టణ, సామాజిక వ్యత్యాసం, దివ్యాంగులు లేదా ఎటువంటి సామాజికపరమైన వివక్ష లేకుండా అందరికి కావలసిన వసతులు, బోధనావ్యూహాలను రచించి సమాన విద్యనందించడమేనని అందరూ గ్రహించాలి. ఈ దిశగా అన్ని పాఠశాలలు, తగిన వ్యూహాలను రచించడం అందుకు ఉపాధ్యాయులను సుశిక్షితులుగా తీర్చిదిద్దడం పాఠశాల యాజమాన్య ప్రధాన పాత్రగా గ్రహించాలి. ఈ విషయాలను పరిగణనలోనికి తీసుకొని పరిశీలిస్తే ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం సుమారు 120 మిలియన్ల మందిపిల్లలు ప్రాథమిక పాఠశాలల్లో నమోదు కాలేదు. సుమారు 30 మిలియన్ల మంది విద్యార్థులు బడిబయట ఉన్నట్లు గణాం



కాలు తెలియపరుస్తున్నాయి. వీరిలో ఎక్కువ శాతంమంది ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వారు బాలికలు, దివ్యాంగ పిల్లలున్నారు. అనగా గ్రామీణ ప్రాంతాలలో వలస అధికంగా ఉన్న పట్టణీకరణలో పనికోసం తమ పిల్లలను చిన్న పిల్లలకు సంరక్షకులుగా వ్యవహరిస్తున్న పిల్లలు ఎక్కువ శాతం బడిబయట ఉన్నట్లు తెలుస్తున్నది. మరొకవైపు భాష, సంస్కృతి వివిధ నేపథ్యాల వలన అభ్యసనలో వెనుకబడిన విద్యార్థుల సమస్యలను పరిష్కరించి వారిని వయసు, తరగతి వారీ విద్యాసామర్థ్యాలవైపు నడిపించడం మరొకసవాలు. వాస్తవాలను పరిశీలిస్తే, పిల్లల అభ్యసనా సామర్థ్యాలు పెంపొందించడానికి కావలసిన తరగతి వ్యూహాల రచన కొరవడడం, ప్రాథమిక పాఠశాలల్లో బహుళ తరగతి, పిల్లల ఉపాధ్యాయుల నిష్పత్తి సమపాళ్లలో లేకపోవడం, పిల్లల హాజరు తగ్గుదల, విద్యార్థుల సామర్థ్యాలను బేరీజు మాట కన్నా సిలబస్ ఆధారిత బోధన, మంచి ప్రగతి కనబరిచే విద్యార్థులు నిర్లక్ష్యం చేయబడతారని సామర్థ్యాలల్లో వెనుకబడిన విద్యార్థుల ప్రగతి కోసం ప్రత్యేకదృష్టి సారించకపోవడం, అందుకు తగిన సమయం లేకపోవడం వంటి వివిధ కారణాలు చదువులో వెనుకబడిన విద్యార్థి తన వెనుకబాటుతనంతో పై తరగతులకు చేరే నాటికి ఫలితాలు సాధించలేక ఎంతో న్యూనతా భావాలకు గురికావడం జరుగుతోంది. తద్వారా పాఠశాలపట్ల నిర్లక్ష్యం, బడి మానేయడం వంటి అనేక సందర్భాలు తరచూ కనబడే వాస్తవాలే. వాస్తవానికి అభ్యసనలో వెనుకబడిన విద్యార్థులు తరగతిలో తక్కువ మంది ఉన్నప్పటికీ వారిని అందరితోనూ సమానంగా అభ్యసనవైపు నడిపించడానికి పాఠశాల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు తమ బోధనా ప్రక్రియలో మెరుగైన వ్యూహాలను అలవరచుకోవాలి. ఈ మధ్యకాలంలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వం సేవ్ ద చిల్డ్రన్, సిప్స్ సంస్థల భాగస్వామ్యంతో కొత్తగా రూపొందించిన లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ కార్యక్రమంలో కొన్ని ముఖ్యమైన వ్యూహాలను అనగా విద్యార్థుల అభ్యసనను పెంచడానికి, తగిన సామర్థ్యాలను పునఃప్రతిష్టించడానికి కొత్త పంథాలను సూచించారు. పాఠ్య బోధనతోపాటు విద్యార్థులకు ప్రాక్టీస్‌వైపు ఎక్కువ సమయాన్ని కేటాయించడం సబ్జెక్టు బోధన అంటే ప్రతిసబ్జెక్టులోనూ విద్యాసామర్థ్యాలు సాధించడానికి మూలమైన భాషా ప్రతిభను గ్రహించడం, భాషలో పటిష్టత గడించేలా విద్యార్థులను తయారు చేయడం అనగా చదవడం, రాయడం చదివిన పాఠ్యభాగాలను అర్థం చేసుకోవడం వంటి కీలకాంశాలను ప్రధానంగా గ్రహించాల్సిన అవశ్యకతల ఆధారంగా లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ కార్యక్రమం రూపొందించబడిందని చెప్పవచ్చు. ఈ విషయాలు పూర్తిగా పరిశీలిస్తే సిలబస్ పూర్తి చేయడం కన్నా నిర్ణీత సమయంలో విద్యార్థులందరూ అభ్యసనలో సహ పంక్తిలో ఉండేలా పాఠశాల యాజమాన్యాలు కృషి చేయాలి. ప్రణాళికలు రూపొందించాలి. అంతేకాక ఉపాధ్యాయుల పాఠ్యబోధనా ప్రణాళిక తరగతి గదిలో ఉన్న విద్యార్థుల వ్యక్తిగత ప్రొఫైల్ ఆధారంగా రూపొందించబడాలి. అందుకు తోడ్పడు బోధనా పరికరాలను ఉపాధ్యాయులు ముందుగానే రూపొందించుకోవాలి. దీనికి పాఠశాల యాజమాన్యం ముఖ్యంగా ప్రధానోపాధ్యాయులుతప్పక అకాడమిక్ నాయకత్వం కలిగిఉండాలనేది వాస్తవం. అడ్మినిస్ట్రేటివ్ బాధ్యతలతోపాటు అకాడమిక్ పరంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల కలిసిమెలిసి తమపాఠశాల విద్యార్థుల భవిష్యత్తుకు మెరుగైన ప్రణాళికలు రూపొందించుకోవాలి. ఈ సమస్యలే ఎప్పటికీ పునరావృతం అయితే పాఠశాలకు హాజరయ్యే విద్యార్థులు తరగతి వారీ లేదా వయసు వారీ విద్యాసామర్థ్యాలు సాధించలేకపోవడం అనేది ఒకసవాలు అయితే సమ్మిళిత విద్యా ఎజెండాలో బడుల్లో చేరిన, చేరుతున్న వివిధ నేపథ్యాలతో ఉన్న విద్యార్థుల ప్రగతి, వారిఅభ్యసన వంటివిషయాలు మరీ కీలకం. ఇటువంటి క్లిష్టతరమైన అంశాలపై ప్రభుత్వం, పాఠశాల యాజమాన్యాలు ప్రత్యేక దృష్టిపెట్టాలి. అంతేకాక, సమ్మిళిత విద్యలో అందరూ మరిన్ని కోణాలవైపు దృష్టిసారించాలన్నది ప్రధానాంశం. ప్రత్యేకించి ప్రభుత్వపాఠశాలలకు వచ్చేపిల్లలు సాధారణంగా వివిధ నేపథ్యాల నుండి హాజరవుతారు. భాష, సంస్కృతి, వివిధస్థాయి కుటుంబాలు అనగా నిరక్షరాస్య కుటుంబాలకు చెందిన, ఆర్థికంగా వెనుకబడి పిల్లల చదువుపట్ల అంతగా శ్రద్ధ కనపరచని తల్లిదండ్రుల బిడ్డలు ప్రభుత్వపాఠశాలలకు హాజరవుతారనే విషయం అందరికీ తెలిసిందే. ఈవిధంగా పిల్లల చదువు బాధ్యత పాఠశాలపైనే ఆధారపడి ఉంటుంది. ఈ విషయాలను పరిగణనలోకి తీసుకొని నూతన విద్యావిధానం 2020సమ్మిళిత విద్యావ్యూహాల్లో అందరికీ నాణ్యమైన విద్యనందించడానికి ప్రత్యేకఎడ్యుకేషనల్ జోన్లను ఏర్పాటుతోపాటు బాలికావిద్యను బలోపేతం చేసుకోవడానికి ఒక ప్రత్యేక నిధి ఏర్పాటుకు కూడా ప్రతిపాదించింది. ఈ అదనపు సౌకర్యం వలన ఎక్కువ మంది పిల్లలు లాభపడే సువర్ణావకాశం నూతన విద్యావిధానం ద్వారా లభించబోతుందని చెప్పవచ్చు. ●

గుంటూరు వార్త




# మహిళా సంక్షేమానికి పెద్దపీట

-రూ.6,419.89 కోట్లు నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లో జమ
-ఎక్కడా లంచాలు ఉండవు, వివక్ష ఉండదు
-రాజకీయంగా మహిళలను ఆదుకుంటున్నాం
-'వైఎస్సార్ ఆసరా' మూడోవిడత కార్యక్రమంలో సిఎం జగన్

**అమరావతి-ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వచ్చిన మూడున్నరేళ్లలోనే 98.5శాతం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చిన ప్రభుత్వం తమదేనని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. చంద్రబాబు మాదిరిగా తమది మాటల ప్రభుత్వం కాదని, చెప్పింది చేసి చూపించే చేతల ప్రభుత్వమని అన్నారు. 2019 ఎన్నికల నాటికి అక్కచెల్లెమ్మలకు పొదుపు సంఘాల పేరిట ఉండే రుణాల మొత్తాన్ని నాలుగు విడతలుగా నేరుగా వారి చేతికే అందిస్తానని మాట ఇచ్చి అమలుచేస్తున్నామని ఆయన గుర్తుచేశారు.. వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా మూడో విడత సాయాన్ని శనివారం సిఎం విడుదల చేశారు.. ఇది మహిళా పక్షపాత ప్రభుత్వమని అన్నారు..

ఈనెల 45నెలల కాలంలో ప్రభుత్వం మహిళా పక్షపాత ప్రభుత్వంగా అడుగులు ముందుకు వేసిందని అన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటిదాకా రూ.2,25,330.76 కోట్లు అక్కచెల్లెమ్మలకు ఇచ్చామని అన్నారు. మహిళ వివక్ష పై పోరాటం చేస్తున్న ప్రభుత్వ మన్నారు.. కోట్ల మంది అక్కచెల్లెమ్మలు తమ అన్నకు రక్షాబంధనం కట్టిన ప్రభుత్వమని అన్నారు. ప్రతిరూపాయి అక్కచెల్లెమ్మలకు ఇవ్వాలి,, కుటుంబాలు బాగుపడతాయని నమ్మిన ప్రభుత్వమన్నారు. మహిళా సాధికారత లక్ష్యంగా అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు.. పాదయాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నానని, డ్వాక్రా మహిళలకు అండగా ఉంటానని పాదయాత్రలో మాటిచ్చానని, నేను విన్నాను. నేను మీ బాధలుచూశానని, నేను ఉన్నానని చెప్పా.. ఇచ్చిన మాట ప్రకారం అక్కచెల్లెమ్మలకు తోడుగా ఉన్నానని సిఎం జగన్ పేర్కొన్నారు. మూడవ విడతగా రూ.6,419.890 కోట్ల ఆర్థికసాయాన్ని శనివారం నుంచి ఏప్రిల్ 5 వరకు 10 రోజులపాటు పండుగ వాతావరణంలో 7,89,395 స్వయం సహాయక పొదుపు సంఘాల్లోని 78,94,169 మంది అక్కచెల్లెమ్మల ఖాతాల్లో జమచేసేకార్యక్రమానికి ఏలూరుజిల్లా దెందులూరులో సిఎం జగన్ శ్రీకారం చుట్టారు



వరుసగా మూడో ఏడాది 'వైఎస్సార్ ఆసరా' పథకాన్ని ఏలూరుజిల్లా దెందులూరులో ప్రారంభించిన సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

## రాష్ట్రంలో 2.25లక్షల కోట్ల సంక్షేమం
# వైకాపాతోనే సాధ్యం

: మంత్రి విడదల రజిని

**చిలకలూరిపేట,మార్చి25,ప్రభాతవార్త:** రాష్ట్రంలో 2.25లక్షల కోట్ల సంక్షేమం, ఇది జగనన్నతోనే సాధ్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. శనివారం వైఎస్ఆర్ ఆసరా పథకం సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి మంత్రి విడదల రజిని,



లబ్దిదారులకు కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న మంత్రి విడదల రజిని, జడ్‌పి చైర్‌పర్సన్ హెన్రీ క్రిష్టినా, కలెక్టర్ శివశంకర్

ఎంఎల్ఎ నంబూరి శంకరరావు, జడ్‌పి చైర్మన్ హెన్రీ క్రిష్టినాలు పాలాభిషేకం చేశారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ తమ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్రంలోనే ప్రజలకు 2.25 లక్షల కోట్ల విలువైన లబ్ది చేకూరిస్తే అందులో మహిలలకు 1.4లక్షల కోట్లు నేరుగా డిబిటి పద్దతిన మహిళల ఖాతాలలోకి జమ అయిందని తెలిపారు. మహిలలకు ఈ స్దాయిలో గత ప్రభుత్వాలు ఏవి లబ్దిచేకూర్చలేదని వివరించారు. వచ్చే ఎన్నికలలో మహిళలంతా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. అనంతరం మహిళలకు కుట్టు మిషన్లను మంత్రి విడదల రజిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, జడ్‌పి చైర్‌పర్సన్ హె న్రీ క్రిష్టినా, పెదకూరపాడు శాసనసభ్యుడు నంబూరి శివశంకరరావు, స్దానిక వైఎస్ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు.

## సుమేధ విద్యార్థిని ప్రతిభ

**గుంటూరు విద్య, మార్చి 25, ప్రభాతవార్త :**
స్థానిక ఎన్జీజీవో కాలనీలోని సుమేధ హైస్కూల్లో 10వ తరగతి చదువుతున్న ఎస్.కుసుమ కుమారికి ఎస్ఎఫ్ఐ,యుటిఎఫ్ మరియు జెవివి ఆధ్వర్యంలో గత నెలలో నిర్వహించిన 10వ తరగతి ప్రజా వికాసం మోడల్ ఎగ్జామ్ స్‌లో ఉమ్మడి గుంటూరు జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆధ్వర్యంలో జ్ఞాపిక,ప్రశంసాపత్రాన్ని అందజేశారు.కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ మున న్గి చంద్రశేఖర్‌రెడ్డి,ప్రిన్సిపాల్ రాంబాబు,ఇన్‌చార్జ్ ఎం.విలియమ్స్ పాల్గొని కుసుమకుమారి ని అభినందించారు.భవష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని దీవించారు.

## జగనన్నే మహిళలకు ధైర్యం
# వైఎస్ఆర్ చేయూత ద్వారా స్వంతంగా వ్యాపారాలు

: మంత్రి విడదల రజిని

**చిలకలూరిపేట,మార్చి25,ప్రభాతవార్త:**
జగనన్నే మహిళలకు ధైర్యం అని, వైఎస్ఆర్ చేయూత ద్వారా స్వంతంగా వ్యాపారాలు చేసుకుంటున్నారని, అప్పులు లేని జీవితాలు గడుపుతున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. శనివారం పట్టణంలోని నన్నపనేని వెంకటరత్నం కన్వెన్షన్ సెంటర్‌లో వైఎస్ఆర్ పల్నాడు జిల్లాస్దాయి కార్యక్రమాన్ని అదికారికంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మంత్రి విడదల రజిని పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర సమయంలో పేదలందరి ప్రభుత్వం ఎర్పాటుచేస్తానని మాట ఇచ్చారని, ఆ మాట ప్రకారమే పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలుచేస్తున్నారని వివరించారు. ఇచ్చిన హామీలను నాలుగేళ్ల కాలంలో 98శాతానికి పైగా జగనన్న అమలు చేశారని కొనియాడారు.



ఆసరా పథకం చెక్కును విడుదల చేస్తున్న మంత్రి విడదల రజిని, కలెక్టర్ ఎల్ శివశంకర్, ఎంఎల్ఎ నంబూరి

మహిళలందరికి డ్వాక్రా రుణాలను మాఫీచేసే గొప్ప పథకం వైఎస్ఆర్ ఆసరా అని గుర్తుచేశారు. నాలుగు విడదతలలో రుణాలు మాఫీ చేస్తానని జగనన్న హమీ ఇచ్చారని ఈమేరకు మూడో ఎడాది రుణమాఫీ నగదును మహిళల బ్యాంకు ఖాతాలలో ఈ రోజు జమచేయటం ప్రారంభించారని తెలిపారు. టిడిపి ప్రభుత్వ హాయంలోగత ఎన్నికల సమయంలో మహిళల రుణాలన్ని మాఫీ చేస్తానని చంద్రబాబు హమీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఆ హమీని అటకెక్కించి మహిళలకు ద్రోహం చేశారని మండిపడ్డారు. గత పాలనలో డ్వాక్రా మహిళలకు జరిగిన అన్యాయం చూసామని, జగనన్న ప్రభుత్వంలో మహిళలకు జరుగుతున్న మేలు చూస్తున్నామని వివరించారు. ఒక్క పల్నాడు జిల్లాకే మూడో విడత ఆసరాలో 191కోట్ల రూపాయిల నిధులను జగనన్న విడుదల చేశారన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గానికి 37కోట్ల లబ్ది చేరిందన్నారు. ఈ రోజు రాష్ట్రంలో మహిళలు వైఎస్ఆర్ ఆసరాద్వారా అప్పులు తీర్చుకోగలుగుతున్నారని తెలిపారు. అంతతేగాక ఈ పథకం ద్వారా స్వంతంగా వ్యాపారాలు చేసుకుంటున్నారని వివరించారు. పేదలందరికి ఇళ్ల పథకం ద్వారా మహిళల పేరుతోనే స్వంత ఇళ్లు సమకూరుతున్నాయని తెలిపారు. జగనన్న హయంలోనే మహిళలంతా సంతోషంగా ఉన్నారని జడ్‌పి చైర్మన్ హెన్రీ క్రిష్టీనా తెలిపారు. జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ మాట్లాడుతూ జిల్లాలో 25168 సంఘాలతో కలిపి మొత్తం 191 కోట్ల నిధులు నగదు ఈరోజు జమకాబోతున్నాయని వివరించారు. పల్నాడు జిల్లా ఎర్పడి ఎడాది కావస్తుందని, అతి తక్కువ కాలంలోనే జిల్లా వ్యాప్తంగా 2170 కోట్ల రూపాయిలు నగదు వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందించడం జరిగిందన్నారు. శాసనసభ్యుడు నంబూరి శంకరరావు మాట్లాడుతూ జగన్‌లాంటి పాలకుడు గతంలో ఎవరూ లేరని, భవిష్యత్తులో కూడా ఎవరూ రారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమీషనర్ చక్కల గోవిందరావు, తహాసిల్దార్ జి సుజాత, వైస్ చైర్మన్లు వలేటి వెంకటేశ్వరరావు, కొలిశెట్టి శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, చిలకలూరిపేట, నాదెండ్ల జడ్‌పిటిసిలు కోడె సుధారాణి, కాట్రగడ్డ మస్తాన్‌రావు, మూడు మండలాల ఎంపిపిలు, పార్టీ అధ్యక్షులు, వైసిపి కౌన్సిలర్లు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

**గుంటూరు, మార్చి 25, ప్రభాతవార్త ప్రతినిధి:**
మహిళల అభివృద్ధే ధ్యేయంగా సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక అభివృద్ధి , సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, మహిళలు పథకాలను సద్వినియోగంచేసుకుని వృద్ధిలోకి రావాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఏలూరు జిల్లా దెందులూరు నుంచి వైఎస్సార్ ఆసరా ఆర్థికసాయం నిధులను వర్చువల్ విధానంలో విడుదల చేసే కార్యక్రమంలో గుంటూరు కలెక్టరేట్ ఎస్ఆర్ శంకరన్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, పొన్నూరుఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, సోషల్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్ గనిక ఝాన్సీరాణి, ఎపి విభిన్న ప్రతిభావంతులు, సీనియర్ సిటిజన్ సహాయ కార్పొరేషన్ చైర్‌పర్సన్ ముంతాజ్ పఠాన్, టిడ్కో డైరెక్టర్ నాగేశ్వరి,



శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ ఎం.పురుషోత్తం, గుంటూరు నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ షేక్ సజీలా, ఎపిఎస్ ఆర్ఐడిసి డైరెక్టర్ కె.చిన్నపురెడ్డి,కృష్ణ బలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కె.నిర్మల, డిఆర్డీఏ , మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్లు హరిహరనాథ్, వెంకట నారాయణ పాల్గొన్నారు.. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మూడవ విడతగా రూ.6,419.89 కోట్ల ఆర్థికసాయాన్ని శనివారం నుంచి ఏప్రిల్ 5 వరకు 7,98,395 స్వయం సహాయక పొదుపు సంఘాల్లోని 78,94,169 మంది అక్కచెల్లెమ్మల ఖాతాల్లో కంప్యూటర్ బటన్ నొక్కి జమ చేసిన కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. ఈసందర్బంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. మహిళల సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకువెళ్తుందని, ఏ కుటుంబంలో మహిళ సంతోషంగా ఉంటే ఆ కుటుంబం మొత్తం సంతోషంగా ఉంటుందన్నారు. అందుకే అన్ని కార్యక్రమాలు మహిళలే ప్రధానంగా జరుగుతున్నాయన్నారు. మహిళలు ఏ రంగాన్ని ఎంచుకున్నా సుస్థిరమైన ఆదాయం పొందుతారని, వారు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఈ పథకాన్ని అమలు చేయటం జరుగుతోందన్నారు. 2018 మార్చి 31 నాటికి పొదుపు సంఘాలు ఏవైతే రుణం తీసుకున్నాయో ఆ రుణం మొత్తాన్ని ప్రభుత్వం నాలుగు విడతల్లో చెల్లిస్తానని మాట ఇచ్చిన ప్రకారం ఈ రోజు మూడవ విడతగా చెల్లింపులు చేయటం జరుగుతోందన్నారు. ఇటీవల కాంలో ఫిరంగిపురంలో డిఆర్డీఏ సహకారంతో రూ.50లక్షలతో స్వయం సహాయక సంఘ సభ్యులు చేయూత మహిళా మార్ట్‌ను ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. రాష్ట్రంలో స్వయం సహాయక సంఘ సభ్యులతో ఏర్పాటు చేసిన అన్ని మార్ట్స్ కంటే ఫిరంగిపురం మహిళా మార్ట్ అధిక అమ్మకాలు కొనసాగిస్తూ ముందుకు వెళుతోందన్నారు. జిల్లాలోని మిగిలిన నియోజకవర్గాల్లో కూడ ఇలాంటి మార్ట్‌లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవటం జరుగుతోందన్నారు. జిల్లాలో 29,322 స్వయం సహాయక సంఘాల్లోన్లి 2,85,932 మంది మహిళలకు రూ.246.30 కోట్లను వారి ఖాతాలకు శనివారం నుంచి ఏప్రిల్ 5 వరకు జమ కానున్నాయని తెలిపారు.



మూడువిడతలకు గానూ రూ.739.45 కోట్లను ప్రభుత్వం ఆర్థికసాయం లబ్ది చేకూర్చనుందని అన్నారు. ఈసందర్భంగా జిల్లాలో డిఆర్డీఏ పరిధిలోని 19,163 మంది స్వయం సహాయక సంఘ గ్రూపులకు రూ.163.71 కోట్లు, మెప్మా పరిధిలోని 10,159 గ్రూపులకు రూ.82.59 కోట్లు, జిల్లాలో 29,322 స్వయం సహాయక సంఘాల్లోని 2,85,932 మంది మహిళలకు మొత్తం రూ.246.30 కోట్ల చెక్కులను లబ్దిదారులకు అందించారు. అనంతరం 'జగనన్న పాలనలో రాజన్న రాజ్యం, 'వైఎస్సార్ ఆసరా 3వ విడత సంబరాలు ' పై రూపొందించిన గోడపత్రిక, స్టిక్కర్లను సిఎం ప్రసంగ కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలువురు లబ్దిదారులు మాట్లాడారు.

# మహిళలను పోషణ కర్తలుగాచేయడానికి సిఎం కృషి

**బాపట్ల.మార్చి25,ప్రభాతవార్త :** చిన్నారుల ఉన్నత భవిష్యత్‌కు చక్కనిబాటలు వేయడానికే ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు.వైఎస్ఆర్ అసరా మూడో విడత నగదు పంపిణి కార్యక్రమాన్ని శనివారం స్దానిక కలెక్టర్ కార్యాలయంలోని స్పందన సమావేశపు మందిరంలో నిర్వహించారు.ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ మాట్లాడుతూ ప్రభుత్వం కలి ్పంచే అవకాశాలను సద్వినియోగం చేసుకుని మహిళలు అర్ధికంగా ఎదగాలన్నారు. 30.604 పొదుపు సంఘాలోని మూడు లక్షల మంది మహిళలకు రూ. 263.61 కోట్ల నిధులు విడుదల అయ్యాయన్నారు. ముఖ్యంగా మీ పిల్లలను బాగా చదివించాలన్నారు. 18 సంవత్సరాలు దాటే వరకు అడపిల్లలకు వివాహాలు చేయకూడదన్నారు. అడపిల్లలు బాగా చదువుకుని పోటీ ప్రపంచంలో అన్ని అటంకాలు దాటుకుని ఉన్నత స్థాయికి చేరుకునేలా సహకరించాలన్నారు. ఏపి లెజిస్లేటివ్ చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పురుషులతో సమానంగా మహిళలు ఎదగడానికి అన్ని అ వకాశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి కల్పిస్తున్నారన్నారు.మహిళలు ఆర్థికంగా ఎదగడానికి 32 పదకాలను9 సమర్థవంతంగా అమలు చేస్తున్నారని ఆయన తెలిపారు.మంచి పాలన సాగిస్తూ అనతి కాలంలోనే దేశంలో ఒ ప్రనత్యేకతను సంతరించుకున్నారన్నారు.ప్రజల మనస్సుల్లోనూ రాష్ట్ర ముఖ్యమంత్రి చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. మాజి డిప్యూటీస్పీకర్ కోనా రఘుపతి మాట్లాడుతూ కులమత రాజకీయ వివక్షత లేని పాలనను రాష్ట్ర ముఖ్యమంత్రి అందిస్తున్నారన్నారు. వైఎస్ఆర్ ఆసరా మూడో విడత నగదు పంపిణి మహిళల జీవితాలను మార్చేస్తుందన్నారు.ఇచ్చిన హామీలను రాష్ట్ర ముఖ్యమంత్రి నిలబెట్టుకుంటూ మహిళల అప్పులు తీర్చారని గుర్తు చేశారు.బాపట్ల నియోజకవర్గంలో ఇప్పటికి రూ.120 కోట్ల నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు.మహిళల పక్షపాతి ప్రభుత్వంగా,పక్షపాతి సిఎంగా రాష్ట్రంలో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఏప్రియల్ 7వ తేది వరకు పండుగ వాతావరణంలో మహిళలకు నగదు పంపిణి జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో డిఆర్‌పిడి బి.అర్జునరావు,ఎల్‌డిఎం కృష్ణనాయక్ ,డిపిఎం.లక్ష్మణాచారి,వైకెపి అధికారులు,పొదుపు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.




# గృహసారథులు, కన్వీనర్లకు శిక్షణ

రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు

**రాజుపాలెం, మార్చి 25 ప్రభాతవార్త :** మధ్యవర్తులు లేని సంక్షేమాన్ని పారదర్శకంగా ప్రజలకు నేరుగా అందిస్తున్న ఘనత యువ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. శనివారం మండల పరిధిలోని కోట నెమలిపురి గ్రామంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథుల శిక్షణా తరగతుల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ అన్ని వర్గాలకు అన్ని పథకాలను



అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్ళేలా సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు సంయుక్తంగా కృషి చేయాలని ఆయన సూచించారు. గృహ సారథుల శిక్షణా తరగతులు పూర్తైన తర్వాత ప్రతి ఇంటికి వెళ్ళి సంక్షేమాన్ని వివరించి ప్రజలతో నేరుగా మమేకమయ్యే కార్యక్రమాన్ని నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు కీలక భూమిక పోషించాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరి, జెడ్పీటీసీ సభ్యులు దొంతిరెడ్డి సునీత, మండల నాయకులు బాసు లింగారెడ్డి, మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, మండల సచివాలయాల కన్వీనర్ల ఇన్‌ఛార్జి పులిబండ్ల అశోక్, బాసు రమణారెడ్డి, హరి సూరమ్మ నాగేశ్వరరావు, తోట లక్ష్మీనారాయణ, పాలవాయి ఆదినారాయణ, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలు సకాలంలో పరిష్కరించకపోతే జరిమానా తప్పదు

- తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్



పొన్నూరు, మార్చి 25,ప్రభాతవార్త: మీసేవ, సచివాలయాల ద్వారా వచ్చే అర్జీలను సంబంధిత గడువులోపు పరిష్కరించకపోతే గడువు దాటిన రోజు నుంచి రోజుకు రూ.100చొప్పున జరిమానా చెల్లించాల్సి వుంటుందని తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్ హెచ్చరించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శనివారం జరిగిన విఆర్వోల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి విఆర్వో గడువులోపే అర్జీలను పరిష్కరించాలన్నారు. పరిష్కరించకపోతే ఎవరి లాగిన్‌లో పెండింగ్ ఉంటే వారే జరిమానా కట్టాల్సి వుంటుందని హెచ్చరించారు. ప్రస్తుతం మండలంలో రీ సర్వే ప్రారంభమైందన్నారు. త్వరగా ఎపిఓఎల్ఆర్‌ను పూర్తి చేయాలన్నారు. అదే విధంగా మ్యుటేషన్లు, సర్వేనెంబర్ల తప్పులు తదితర భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్నారు. సమావేశంలో కార్యాలయ సూపరింటెండెంట్ నేలబొట్ల వాసు, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జి.రామకృష్ణ, విఆర్వోలు పాల్గొన్నారు.

## మెనూ పక్కాగా అమలు చేయాలి



పొన్నూరు, మార్చి 25,ప్రభాతవార్త: ప్రభుత్వ నిబంధనల మేరకు విద్యార్థులకు అందించే ఆహారంలో మెనూను పక్కాగా అమలు చేయాలని మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ ఆదేశించారు. స్థానిక డీవీసి కాలనీలోని మునిసిపల్ పాఠశాలను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, వంట ఎంత మందికి చేస్తున్నారు...రికార్డులు సక్రమంగా నిర్వహిస్తున్నారా? లేదా అనే విషయాలను స్వయంగా పరిశీలించారు. విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. ప్రతి విద్యార్థికి చదవడం, వ్రాయడం ఖచ్చితంగా నేర్పించాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకంలో ఆహార పదార్థాలు రుచి, శుచిగా ఉన్నాయా..?లేదా..?అనే విషయాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆర్కే స్కూల్‌ను పరిశీలించారు.

## అక్రమ మద్యం విక్రయాలు జరిపితే చర్యలు తప్పవు



పొన్నూరు, మార్చి 25,ప్రభాతవార్త: అక్రమ మద్యం విక్రయాల జరిపినా, ఎలాంటి అనుమతులు లేకుండా మద్యం కలిగి ఉన్నా శిక్షార్హులు అవుతారని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్(సెబ్) ఎస్సై పాలపర్తి గీతిక హెచ్చరించారు. మండల కేంద్రమైన కాకుమానులో అక్రమ మద్యం కలిగి ఉన్న పి.నాగేశ్వరరావును అరెస్టు చేసినట్లు చెప్పారు. ఇదే కేసులో యన్.అశోక్‌ను అరెస్టు చేయాల్సి ఉందన్నారు. వీరి వద్ద నుంచి 29మద్యం బాటిళ్ళు(750ఎంఎల్) స్వాధీనం చేసుకొన్నట్లు చెప్పారు. ఈ మద్యం బాటిళ్ళు గోవా రాష్ట్రానికి సంబంధించినవిగా గుర్తించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## మమ్మల్ని ఎవరూ ప్రేమించరు!!

- క్వీర్ నిలయం ఫౌండర్ జయంత్ అక జోజో

పొన్నూరు, మార్చి 25,ప్రభాతవార్త: వివిధ రకాల హార్మోన్ల అసమతుల్యతతో ఎల్‌జీబీటీక్యూఐఏ(లెస్బియన్, గే, బైసెక్సుయల్, ట్రాన్స్‌డెండర్, ఇంటర్‌సెక్స్, క్వీర్/క్వశ్చనింగ్, అసెక్సుయల్)లుగా మారిన మమ్మల్ని ఎవరూ ప్రేమించరని క్వీర్ నిలయం ఫౌండర్ జయంత్ అక జోజో అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటలోని విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ లా డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో రికగ్నిషన్ ఆఫ్ ఎల్‌జీబీటీక్యూఐఏ, ఏవే ఫార్వార్డ్ ఇన్ 21 సెంచరీ అనే అంశంపై రెండో జాతీయ స్థాయి కాన్ఫరెన్స్‌ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన క్వీర్ నిలయం ఫౌండర్ జయంత్ అక జోజో మాట్లాడుతూ జీవితంలో మీకు నచ్చినట్లు ఉండడంతో



పాటు మీకు నచ్చిన పనులను మాత్రమే చేయండని విద్యార్థులకు సూచించారు. మీకు నిచ్చిన పనిని ఆపే హక్కు ఎవరికీ లేదన్నారు. ఇతరుల కోసం బతకడం మొదలు పెడితే...నీకంటూ సొంత జీవితం అనేది లేకుండా పోతుందన్నారు. తాను 7-12ఏళ్ళ వయస్సు మధ్య కాలంలో ఎన్నో సార్లు లైంగిక వేధింపులను ఎదుర్కొన్నానని పేర్కొన్నారు. మీ జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యలను మార్పులను ఎదుర్కొనడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన క్వీర్ నిలయం వాలంటీర్, ట్రాన్స్ ఉమెన్ మధుశాలిని మాట్లాడుతూ పబ్లిక్ ట్రాన్స్‌పోర్టులలో ప్రయాణిస్తున్నప్పుడు మా పక్కన కూర్చోవడానికి సాధారణ ప్రజానీకం ఎవరూ ఇష్టపడరని బాధపడింది. హార్మోన్ల అసమతుల్యతతో ఉన్న మమ్మల్ని సాధారణ ప్రజలు మాదిరిగానే గుర్తించండని అభ్యర్థించారు. అబ్బాయిగా పుట్టిన నేను అమ్మాయిగా మారే క్రమంలో ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కోవాల్సి వచ్చిందని చెప్పారు. అనంతరం దేశ నలుమూలల నుంచి వచ్చిన విద్యార్థులు వారి రీసెర్చ్ పేపర్లను ప్రజెంట్ చేశారు. కార్యక్రమంలో క్వీర్ నిలయం వాలంటీర్, అసెక్సుయల్ అండ్ ట్రాన్స్ ఫెమినైన్ ఇండివిడ్యూయల్ హారిక లిల్లీ, క్వీర్ నిలయం వాలంటీర్ లెస్బియన్ ఉమెన్ పాట్రీసియా, విజ్ఞాన్స్ యూనివర్సిటీ వీసి ప్రొఫెసర్ పి.నాగభూషణ్, లా డిపార్టుమెంట్ డైరెక్టర్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్మశానవాటికను పరిశీలించిన సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ

పొన్నూరు, మార్చి 25,ప్రభాతవార్త: ముస్లీం స్మశానవాటికను తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ శనివారం పరిశీలించారు. ఈ నెల 5వ తేదీన అంజుమన్ కమిటి ఆధ్వర్యంలో ముస్లీం స్మశానవాటికలో షాపుల నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఈ నిర్ణయాన్ని కొంత మంది ముస్లీంలు వ్యతిరేకిస్తూ కోర్టును ఆశ్రయించారు. కోర్టు స్టే ఇచ్చింది. పనులను ఆపేయాలని ఆదేశించింది. అఫిడవిట్ దాఖలు చేయాలని అధికారులను ఆదేశించింది. దీంతో తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ వాస్తవ పరిస్థితులను పరిశీలించేందుకు



పొన్నూరు వచ్చారు. స్మశానవాటికలో నిర్మాణం చేయబోతున్న స్థలాన్ని పరిశీలించారు. అసలు ఈ స్థలం గ్రామ కంఠమా..? సర్వే నెంబరు ఎంత...? ఎన్ని సెంట్లు తదితర వివరాలను స్థానిక తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్‌ను అడిగి తెలుసుకొన్నారు. ఈ షాపుల నిర్మాణానికి మునిసిపల్ అధికారులు అనుమతి ఇచ్చారా..? ప్లాను ఉందా..? తదితర అంశాలను అడిగి తెలుసుకొన్నారు. స్మశానవాటికలో షాపుల నిర్మాణానికి మీ వద్ద ఉన్నటువంటి డాక్యుమెంట్లు ఏంటని అంజుమన్ కమిటి ఛైర్మన్ షేక్ మహమ్మద్‌ను ప్రశ్నించారు. షాపుల నిర్మాణం చేపట్టడానికి కారణాలను మైనార్టీ కమిషన్ సభ్యుడు షేక్ సైఫుల్లా సబ్‌కలెక్టర్‌కు వివరించారు. వాస్తవ పరిస్థితులను అధికారులు న్యాయస్థానానికి తెలియజేయనున్నట్లు తెలిసింది. సబ్ కలెక్టర్ వెంట మండల సర్వేయర్ అడపాల సత్యనారాయణ, మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ, విఆర్వోలు ఉన్నారు.

## నట కిరీటికి నేడు తెనాలిలో ఎన్టీఆర్ సినీ అవార్డు ప్రధానం

తెనాలి, మార్చి 25, ప్రభాత వార్త :

శకపురుషుడు శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ప్రతినెల సినీ రంగంలోని ప్రతిభా వంతులైన కళాకారులకు ఎన్టీఆర్ సినీ అవార్డును ప్రధానం చేస్తున్న నేపథ్యంలో ఈనెల 26వ తేది సాయంత్రం ఎన్‌విఆర్ కన్వెన్షన్ నందు నటకిరీటి డాక్టర్ రాజేంద్రప్రసాద్‌కు ఎన్టీఆర్ సినీ అవార్డును ప్రధానం చేయనున్నట్లు నిర్వాహక కమిటీ సభ్యులు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్ పేర్కొన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అవార్డు ప్రధానోత్సవ సభ వివరాలను వెల్లడించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వడ్డేశోభనాద్రీశ్వరరావు విచ్చేయనున్నారని వీరితో పాటుగా సినీ రంగ ప్రముఖులు, ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో మాదల కోటేశ్వరరావు, సోమవరపు నాగేశ్వరరావు, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, ఈదర పూర్ణచంద్, కుదరవల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## జగనన్న కాలనీలో గృహనిర్మాణాలు వేగవంతం చేయాలి

బాపట్ల.మార్చి25,ప్రభాతవార్త :

బాపట్ల మున్సిపాలిటిలోని జగనన్న కాలనీలో గృహనిర్మాణాలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజకృష్ణన్ అధికారులను అదేశించారు.

పట్టణంలోని ప్యాడిసన్‌పేట జగనన్న కాలనీలో జరుగుతున్న గృహ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ శనివారం తనిఖీ చేసారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్



విజయకృష్ణన్ మాట్లాడుతూ బాపట్ల మున్సిపాలిటిలోని ప్యాడిసన్‌పేట జగనన్న కాలనీ1740 గృహాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం 1409 గృహి నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఇప్పటి వరకు ప్రారంబించని గృహ నిర్మాణ లబ్ధిదారులకు రూ.2,90లక్షల రూపాయలతో మోడల్ హౌస్ నిర్మించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. గృహనిర్మాణాలకు అవసరమైన బ్యాంకు రుణాలను ఇప్పించాలన్నారు. ప్యాడిసన్‌పేట జగనన్న కాలనీలో అంతర్గత రోడ్డు నిర్మించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. గృహాలు నిర్మించుకో వడానికి ఉత్సాహం చూపని లబ్ధిదారుల ఇంటి పట్టాలను రద్దు చేయాలని అధికారులను అదేశించారు. ఇమ మ్రడిశెట్టి వారిపాలెం ,ఇస్లాంపేటకు చెందిన వార్డు వాలంటీర్లు గృహ నిర్మాణాలకు సహకరించడం లేదని వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయానలి మున్సిపల్ కమీషనర్ ను కలెక్టర్ అదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డివో రవీంద్ర,మున్సిపల్ కమీషనర్ బానుప్రతాప్,తహశీల్దార్ కవిత,ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాసరావు, సచివాలయసిబ్బ ంది,తదితరులు పాల్గొన్నారు.

## గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న అంతరాష్ట్ర ముఠా అరెస్టు

### రూ.8లక్షల విలువైన 180 కేజిల గంజాయి స్వాదీనం-గంజాయి సరఫరా చేస్తున్న లారీ స్వాదీనం

బాపట్లరూరల్,మార్చి25,ప్రభాతవార్త :

గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న అంతరా ష్ట్ర ముఠాను అరెస్టు చేసి వారి వద్ద నుంచి సుమారు రూ.8లక్షల విలువైన గంజాయిని,గంజాయి రవాణాచేస్తున్న లారీని స్వాదీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.స్థానిక జిల్లా పోలీస్ క్యాంపు కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 24వ తేది



మధ్యాహ్నం 3 గంటల సమయంలో బొల్లాపల్లి టోల్‌ప్లాజా వద్ద వాహనాల తనీఖీ చేస్తుండగా ఎపి16టివై 5976 నెంబర్ గల అశోక్ లే ల్యాండ్ లారీలో వస్తున్న ముద్దాయిలుపోలీసు తనీఖీలు చేయడం గమనించి లారి అపుకుని దిగి పారిపోవడానికి ప్రయత్నించారన్నారు.ముందస్తు సమాచారంతో మార్టూరు పట్టణ సిఐ ఫిరోజ్,మార్టూరు ఎస్ఐ కె.కమలాకర్ సిబ్బ ందితోకలిసి చాకచక్యంగా ముద్దాయిలను పట్టుకుని మార్టూరు తహశీల్దార్ బి.వెంకటరెడ్డి సమక్షంలో పూర్తిగా విచారించి ముద్దాయిలను అదుపులోకి తీసుకున్నారన్నారు. ముద్దాయిలు తరలిస్తున్న 6 తెల్లని ప్లాస్టిక్ గోతాలలో గల రూ.8లక్షల విలువ గల్గిన 180 కేజిల గంజాయి ,అక్రమంగా రవాణాకు ఉపయోగించిన ఎపి 16టివై5976 నెంబర్ గల ఆశోక్ లే ల్యాండ్ లారీని స్వాదీనం చేసుకో వడం జరిగిందన్నారు. దీంతో పాటుగా ముద్దాయిలు కాకాటి లోసరాజు,పితాని నాగ అప్పారావులను అరెస్టు చేశారన్నారు. బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సూచనల మేరకు బాపట్ల డిఎస్పీ ఎ.శ్రీనివాసరావు పర్యవేక్షణలో ముద్దాయిలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి పెద్ద మొత్తంలో గంజాయిని స్వాదీనం చేసుకుని ప్రతిభ కనపర్చిన మార్టూరు సిఐ ఫిరోజ్,ఎస్ఐ కె.కమలాకర్,సిబ్బ ంది షేక్ సైదా,షేక్ మహాబూబ్ భాషా,సుబ్బారావు,కోటేశ్వరరావు,జి.ప్రసాద్,డి.రాజేష్,జెపిగురువయ్య,బాపట్ల డిఎస్పీ శ్రీనివాసరావులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలను అందించారు.

## ప్రతి ఇంటికి తెలుగుదేశం పార్టీని చేరువ చేయడమే లక్ష్యం

పిట్టలవానిపాలెం,మార్చి25,ప్రభాతవార్త :



రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గాని ్న అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తాను పనిచేస్తున్నానని, నియోజకవర ్గంలో ప్రతి ఇంటికి తెలుగుదేశం పార్టీని చేరువ చేయడమే లక్ష్యంగా మీ మాట మా బాట కార్యక్రమాన్ని ప్రారంబించినట్లు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ వేగేశన నరే ంద్రవర్మ తెలిపారు.పిట్టలవానిపాలెం మండలంలోని కొత్తపాలెం గ్రామంలో మీ మాట నా బాట కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,ద్విచక్రవాహన ర్యాలీ స్వాగతం పలికారు.ఈసందర్భంగా వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ ఉమ్మడి అంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అగ్రభాగాన నిలిపిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు విజన్,పరిపాలనదిశగా ప్రతి ఒక్కరికి చేరువ చేయడమే ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టిడిపి అధికారంలోకి రావాల్సిన అవశ్యకత గురించి ప్రజలకు వివరిస్తున్నానన్నారు. తన మీద నమ్మకంతో ఒక్కసారి అవకాశం ఇచ్చి అశీర్వదిస్తే కలిసి బాపట్లను అభివృద్ధి చేసుకుందామన్నారు. అవినితీ లేని పారదర్శక పాలన అందిస్తామన్నారు. బాపట్ల నియోజకవర్గంలో గత 8 సంవత్సరాలుగా రాజకీయాలకు అతీతంగా వేగేశన ఫౌండేషన్ ద్వారా ఎన్నొ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించటం జరిగిందన్నారు. మంచినీటి ఎద్దడి ఎక్కువగా ఉన్న తీర ప్రాంత వాసుల కష్టాలను తెలుసుకుని మంచి నీటి ప్లాంటును ఏర్పాటుచేసి వారందరి చౌక దరకే నేరుగా ఇంటికి మంచినీటిని సరఫరా చేస్తున్నామన్నారు. అనంతరం కొత్తపాలెంలో ఇంటింటి తిరిగి మహిళలకు చీర,సంచి,కరపత్రాలనుఅందించి తెలుగుదేశం పార్టీని తనను అశీర్వదించాలని ఆయన కోరారు.అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి మిఠాయినలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఉత్తమ ప్రదర్శనగా కళల కాణాచి వారి అంధస్వరం

తెనాలి, మార్చి 25, ప్రభాత వార్త : ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని కోనసీమ జిల్లా రావులపాలెంలో ఈనెల 22నుంచి వరుసగా మూడు రోజులు నిర్వహించిన సిఆర్‌సి కళాపరిషత్ వారి 23వ జాతీయ సాంఘీక నాటిక పోటీల్లో తెనాలికి చెందిన కళల కాణాచి సంస్థ ప్రదర్శించిన అంధస్వరం నాటిక జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రదర్శనగా ప్రథమ బహుమతిని కైవసం చేసుకోవడం పట్ల తెనాలి రంగస్థల కళాకారులు సాహితీ



వేత్తలు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. కళల కాణాచి సంస్థ వ్యవస్థాపకులు ప్రముఖ సినీ మాటల రచయిత డాక్టర్ సాయిమాధవ్ బుర్రా నిర్వహణలో ప్రదర్శించిన అంధస్వరం నాటికకు ప్రథమ బహుమతి పారితోషకంగా రూ.3లక్షలు గెలుచుకుంది. ఉత్తమ ప్రదర్శనతో పాటుగా ఉత్తమ దర్శకత్వం, ఉత్తమ రచనా విభాగంలో కూడా మరో రెండు బహుమతులు లభించాయి. డాక్టర్ ఎం.ఎస్.చౌదరి రచనా దర్శకత్వం వహించారు. దేశ చరిత్రలోనే మునుపెన్నండు కనీవిని ఎరగని విధంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రదర్శించిన నాటికకు రూ.3లక్షలు బహుమతి రావడం విశేషమని డాక్టర్ సాయిమాధవ్ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. శుక్రవారం రాత్రి రావులపాలెంలో జరిగిన ఈ కార్యక్రమంలో సినీ నటుడు తనికెళ్ళ భరణి, శుభలేక సుధాకర్, సినీ రంగ ప్రముఖ సమక్షంలో సాయిమాధవ్ బృందం జ్ఞాపికను ప్రదర్శనా పారితోషకాన్ని అందుకున్నారు. నాటిక ఇతి వృత్తం మృగం నుండి మనిషి మానవరూపం దాల్చడానికి కొన్ని లక్షల సంవత్సరాలు పడితే మానవ రూపం దాల్చిన మనిషి మృగంగా మారడానికి ఒక్క క్షణం సరిపోతుందని సృష్టిస్థితి లయలు నిక్షిప్తతమైన పవిత్ర దేవాలయం స్త్రీ, ఆ దేవాలయానికి మృగాలకి మధ్య జరిగే సంఘర్షణే అంధస్వరం నాటిక ఇతి వృత్తం.

## నేటి సమాజంలో విద్యకు ఎంతో ప్రాముఖ్యత ఉంది

కొల్లూరు, మార్చి 25, ప్రభాతవార్త: నేటి సమాజంలో విద్యకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, అటువంటి విద్యపట్ల ప్రతి ఒక్క విద్యార్థి కృషి పట్టుదలతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని గ్రేస్ ఫౌండేషన్ అధినేత కైతేపల్లి షాలెంరాజు అన్నారు. వేమూరు నియోజకవర్గ పరిధిలో శనివారం పలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా మెటీరియల్‌ను ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా పెసర్లంక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి



చదువుపట్ల అంకితభావంతో ఇష్టపడి చదివిననాడు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని తెలిపారు. నా చిన్ననాటి వయసులో పదవ తరగతిలో ఇంగ్లీషు బోధన ఉండేదికాదని, నేటి ప్రభుత్వాలు ఇంగ్లీషును ప్రతి పాఠశాలలో ప్రవేశపెట్టి ప్రతి విద్యార్థికి అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఉన్నత చదువులకు ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే ఆంగ్లం తప్పనిసరి అని అటువంటి బాషను నేర్చి ప్రావీణ్యత సాధించాలన్నారు. పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్, ఎరేజర్, షార్పనర్, తదితర సామాగ్రిని షాలెం రాజు అందించారు. అనంతరం షాలెంరాజును పెసర్లంక ఉన్నతపాఠశాల హెచ్ఎం , ఉపాధ్యాయులు దుశ్శాలువాతో సన్మానించారు. అనంతరం మండలంలోని వెల్లటూరు, వేమూరు మండలంలోని వరాహపురం జడ్‌పి ఉన్నతపాఠశాలల్లోని విద్యార్థులకు పరీక్షా మెటీరియల్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు కె నిరీక్షణరావు(వెల్లటూరు), షేక్‌మహబూబ్ బాషా(పెసర్లంక), కనాపాల రమేష్(వరాహపురం), వెల్లటూరు విద్యాకమిటీ ఛైర్మన్ చెన్ను సాంబశివరావు, గ్రేస్ ఫౌండేషన్ సభ్యులుయన్నం సురేష్,క్రాప నాని, ఎలమాటి దాసు, వంపుగాని గురవయ్య, కంభం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు, పాముకాటు మృతుల కుటుంబాలకు సహాయం

అమృతలూరు, మార్చి 25, ప్రభాతవార్త: మండల పరిధిలోని గ్రామాల్లో దశాబ్దకాలంగా అగ్నిప్రమాద బాధితులకు, పాముకాటుతో మృతిచెందిన కుటుంబాలకు సహాయం అందిస్తున్నామని మాజీ ఎంపిపి మైనేని రత్నప్రసాద్ తెలిపారు. ఎన్‌టిఆర్ శత జయంతి సందర్భంగా ఎన్టీఆర్ సేవాసమితి దా ్వరా 100 సేవా కార్యక్రమాలలో భాగంగా మండల కేంద్రమైన అమృతలూరు శ్రీకాళికృష్ణ మందిరంలో జరిగిన కార్యక్రమంలో గోవాడ గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు తోలు జవహర్లాల్ జ్ఞాపకార్థం బాధితులకు సహాయం అందజేశారు. అమృతలూరుకు చెందిన అంకమ్మ



పాముకాటుతో గతంలో మృతిచెందగా ఆమె కుమార్తె కొమరగిరి పోలమ్మకు రూ.6వేల నగదును, ఉప్పల షణ్ముఖరావు, గోవాడ గ్రామంలో కొద్దిరోజుల క్రితం జరిగిన అగ్నిప్రమాదంలో నష్టపోయిన బాధితులు కచరం బాపూజీ, నాయుడుమణిమ్మలకు బియ్యం, వంట సామాగ్రి, సరుకులు , దుస్తులను పాలకేంద్రం అధ్యక్షుడు కైతేపల్లి రాంబాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కూచిపూడి సతీష్‌కుమార్, ఇంటూరి విజయభాస్కర్, లాం హరినాథ్‌బాబు, గ్రామస్థులు అత్తోట రమేష్, చేకూరి నరేంద్ర, నన్నపనేని అనిల్, చేకూరి శ్రీనివాసరావు, చేకూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక స్పృహ,బాధ్యత,భద్రతా విభాగంలో జర్నలిస్ట్ "రత్నం" ఎంపిక

### -జర్నలిస్టు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఉగాది పురస్కారాలు

మంగళగిరి, మార్చి 25, ప్రభాతవార్త : దేశంలో ప్రజాసా ్వమ్యం ఫరీడవిల్లాలి,సమ సమాజ స్థాపన కోసం జర్నలిస్టులు పాటుపడాలంటే ముందుగా ఏ జర్నలిస్టు కైనా సామాజిక స్పృహ,సామాజిక బాధ్యత,సామాజిక భద్రత అనే లక్షణం తప్పనిసరి అని మంగళగిరికి చెందిన సీనియర్ జర్నలిస్టు ఈపూరి రాజారత్నం అంటున్నారు.తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేయనున్న ఉత్తమ జర్నలిస్టుల ఉగాది పురస్కారానికి ఈపూరి రాజారత్నం ఎంపికయ్యారు.ఉత్తమ జర్నలిస్టు ఉగాది పురసా ్కరం సామాజిక స్పృ ్పహ,సామాజిక బాధ్యత,భద్రత విభాగంలో ఆయన్ను ఎంపికచేయడం జరిగింది.అయితే నేటి జర్నలిజం పరిస్థితులను గమనిస్తే దారుణమైన పరిస్థితులు ఉన్నాయని ఆయన అన్నారు.నూతన జర్నలిస్టులు ప్రధానంగా సామాజిక స్పృహ,బాధ్యత,భద్రత వంటి విషయాలతో పాటు జర్నలిజంలో కొత్తగా వచ్చిన వారికి కొన్ని సూచనలు



చేయడం వాటిని వాట్సాప్ ద్వారా రెండు తెలుగు రాష్ట్రాలకు విస్తరింపచేయడం అనేది ఒక సంస్థగా నడుపుతున్న సీనియర్ జర్నలిస్టు రాజారత్నం సేవలు ఎంతో అభినందనీయం అంటూ పలువురు ప్రశంసిస్తున్నారు.ఒక వినూత్న ప్రయోగం ద్వారా ప్రతి వ్యక్తి జేబులో ఓ పుస్తక భాండాగారాన్ని ఏర్పాటుచేసి వారికి అవసరమైన న్యూస్ పేపర్ ్స,మ్యాగజైన్ ్స,చందమామ కథలపుస్తకాలు,విద్య ఉద్యోగ సమాచారం,విద్యార్థులకు పోటీ పరీక్షల స్టడీ మెటీరియల్,నవల్స్ వంటివి ఎన్నో పిడిఎఫ్ కాపీలు షేర్ చేస్తూ సరికొత్తగా సామాజిక బాధ్యతను నిర్వహిస్తున్నారు.ఈ విషయంలో ఎంతోమందికి మొబైల్ లైబ్రరీ అనే వాట్సాప్ గ్రూప్ ద్వారా సేవలు అందించడం జరుగుతుంది.గతంలో అగ్రికల్చర్ జర్నలిజంలో ప్రతే ్యకతను చాటుకొని 2017లో రైతు నేస్తం ఫౌండేషన్ ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల పరిధిలో అగ్రిజర్నలిజంలో నాటి ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగింది.కొద్దికాలం క్రితం తీవ్ర అనారోగ్యంతో జర్నలిజం నుండి తప్పుకున ్నప్పటికీ నేను ఈ సమాజానికి ఏమి చేయగలను అని తాను చేస్తున్న అలుపెరగని పోరాటంలో ఎంతోమంది జర్నలిస్టులకు సమాజంలో పలువురికి ఉపయోగపడుతూ మరికొందరికి సలహాదారులుగా తన సేవలు అందిస్తున్నారు.18సంవత్సరాల జర్నలిజం అనుభవంతో గతంలో తాను జర్నలిస్టుగా ఓ ప్రత్యేక గుర్తింపును కలిగి ఇప్పుడు తాను చేయగలిగినటువంటి సేవలు సమాజానికి ఉపయోగపడుతున్నాయని గ్రహించి తెలుగు జర్నలిస్టుల సంఘం తనను ప్రత్యేకంగా గుర్తించి సామాజిక స్పృహ,బాధ్యత,భద్రత విభాగంలో ఉగాది పురస్కారాన్ని ఇచ్చేందుకు పేరు ప్రకటించడం చాలా ఆనందంగా ఉందని తమ జీవితాలకు చివరికి మిగిలేది అనారోగ్యం అయితే...కాస్త...ఆనందం మిగిల్చేది ఇటువంటి అవార్డులు,పురస్కారాలు అని ఆయన అన్నారు.తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం రెండు తెలుగు రాష్ట్రాల జర్నలిస్టులకు 23విభాగాల్లో ఉగాది పురస్కారాలు ఇవ్వడం అనేది చాలా అభినందనీయమన్నారు.

## పాతూరులో సైబర్ నేరాలపైన ఎన్ఎస్ఎస్ అవగాహన కార్యక్రమం

తాడేపల్లి, మార్చి 25, ప్రభాతవార్త : కెఎల్ డిమ్డ్ టుబి విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్)ఆధ్వర్యంలో దత్తత గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు ప్రారంభించినట్లు వర్సిటీ విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ చప్పిడి హనుమంతరావు తెలిపారు.శనివారం ప్రాతూరు గ్రామంలో ఎన్ఎస్ఎస్ యూనిట్9 ఆద్వర్యంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రాతూరు గ్రామంలో వ్యవసాయ విభాగం వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్ళి సైబర్ నేరాలపైన అవగాహన కలి ్పంచారు. మోసం చేసేవారు మీ ఏటిఎం కార్డు బ్లాక్



అయిందని,సీమ్ కార్డు బ్లాక్ అయిందని లాటరీ వచ్చిందని బ్యాంకు ఖాతా ఈకేవైసీ చేయడం కోసం ఓటిపి చెప్పాలంటూ ఫోన్‌చేసి అగంతకులు అడిగే ప్రశ్నలకు అసలు సమాధానాలు చెప్పవద్దంటూ హెచ్చరించారు.ఈ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న వాలంటీర్లను విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధివర్మ,ప్రో వైస్ చాన్సలర్ డాక్టర్ ఎన్.వెంకట్రామ్,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు,వ్యవసాయ విభాగాధిపతి సింథిల్ మురుగన్,డైరెక్టర్ పి.రత్నప్రసాద్,సాక్ డైరెక్టర్ పి.సాయివిజయ్,అసోసియేట్ డీన్ డాక్టర్ కె.రూత్ రమ్య,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ పి.శ్రీకాంత్‌రెడ్డి,సమన్వయకర్తలు పి.సురేష్,జి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## క్షయరోగులకు పౌష్టికాహారం చాలా ముఖ్యం



బాపట్ల.మార్చి25,ప్రభాతవార్త : క్షయరోగులకు పౌష్టికాహారం చాలా ముఖ్యమని బాపట్ల పట్టణం ప్రాదమికి అరోగ్యకేంద్రం వైద్యురాలు వి.లక్ష్మి అన్నారు. పట్టణంలోని రైలుపేట ప్రాదమిక ఆరోగ్యకేంద్రం లో రోగులకు శనివారం పౌష్టికాహార పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యురాలు వి.లక్ష్మి మాట్లాడుతూ క్షయరోగులకు పౌష్టికాహారాన్ని అందించేందుకు దాతలు ముందుకు రావాలన్నారు.ఈ కార్యక్రమంలో టిబి సూపర్‌వైజర్ మేరీ,టిబి హెచ్‌వి దనుంజయరావు,వైద్యశాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన ప్రిన్సిపుల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్



**కారంపూడి, మార్చి 25 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కారంపూడిలోని మోడల్ స్కూల్‌లో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని స్కూల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపుల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ శనివారం పరిశీలించారు. పరీక్షలు ఏ విధంగా జరుగుతున్నాయని ఎగ్జామినేషన్ చీఫ్ గంగానాయక్‌ను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు వసతులు కల్పించాలని ఆదేశించారు. ఆయన వెంట ఆర్జేడీ వీఎస్ సుబ్బారావు, డీఈవో సామ్యూల్ ఉన్నారు.

## కమ్యూనిటీ స్థలం విషయంలో వివాదం



**కారంపూడి, మార్చి 25 ప్రభాతవార్త:** కారంపూడిలో ఎస్సీ మాదిగల కమ్యూనిటీల కోసం కేటాయించిన కమ్యూనిటీ స్థలం విషయంలో శనివారం వివాదం చోటుచేసుకుంది. దాచేపల్లి రహదారిలో ఎస్సీ మాదిగ కమ్యూనిటీ హాలుకు స్థలం కేటాయించారు. గత నెలలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి భూమిపూజ చేశారు. స్థలం తమదంటూ కారంపూడికి చెందిన ఖిల్లా ఖాసీ, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు అంతరగడ్డ ఏసోబు, పున్నయ్య, సుదర్శనల మధ్య వివాదం జరిగింది. స్థలాన్ని పరిశీలించి న్యాయం చేయాలని ఎస్సీ మాదిగ కమ్యూనిటీ సభ్యులు కోరుతున్నారు.

## ఎమ్మెల్సీ రాజశేఖర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వైసీపీ నేతలు



**కారంపూడి, మార్చి 25 ప్రభాతవార్త:** వైసీపీ నూతన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్‌ను మండల వైసీపీ నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. దుశ్శాలువలతో పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పంగులూరి వెంకటనరసయ్య, సచివాలయాల కన్వీనర్ అల్లు వెంకటేశ్వరరెడ్డి, వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొమెర పిచ్చయ్య, చిరుమామిళ్ల బుచ్చయ్య చౌదరి, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీపై అనర్హత వేటు దుర్మార్గం

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి రామచంద్రారెడ్డి



**మాచర్ల, మార్చి 25 ప్రభాతవార్త:** రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడం దుర్మార్గమని కాంగ్రెస్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. త్యాగాలకు గాంధీ కుటుంబం కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిందన్నారు. అదానీ అప్పులను ప్రశ్నించినందుకు కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపునకు దిగుతుందన్నారు. అదానీ అప్పులపై ప్రశ్నిస్తుంటే సూరత్ కోర్టులోని పరువునష్టం కేసును వేగంగా విచారించి నెల రోజుల్లోనే తీర్పునిచ్చారన్నారు. తీర్పులోని షరతులను పరిగణలోకి తీసుకోకుండా మోదీ ప్రభుత్వం హడావుడిగా రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేసిందన్నారు. ఈ సమావేశంలో జీవీ సత్యనారాయణ, దొడ్డా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆసరాతో ఆర్థికంగా అబివృద్ధి చెందాలి

### మున్సిపల్ చైర్మన్ రఘురామిరెడ్డి



**మాచర్ల, మార్చి 25 ప్రభాతవార్త:** ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్‌ఆర్ ఆసరా పథకంను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అబివృద్ధి చెందాలని మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి శనివారం ఏలూరు జిల్లా దెందలూరులో వైఎస్‌ఆర్ పథకం కింద నిధులను బ్యాంకు ఖాతాలకు జమ చేస్తున్న కార్యక్రమాన్ని మున్సిపల్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తిలకించారు. వారు మాట్లాడుతూ పట్టణంలో 677 స్వయం సహాయక సంఘాలకు చెందిన 6520 మంది లబ్ధిదారులకు బ్యాంకు ఖాతాల్లో నేరుగా రూ. 7.80 కోట్లు జమ అవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణబాబు, మెప్మా సిబ్బంది సుబ్బారావు, అంజలి తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని కంభంపాడు రైతు భరోసా కేంద్రంలో ఎంపీడీవో కోటేశ్వరరావు ఆధ్వర్యాన వీడియో కాన్ఫరెన్స్‌ను తిలకించారు. మండల పరిధిలో వైఎస్‌ఆర్ ఆసరా కింద 945 గ్రూపులకు రూ. 7.99 కోట్లు నిధులు జమ అవుతున్నట్లు ఎంపీడీవో కోటేశ్వరరావు చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యశోదమ్మ, వీఆర్వో రవికుమార్, పంచాయతీ కార్యదర్శి బిట్టు వెంకటేశ్వర్లు, ఆరికట్ల చంద్రశేఖరరెడ్డి పాల్గొన్నారు.

## మల్లయ్య స్వామికి మంచి రోజులు

### ఆలయ అభివృద్ధికి నిధులు, అటవీ అనుమతులకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు



**మాచవరం, మార్చి 25 ప్రభాతవార్త:** మండలంలోని మోర్జంపాడులో కొలువై ఉన్న శ్రీభ్రమరాంబ సమేత బుగ్గమల్లేశ్వరస్వామికి మంచి రోజులు వచ్చాయి. సుమారు 700 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన ఈ ఆలయం వసతుల లేమితో ఇబ్బందులు పడుతోంది. ఇక్కడకు వచ్చే భక్తులు సరైన సదుపాయాలు లేక అల్లాడిపోతున్నారు. ఈ ఆలయానికి వెళ్లేందుకు సరైన రోడ్డు సదుపాయం కూడా లేదు. ఎంతో ప్రాశస్త్యం కలిగిన ఈ ఆలయంలో అడుగడుగునా ఆధ్యాత్మిక తొణికిసలాడుతోంది. ఇంతటి మహిమాన్విత ఆలయం ఆదరణ కోల్పోతుండడంతో అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ కార్యదర్శి, రాష్ట్ర పంచాయతీ పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు గత నెల 21వ తేదీన ఢిల్లీలోని కేంద్ర అటవీ శాఖా మంత్రి భూపేంద్ర యాదవ్‌ను కలిసి ఆలయ విశిష్టతను తెలిపారు. ఇందుకు సంబంధించి ఆలయ అభివృద్ధికి నిధులు, అటవీ అనుమతులకు చర్యలు తీసుకోవాలని శనివారం కేంద్ర ప్రభుత్వ పర్యావరణ అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ జనరల్ డాక్టర్ ధీరజ్ మిట్టల్.. రాష్ట్ర ప్రభుత్వ అటవీ, పర్యావరణ శాఖ ప్రత్యేక కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు. దీనిపై సర్వత్రా హర్షం వ్యక్త మవుతోంది.

## బయల్పడిన పురాతన విగ్రహాలు

**దుర్గి, మార్చి25, ప్రభాతవార్త :** దుర్గి శివాలయంలో పురాతన విగ్రహాలు బయల్పడ్డాయి. శివాలయం పునరుద్ధరణలో భాగంగా త్రవ్వకాలు చేస్తుండగా ఐదు పురాతన విగ్రహాలు బయల్పడ్డాయి. ఈ విగ్రహాలు 13వ శతాబ్దం నాటికి చెందిన కాకతీయుల కాలం నాటివని ప్రముఖ చరిత్రకారుడు ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సిఈఓ డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి గుర్తించారు. శిల్పాలు అద్భుత కళానైపుణ్యంతో చెక్కిన మహిషాసురమర్ధిని, చతుర్ముఖ బ్రహ్మ, చెన్నకేశవ, చాముండి, సరస్వతి శిల్పాలు బయల్పడ్డాయి. ఈ విషయాన్ని దుర్గి నాగార్జున శిల్పకళాకేంద్రం నిర్వాహకులు చెన్నుపాటి శ్రీనివాసాచారి ప్రముఖ చరిత్రకారుడు శివనాగిరెడ్డికి తెలపటంతో వాటిని ఆయన పరిశీలించి కాకతీయ కాలం నాటివిగా ఆయన గుర్తించారు. ఆ దేవాలయంలో ఉన్న గణపతిదేవుని శాసనం వలన దుర్గి కాకతీయుల కాలంలో ఒక ప్రముఖ పాలానాకేంద్రంగా ఉండేదని ఈ శిల్పాలు కాకతీయ గణపతిదేవుని కాలానివిగా గుర్తించారు. చరిత్రకు ప్రాధాన్యత గల ఈ శిల్పాలను పునరుద్ధరిస్తున్న శివాలయంలోనే ప్రతిష్టించి చారిత్రక వివరాలతో, నామా పలకాలతో మ్యూజియంగా ప్రదర్శించవచ్చని తద్వారా వీటిని భద్రపరిచి భావితరాలకు అందించాలని శివనాగిరెడ్డి సూచించారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## వర్షానికి నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం

### : ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి



**నరసరావుపేట, మార్చి 25 ప్రభాతవార్త :** అకాల వర్షాలకు పంటలు దెబ్బతిన్న ప్రతి రైతును ఆదుకుంటామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. శనివారం మండలంలోని యక్కలవారిపాలెం, గురవాయపాలెం, కాకాని తదితర గ్రామాలలో దెబ్బతిన్న అరటి, మిర్చి, మొక్కజొన్న పంటలను ఎమ్మెల్యే గోపిరెడ్డి, ఉద్యానవనశాఖ, వ్యవసాయశాఖ, జెడ్పీటీసీ, ఎంపిపి తదితర ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రొంపిచర్ల మండలంలో 1200 ఎకరాలు, నరసరావుపేట మండలంలో 300 ఎకరాల వరకు పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు. అరటి తోటల్లో ఎకరాకు రైతులు రూ.1.50 లక్షలకు పైగా నష్టం జరిగిందన్నారు. మరో 10-15 రోజుల్లో చేతికి వస్తుందనుకున్న మొక్కజొన్న, అరటి, నిమ్మ, మిర్చి వంటివి దెబ్బతిన్నాయన్నారు. ఈ నెల 30వతేదీ వరకు పంట నష్ట వివరాలను ప్రభుత్వానికి అధికారుల ద్వారా ప్రతి రైతు తెలియజేయాలన్నారు. అరటి రైతులకు హెక్టారుకు రూ.25 వేల వరకు ప్రభుత్వం పంట నష్టం అందిస్తుందన్నారు. అదే విధంగా మిర్చి, మొక్కజొన్న రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు బెన్ని, మస్తానమ్మ, ఎంపిపి మూరబోయిన శ్రీనివాసరావు - సుబ్బాయమ్మ, జెడ్పీటీసీ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల 15వ వార్షికోత్సవ వేడుకలు



**నరసరావుపేట టౌన్, మార్చి 25 ప్రభాతవార్త :** ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల 15వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. కళాశాల ఛైర్మన్ షేక్.మీరావలి, కళాశాల కార్యదర్శి షేక్.కరీమ్, డైరెక్టర్ షేక్.మస్తాన ్షరీఫ్, జెఎన్‌టియు వైస్ ఛాన్స్‌లర్ డాక్టర్ జి.వి.ఆర్. ప్రసాద రాజు, తహశీల్దార్ ఆర్.వి. రమణా నాయక్, ఫోటోగ్రఫీ డైరెక్టర్ రవీంద్రనాథ్, లియో గ్లోబల్ ఓవర్‌సిస్ మేనేజింగ్ డైరెక్టర్ ఎల్.వి. ఆంజనేయులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2022-2023 విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు బెస్ట్ స్టూడెంట్, బెస్ట్ టీచర్ అవార్డులను అందజేశారు. ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులను నాలుగు సంవత్సరాల కాలంలో ఉత్తమ ఇంజనీర్లుగా తీర్చి దిద్దుతామని తెలిపారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల ఉపాధి అవకాశాలే లక్ష్యంగా ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలియజేశారు. నాణ్యమైన ఇంజనీరింగ్ విద్యను అందించి గ్రామీణ యువతలో సైతం నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. కళాశాల స్థాపన నుండి ప్లేస్‌మెంట్‌లలో ముందంజలో అగ్రస్థానంలో కొనసాగుతున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి తమ విద్య ద్వారా దేశ ప్రగతికి ఉపయోగపడాలని సూచించారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోనే ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలకు ఎంతో మంచి పేరు ఉందని ఆహ్వానితులు తెలియజేశారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన ఆట పాటలు, నాటికలతో పాటు జబర్ధస్త్ కళాకారుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## జాతీయస్థాయి ఇన్‌స్పైర్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

**నరసరావుపేట, మార్చి 25 ప్రభాతవార్త :** జాతీయస్థాయి ఇన్‌స్పైర్ పోటీలకు ఉమ్మడి గుంటూరు జిల్లా నుండి 10 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వివరాలను జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ ఏఏ మధుకుమార్ తెలియజేశారు. రాష్ట్రంలోని 13 జిల్లాల నుండి 348 మంది విద్యార్థులు తమ ప్రాజెక్ట్‌లను రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారని తెలిపారు. ఈ నెల 14,15 తేదీలలో జిల్లాస్థాయి పోటీలు జరిగాయన్నారు. రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణా మండలి డైరెక్టర్ బి.ప్రతాప్‌రెడ్డి ఉత్తర్వుల మేరకు 23,24 తేదీలలో కాకినాడ ఆర్‌జేడీ చంద్రకళ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి పోటీలు జరిగాయన్నారు. గుంటూరు జిల్లాలో ఎంపికైన విద్యార్థులలో డి.శ్రీవల్లి, వై.ఎల్.దీపిక, ఎ.విజయ్‌కుమార్, కె.సుబ్బారావు, షేక్.అలీషా, తిరుపతమ్మ, అకీలా, స్వర్ణ తదితరులు ఉన్నట్లు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులను జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ ఏఏ మధుకుమార్, వి.ఎస్.సుబ్బారావు, శైలజా, శామ్యూల్, ప్రతాప్‌రెడ్డి, పివిజె రామారావు, శివనాగేశ్వరరావు తదితరులు అభినందించారు.

## డాక్టర్ అరవింద్‌బాబును అభినందించిన మాజీ సిఎం చంద్రబాబు



**నరసరావుపేట, మార్చి 25 ప్రభాతవార్త :** టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబును మాజీ సిఎం, టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అభినందించారు. వివరాలను డాక్టర్ అరవింద్‌బాబు శనివారం తెలియజేశారు. క్లస్టర్ యూనిట్ నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలతో చంద్రబాబునాయుడు సమావేశం నిర్వహించారు. ప్రత్యేకంగా అరవింద్‌బాబుతో చంద్రబాబునాయుడు మాట్లాడారు. పల్నాడు జిల్లాలో అధికారపార్టీ పై చేస్తున్న పోరాటం గొప్పదని చంద్రబాబు అన్నారు. కార్యకర్తల్లో ఎప్పటికప్పుడు మనోధైర్యాన్ని నింపి అధికారపార్టీ అవినీతి, అక్రమాలు, అరాచకాలను డాక్టర్ అరవింద్‌బాబు ఎండగడుతున్నారని పేర్కొన్నారు. దౌర్జన్యాలకు ఏ మాత్రం భయపడకుండా అరవింద్‌బాబు ముందుకు వెళ్తున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం అరవింద్‌బాబుకు ఎల్లప్పుడు అండగా నిలుస్తుందని తెలిపారు. ఎక్కడికక్కడ అక్రమాలపై పోరాటం చేయాలని చంద్రబాబు సూచించారని తెలిపారు. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. నరసరావుపేట నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి నిలపాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

## శ్రీదత్త వైద్యశాలలో అరుదైన శస్త్ర చికిత్స



**నరసరావుపేట, మార్చి 25 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలో గతంలో ఎన్నడూ చేయనటువంటి అరుదైన అత్యంత క్లిష్టతరమైన గుండె ఆపరేషన్‌ను హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్ విజయవంతంగా నిర్వహించారు. శస్త్ర చికిత్స వివరాలను శనివారం వైద్యశాలలో జరిగిన విలేకర్ల సమావేశంలో తెలియజేశారు. అడిగొప్పల నిదానంపాటి లక్ష్మీ అమ్మవారి దేవాలయంలో అర్చకులైన ఆర్.విజయ్‌కుమార్ ఇటీవల అస్వస్థతకు గురయ్యారు. ఆయనను పరీక్షించి గుండెకు రక్తం సరఫరా చేసే మూడు రక్తనాళాలు మూసుకుపోయి ప్రమాదంలో ఉన్నట్లు గుర్తించారు. బైపాస్ సర్జరీకి ఆయన అంగీకారం తెలపకపోవడంతో స్టంట్ అమర్చేందుకు సిద్ధమయ్యారు. 56 సంవత్సరాలు వయస్సు ఉన్న ఆయనకు విజయవంతంగా స్టంట్‌ను అమర్చారు. ఇతర దేశాలలో, మన దేశంలోని కొన్ని నగరాలకు మాత్రమే పరిమితమైన ఐవియుఎస్ స్కానర్ ఆధారిత ప్రక్రియ ద్వారా స్టంట్ అమరికను విజయవంతంగా చేశామని డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్ తెలియజేశారు. శస్త్ర చికిత్సలో డాక్టర్ వేణుగోపాలరావు, డాక్టర్ జ్ఞానేశ్వరి, కార్డియాలజీ వైద్య బృందం నాలుగు గంటల పాటు శ్రమించి విజయవంతంగా ఆపరేషన్ చేసినట్లు, ఆయన పూర్తిగా కొలుకొని ఆరోగ్యంగా ఉన్నట్లు డాక్టర్ కృష్ణకాంత్ తెలియజేశారు.

## వినుకొండ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశాం

### ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



**వినుకొండ, మార్చి25, ప్రభాతవార్త:** ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడం చంద్రబాబునాయుడుకు వెన్నతో పెట్టిన విద్య అని రాజకీయ లబ్ధి కోసం నీచ రాజకీయాలు చేయడం సిగ్గుమాలిన పని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు విమర్శించారు. శనివారం స్థానిక వైకాపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ మూడు ఎమె ్మల్సీలు గెలవగానే తెదేపా అధికారంలోకి వచ్చినట్లు చంద్రబాబు, లోకేష్‌లు పగటి కలలు కంటున్నారని అది సాధ్యం కాదన్నారు. 175 స్థానాల్లో సింగిల్‌గా పోటీ చేసే దమ్ము, ధైర్యం సీఎం జగన్మోహన్‌రెడ్డికి మాత్రమే ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన ప్రతి హామీని నూటికి నూరు శాతం అమలు చేసిన ఘనత వైకాపాదే అన్నారు. సీఎం సహాయ, సహకారాలతో వినుకొండ నియోజకవర్గాన్ని గతంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి చేశామన్నారు. అన్ని గ్రామాల్లో తాగునీరు అందించేందుకు రూ. 180 కోట్లు నిధులు మంజూరైనట్లు చెప్పారు. పట్టణంలో ముస్లిం మైనార్టీ పాఠశాల, షాదీఖానా నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్ఎస్‌పి భూముల్లో జెడ్పి పాఠశాల అదనపు గదుల నిర్మాణం, 100 పడకల ఆసుపత్రి, బొల్లాపల్లి మండలంలో తాగునీటి కోసం రూ. 12కోట్లతో చెరువు అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. త్వరలో హార్టికల్చర్, అగ్రికల్చర్ కాలేజిలు ఏర్పాటు కానున్నట్లు తెలిపారు. వినుకొండకు బైపాస్ రోడ్డు, వెల్లటూరు రోడ్డులో నాలుగు వరసల రోడ్డు నిర్మిస్తున్నట్లు చెప్పారు. సీఎం సహకారంతో 18 వేల ఎకరాల అగ్రహార భూములు సర్వే చేయడం జరిగిందన్నారు. అభివృద్ధిని ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే జీ.వీ గ్రామాల్లో ఫ్లెక్సీలు చింపడం, గొడవలు చేయడం దుర్మార్గం అన్నారు. కోర్టుల్లో కేసులు వేసి అభివృద్ధికి అడ్డుపడటం తప్ప జీ.వీ ప్రజలు చేసిందేమైనా ఉందా అని ప్రశ్నించారు. సమావేశంలో మార్కెట్‌యార్డు ఛైర్మన్ బత్తుల వెంకటేశ్వర్లుయాదవ్ (చిన్నబ్బాయి), ఈపూరు మండల కన్వీనర్ దేవరాజ్, నూజెండ్ల కన్వీనర్ నక్కా నాగిరెడ్డి, ఎంపిటిసి వెంకటేశ్వరరెడ్డి, జెడ్పి కో ఆప్షన్ సభ్యులు స్వేనోమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ లక్ష్మణరావుకు అభినందనలు



**వినుకొండ, మార్చి25, ప్రభాతవార్త:** డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో పని చేస్తున్న ఆరోగ్యమిత్రలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోరుతూ శాసనమండలి సమావేశంలో ప్రసంగించిన ఎమె ్మల్సీ లక్ష్మణరావుకు ఏపీ ఆరోగ్యమిత్ర గిరిజన కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉదో ్యగుల సమైఖ్య రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి మాచర్ల బుజ్జి, కాకాని అప్పారావులు ధన్యవాదాలు తెలిపారు. సీఎం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు తమ సమస్యలన్నింటిని త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.

## విద్యార్థుల పౌష్టికాహారంకు రూ. 5వేలు ఆర్థిక సాయం

**నూజెండ్ల, మార్చి25, ప్రభాతవార్త:** పదో తరగతి విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు బాగా రాసి మంచి భవిష్యత్‌కు పునాదులు వేసుకోవాలని మండలకేంద్రమైన నూజెండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు గంగినేని రాఘవ, కాజా రమేష్, ఏవీఆర్ కుమార్‌లు ఆకాంక్షించారు. విద్యార్థుల పౌష్టికాహారం నిమిత్తం నూజెండ్ల మోడల్ స్కూల్‌కు రూ. 5వేలు ఆర్థిక సాయం ప్రిన్సిపల్ కృష్ణకుమారికి అందజేశారు.

## ఘనంగా గీతమ్స్ స్కూల్ స్నాతకోత్సవ వేడుకలు




**వినుకొండ, మార్చి25, ప్రభాతవార్త:** గీతమ్స్ స్కూల్ స్నాతకోత్సవ వేడుకలు స్థానిక ఎన్నార్టీ రోడ్డులోని గంగినేని ఫంక్షన్‌హాలు నందు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఏ. తౌషిద్ హుస్సేన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్య, ఉపాధ్యాయ బృందం ఆయన్ను శాలువాతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు. విద్యార్థులను ఉద్దేశించి న్యాయమూర్తి మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని రంగాల్లో రాణించి తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. చిన్నతనం నుంచే సమాజంపై అవగాహన, నైతిక విలువలు అలవర్చుకోవాలన్నారు. అనంతరం ఈ ఏడాది పలు విభాగాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు మెమోంటోలు, షీల్డ్‌లు అందజేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి అలరించారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఎం. కోటిరెడ్డి, జెడ్పి కో ఆప్షన్ సభ్యులు స్వేనోమ్, స్కూల్ డైరెక్టర్లు రమేష్, సిహెచ్ నారాయణ, ప్రిన్సిపల్ అనూరెడ్డి, శుభా విక్టోరియా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


## వైసిపి ఎన్ని కుట్రలు చేసినా చివరకు ధర్మమే గెలిచింది

### ఎన్టీఆర్, చంద్రబాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన యరపతినేని



**దాచేపల్లి, మార్చి 25, ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్యే కోటాలో జరిగిన వైసిపి ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా చివరకు ధర్మమే గెలిచిందని గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. నారా యణపురంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు మాజీ ముఖ్యమ ంత్రి చంద్రబాబు నాయుడు చిత్ర పటాలకు ఆయన పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమె ్మల్సీ ఎన్నికల్లో పంచుమర్తి అనురాధ 23 ఓట్లతో విజయం సాధించారని, ఏ వైసిపి పార్టీ 23 సీట్లు తెలుగుదేశం పార్టీ గెలిచారని అవహేళన చేశారో అదే వైసిపి పార్టీకి 23వ తారీకు 2023న 23గురు ఎమ్మెల్యే ఓట్లతో రిటర్న గిఫ్ట్ ఇవ్వడం జరిగిందని ఇది దేవుడి స్క్రిప్ట్ అన్నారు. ఒక బిసి మహిళ పంచుమర్తి అనురాధని ఓడించాలని వైసిపి ప్రభుత్వం ఎన్నా కుత్రలు, కుతంత్రాలు చేసినా ధర్మమే గెలిచిందని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు అపర చాణిక్యుడుగా పంచుమర్తి అనురాధని గెలిపించడం జరిగిందన్నారు. బిసీలకు ఏ పదవులు ఇవ్వాలన్నా ఒక్క తెలుగుదేశం పార్టీనేనని, రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాబోతుందని ధీమా వ్యక్తం చేసారు. అనంతరం తెలుగుదేశం బిసి నేతలు ఎన్టీఆర్, చంద్రబాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి జై తెలుగుదేశం పార్టీ, జోహార్ నందమూరి తారక రామారావు, జై జై నారా చంద్రబాబు నాయుడు అని నినాదాలు చేసారు. ఈ కార్యాక్రమంలో మండల పార్టీ కన్వినర్ బెల్లంకొడ చంద్రశేఖర్, రాష్ట్ర నాయకులు గుంటుపల్లి నాగేశ్వరరావు, తంగెళ్ళ శ్రీనివాసరావు, ముశ్యం శ్రీనివాసరావు, అక్కినపల్లి బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 40 వసంతాలు పూర్తి చేసుకున్న విద్యుత్ కేంద్రం



**విజయపురిసౌత్, మార్చి 25 ప్రభాతవార్త :** విజయపురిసౌత్ కుడి కాలువ విద్యుత్ కేంద్రం మొదటి యూనిట్ ప్రారంభించి నేటికి 40 వసంతాలు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ఏపి జెన్‌కో మేనేజింగ్ డైరెక్టర్ బి.శ్రీధర్ మాట్లాడుతూ విద్యుత్ కేంద్రంలో బాధ్యతలు నిర్వహిస్తున్న సిబ్బందిని ఆయన అభినందించారు. భావితరాలకు స్ఫూర్తిదాయకంగా ఉంటూ సంస్థ ఎదుగుదలకు మరింతగా కృషి చేయాలన్నారు. అనంతరం సిబ్బందికి 40 వసంతాల జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌కె ప్రసాద్, శ్రీశైలం సిఈ సుధీర్‌బాబు, ఎస్ఈ శీనయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

**వేతనాలు పెంచాలి...** విద్యుత్ కేంద్రంలో పని చేస్తున్న తమకు వేతనాలు పెంచాలని కోరుతూ ఎలక్ట్రిసిటీ యూనియన్ నాయకులు ఏపి జెన్‌కో ఎం.డి. శ్రీధర్‌కు వినతిపత్రం అందజేశారు. ఒప్పంద ఉద్యోగులు, కార్మికులు కలిసి ఇక్కడ పని చేస్తున్నామన్నారు. 409 జీవో ప్రకారం తమకు వేతనాలు పెంచాలని ఆయనను కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.సాంబశివరావు, బి.సూరజ్ చంద్ర, రామకృష్ణ, తిరుపతిరావు, విజిత్‌కుమార్, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

**నరసరావుపేట, మార్చి 25 ప్రభాతవార్త :** విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం టౌన్‌హాల్లో స్ప్రింగ్‌బోర్డు టెక్నో స్కూల్ 8వ వార్షికోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో డైరెక్టర్ భూమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, వి ఛానల్ ఎం.డి. భూమిరెడ్డి కొండారెడ్డి, విక్టరీ కళాశాల అధినేత ఒద్దుల సుబ్బారెడ్డి, కార్పొరేషన్ ఛైర్మన్ ఇ.ఎం.స్వామి తదితరులు పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి పాఠశాలలో




చదువులోనూ, సాంస్కృతిక కార్యక్రమాలలో రాణించిన విద్యార్థులకు మెమోంటోలు, బహుమతులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నారుల ప్రాథమిక విద్యాభ్యాసం ఉన్నత చదువులకు మంచి పునాది అని తెలిపారు. పదవ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులకు మంచి మార్కులు రావాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు మార్కులు మాత్రమే రావాలని ఆశించవద్దని, క్రీడల్లోనూ, ఇతర రంగాలలోనూ తమ పిల్లలు ఆల్‌రౌండర్లుగా ఉండాలని రాణించాలని కోరుకోవాలన్నారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.

# యన్‌యంయంయస్‌కు అర్హత పొందిన మోడల్‌స్కూల్ విద్యార్థులు

**దుర్గి, మార్చి25, ప్రభాతవార్త :.**

దుర్గి మోడల్‌స్కూల్ విద్యార్థులు యన్‌యంయంయస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యారు. ఇటీవల జరిగిన అర్హత పరీక్షల్లో హరిబార్గవ్, నిఖిల్, మంజునాథ్‌లు అర్హత సాధించినట్లు ప్రిన్సిపాల్ రేవతి తెలిపారు. విదా ్యర్థులు అర్హత సాధించటానికి కృషి చేసిన ఉపాధ్యాయులు విజయ్, శ్లీవయ్య, కుమార్‌లను, అర్హత పొందిన విదా ్యర్థులను ప్రిని ్సపాల్ రేవతి, అధ్యాపకులు అభినందించారు.

# మహిళా సాధికారత జగనన్న లక్ష్యం

**విజయపురిసౌత్, మార్చి 25 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని మహిళల సాధికారత జగనన్న లక్ష్యమని మాచర్ల మండల నాయకులు బూడిద శ్రీనివాసరావు అన్నారు. మూడవ విడత వైఎస్సార్ ఆసరా పథకంను ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి శనివారం దెందులూరు నియోజకవర్గంలో జరిగిన కార్యక్రమంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా విజయపురిసౌత్‌లోని రైతు భరోసా కేంద్రంలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాచర్ల నాయకులు బూడిద శ్రీనివాసరావు, వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి తోటకూర పరమేశ్వరరావులు పాల్గొన్నారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ సిఎం



వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన నవరత్న పథకాలలో భాగంగా వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా మహిళలకు ఎంతో లబ్ది చేకూరుతుందన్నారు. డ్వాక్రా మహిళలు బ్యాంక్‌ల ద్వారా తీసుకున్న రుణాన్ని, స్వయం సహాయక పొదుపు సంఘాలకు లబ్ది చేకూర్చుతూ రాష్ట్ర ప్రభుత్వం తిరిగి వారికి నాలుగు దశల్లో చెల్లిస్తుందన్నారు. తోటకూర పరమేశ్వరరావు మాట్లాడుతూ మూడు దఫాలుగా డ్వాక్రా గ్రూపుల్లోని 108 గ్రూపులను కలిపి రూ.3.40 కోట్లకు పైగా డ్వాక్రా మహిళల రుణాలను ప్రభుత్వం తీర్చిందన్నారు. జగనన్న ప్రభుత్వం మహిళా పక్షపాత ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘ అధ్యక్షురాలు లాకా వెంకటరమణ, విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్స్ పెద్దరపు కోటమ్మ, సైదులు, శ్రీనునాయక్, జోత్స్నరాణి తదితరులు పాల్గొన్నారు.

# మర్రికి అభినందనలు తెలుపిన మండల నాయకులు

**యడ్లపాడు, మార్చి 25, ప్రభాతవార్త :** అ ంధ్రప్రదేశ్ ఎమ్మెల్యే కోటాలో వైఎస్‌అర్‌సీపి ఎమ్మెల్సీగా విజయం సాధించిన పార్టీ గుంటూరు, ఎన్టీఅర్, కృష్ణ జిల్లాల కో అర్డినేటర్ మర్రి రాజశేఖర్‌కు మండల, గ్రామ స్థాయి నాయకులు అభినందనలు తెలుపుతున్నారు. ఇందులో భాగంగా బోయపాలెం గ్రామానికి చెందిన వైకాపా నాయకులు షేక్ రసూల్ అయనను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఇదేవిధంగా మండల పరిధిలోని పలు గ్రామాల నుండి అయన అభిమానులు, కార్యకర్తలు భారీగా అయన నివాసానికి తరలి వెళ్ళి అభినందనలు తెలిపారు. ముందు ముందు మంచి పదవులు అధిరోహించాలని వారు అకాక్షించారు.



# వైఎస్సార్ అసరా ద్వారా మండలానికి 8.48కోట్లు రాక

**యడ్లపాడు, మార్చి 25, ప్రభాతవార్త :** వైఎస్‌అర్ అసరా పథకం ద్వారా మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఉన్న 1077 పొదుపు సంఘాల మహిళా గ్రూపులకు సంబందించిన మూడవ విడత నగదు బ్యాంకు ఖాతాలలో 8.48కోట్ల రూపాయలు జమకానున్నాయి, ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి శనివారం ప్రారంభించటం జరిగింది. అనంతరం స్దానిక మంత్రి వర్యులు విడదల రజని నియోజక వర్గస్దాయిలో కార్యక్రమాన్ని నిర్వహించి సంబంధిత గ్రూపు సభ్యులకు చెక్కులను పంపిణీ చేశారు.

# సిఎం రాష్ట్రంలోని విద్యార్థులకు, నిరుద్యోగులకు అన్యాయం చేశారు

## : మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,మార్చి25,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని విద్యార్థులకు, నిరుద్యోగులకు అన్యాయం చేశారని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, ఉభయగోదావరి జిల్లాల టిడిపి ఇన్‌చార్జి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శనివారం తాడేపల్లి గూడెం నియోజకవర్గం సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటిని నియోజకవర్గ నాయకులు ఘనంగా సత్కరించారు. ప్రత్తిపాటి మాటా ్లడుతూ రాష్ట్రంలోనే విద్యార్థులను, నిరుద్యోగులను మోసం



చేయటం వలనే ఇటీవల జరిగిన ఎన్నికలలో మూడుస్దానాలలో టిడిపి గెలిచిందని, వారికి చంద్రబాబునాయుడు న్యాయం చేస్తారనే విద్యార్థులు టిడిపిని గెలిపించారన్నారు. శాసనసభ కోటాలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో వైసిపి ఎంఎల్ఎలు సైతం టిడిపి వైపు చూడటం వల్లనే ఎంఎల్‌సి స్దానం టిడిపి గెలుచుకోగలిగిందని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఇదేమిఖర్మ మన రాష్ట్రానికి, ఓటర్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని తెలిపారు. నారాలోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర వలన జగన్మోహన్‌రెడ్డి నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని ప్రత్తిపాటి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి పితాని సత్యనారాయణ, ఏలూరు జిల్లా అధ్యక్షుడు గన్ని వీరా ంజనేయులు, తణుకు ఇన్‌చార్జి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పసుమర్రు హైస్కూల్ విద్యార్థులకు ఎన్‌ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌లు

**చిలకలూరిపేట,మార్చి25,ప్రభాతవార్త:** పసుమర్రు మద్ది కామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువు తున్న పసుమర్రుకు చెందని షేక్ మహ్మద్ అలా ్తఫ్, నార్నెపాటి పార్వతీలకు ఎన్‌ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌ల అర్హత సాదించారు. కాగా శనివారం పాఠశాలలో ఎర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో పూర్వ విద్యార్దుల సంఘం



నాయకులు గద్దె హరిబాబు, గోపాలం మధుసూధన్, తల్లిదండ్రుల సంఘం అధ్యక్షుడు యర్రం వెంకటసుబ్బయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహ్మద్ యాసిన్, 15,16 వార్డుల కౌన్సిలర్లు జాలాది సుబ్బారావు, మస్తాన్‌వలి, మహ్మద్ గౌస్, మీరావలి తదితరులు విద్యార్దులను అభినందించారు.

# నరసరావుపేట క్లీన్ అండ్ గ్రీన్‌కు సహకరించండి

## : ఎమ్మెల్యే గోపిరెడ్డి

**నరసరావుపేట, మార్చి 25 ప్రభాతవార్త :**

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంచేందుకు ప్రజలు సహకారం అందజేయాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ డి.శ్రీనివాసరావు, డిఈ ఓలేటి శ్రీనివాసరావు, సిబ్బందితో కలిసి పట్టణంలో ఆయన పర్యటించారు. ద్విచక్ర వాహనంపై తిరిగి ఆయా వార్డులలో డ్రైన్లు, పారిశుద్ధ్యం గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విలేకర్లతో ఆయన మాట్లాడుతూ శానిటేషన్ డ్రైవ్‌ను ప్రత్యేకంగా చేపట్టామన్నారు. వారంలో రెండు రోజుల పాటు ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. డ్రైన్లలో పేరుకుపోయిన సిల్ట్‌ను పూర్తిగా తొలగిస్తామన్నారు. వర్షాలు పడిన సమయంలో ఇబ్బందులు లేకుండా డ్రైన్ల క్లీనింగ్ జరుగుతుందన్నారు. అదే విధంగా పురపాలక సంఘంలో ఆర్థిక అంశాలపైనా ప్రత్యేక దృష్టిని నిలిపి ఆస్తి పన్ను, వాటర్ ట్యాక్స్‌లను వేగవంతంగా వసూలు చేయడం జరుగుతుందన్నారు. గత 15 రోజుల వ్యవధిలో రూ.2.50 కోట్లకు పైగా పాత బకాయిలను వసూలు చేశామన్నారు. వడ్డీ మాఫీతో పన్నులు చెల్లించాల్సిన వారు ముందుకు వస్తున్నారని తెలిపారు.

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి గెలుపు వాపు మాత్రమే...బలం కాదు ...**

ఇటీవల జరిగిన పట్టభద్రులు, ఎమ్మెల్యేల విభాగాలలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి గెలుపు కేవలం వాపు మాత్రమేనని అది బలం కాదని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. వైఎస్సార్



కాంగ్రెస్‌పార్టీలో సిఎం వై.ఎస్.జగన్ ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తున్నారని, ఎమ్మెల్యేలుగా అవకాశం ఇవ్వని వారికి మరో ప్రత్యామ్నాయంగా పదవులను కేటాయించడం జరుగుతుందన్నారు. లేళ్ళ అప్పిరెడ్డి, మర్రి రాజశేఖర్, కావటి మనోహర్‌నాయుడు, హెనీ క్రిష్టియానా తదితరులకు ఎమ్మెల్సీ పదవులను, జెడ్పీ ఛైర్మన్, కార్పొరేషన్ ఛైర్మన్ పదవులను కేటాయించారని ఆయన తెలియజేశారు. అయితే 17 ఎమ్మెల్సీలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుచుకోగా కేవలం నాలుగు ఎమ్మెల్సీ సీట్లను గెలిచి టిడిపి తన మీడియాతో ప్రభుత్వమే పడిపోయినట్లు ప్రచారం చేసుకొని ఉత్తుత్తి ఆర్భాటాలకు పాల్పడుతుందన్నారు. డబ్బులకు అమ్ముడుపోయిన ఎమ్మెల్యేలకు భవిష్యత్తులో ప్రజలు తగిన విధంగా సమాధానం చెప్తారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.

# యార్డు ఛైర్మన్ పెండెం బాబూరావుకు ఘనసత్కారం

**పెదకూరపాడు, మార్చి 25 ప్రభాతవార్త :** వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా ఇటీవల నియమితులైన పెండెం బాబూరావును శనివారం పెదకూరపాడులోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన అభినందన సభలో ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు, ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు బాబూరావును ఘనంగా సత్తకరించారు. రైతుల పక్షాన నిలబడి వారి సమస్యలను యార్డు ఛైర్మన్‌గా పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో క్రోసూరు మార్కెట్‌యార్డు ఛైర్మన్ సాంబిరెడ్డి, పలువురు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# దివ్వెల సేవలు ఆదర్శనీయం

**సత్తెనపల్లి, మార్చి 25 ప్రభాతవార్త :** భారతమాత అన్నప్రసాద వితరణ పథకమును నిర్వహిస్తున్న న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు సేవలు అందరికీ ఆదర్శనీయమని న్యాయవాది చలువాది చిన సత్యనారాయణ అన్నారు. అన్నప్రసాద వితరణ పథకం 500 రోజులు శనివారం పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగిన కార్యక్రమంలో చిన సత్యనారాయణ మాట్లాడుతూ తాను చేపట్టే పదవికి వన్నె తెచ్చే వ్యక్తి శ్రీనివాసరావు అని అన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు పి.వి.నరసింహశాస్త్రీ, ఎం.లింగారెడ్డి, పి.సి.హెచ్.వెంకట కోటయ్య, కాకర్ల నాగ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

**పెదకూరపాడు, మార్చి 25 ప్రభాతవార్త :** త్వరలో జరగబోయే పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం పరీక్షా సామాగ్రిని అందజేశారు. మండలంలోని గారపాడు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 42 మంది విద్యార్థులకు అట్టలు, జామంట్రీ బాక్స్‌లు, స్కేల్స్, పెన్నులు, పెన్సిల్స్‌ను అందజేశారు. విద్యార్థులందరూ పట్టుదలతో చదివి మంచి మార్కులు సాధించాలని ఎన్ఆర్ఐ భానుప్రకాష్ కోరారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం చంద్రశేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు, ఫౌండేషన్ సభ్యులు మాగులూరి కృష్ణారావు, కొండవీటి ప్రసాద్, కుంచనపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# కోలాహలంగా ఎడ్ల బల ప్రదర్శన పోటీలు

**అచ్చంపేట, మార్చి 25 ప్రభాతవార్త :** ఉగాది పండుగను పురస్కరించుకొని గత నాలుగు రోజులుగా వేల్పూరు గ్రామంలో వట్టికుంట చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎడ్ల బల ప్రదర్శన పోటీలు కోలాహలంగా సాగుతున్నాయి. పెదకూరపాడు నియోజకవర్గ నాయకులు వట్టికుంట శేషగిరిరావు సహకారంతో ఈ పోటీలు జరుగుతున్నాయి. శనివారం ఆరు పళ్ళ పోటీలలో విజేతలను ప్రకటించారు. పోటీలను తిలకించేందుకు నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో రైతులు, ప్రజలు తరలివస్తున్నారు. ఆరు పళ్ళ విభాగంలో మొత్తం 14 జతల ఎడ్లు పాల్గొన్నాయి. ప్రదర్శన పర్యవేక్షకులుగా రాయపాటి విశ్వేశ్వరరావు, రిఫరీగా సూరపునేని రాధాకృష్ణ, గూడా శ్రీనివాసరావులు వ్యవహరించారు.



# ఒంటిపై పెట్రోలు పోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ పట్టణానికి చెందిన పోలురి రమేష్

**చిలకలూరిపేటటౌన్,మార్చి25,ప్రభాతవార్త:**

అప్పులబాధ భరించలేక జాతీయ రహదారిపై ఒంగోలు వంతెన సమీపంలో పట్టణంలోని ఎన్‌టిఆర్ కాలనీకి చెందిన పోలూరి రమేష్ (47) ఒంటిపై పెట్రోలు పోసుకొని శనివారం ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన జరిగింది. ఈ సంఘటనలో రమేష్‌కు 50శాతం ఒంటిపై గాయాలు అయ్యాయి. సంఘటన చూసిన వెంటనే స్ధానికులు మంటలను ఆర్పటానికి ప్రయత్నం చేశారు. అయినప్పటికి 50శాతం పైగా అతని శరీరంపై గాయాలు అయ్యాయి. విషయాన్ని వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. 108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి శోభన్‌బాబు, పైలట్ రాము అతనికి అక్కడే ప్రాథమిక చికిత్స అందించి గుంటూరు జిజిహెచ్‌కు తరలించారు. కాగా అతని పరిస్దితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది. పట్టణ పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**నాదెండ్ల,మార్చి25,ప్రభాతవార్త:**

మండలకేంద్రమైన నాదెండ్ల గ్రామంలో రెండురోజుల క్రితం గోరంట్ల వెంకట్రావు తన పొలంలో గొర్రెల కాపలాకి వెళ్లిన సందర్భంలో ప్రమాద వశాత్తు విద్యుత్‌షాక్ తగిలి మరణించారు. విషయం తెలుసుకున్న జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులకు రూ10వేలు ఆర్థిక సహాయం అందించారు.



## శాసనమండలి సభ్యుడు మర్రి రాజశేఖర్‌కు శుభాకాంక్షలు తెలిపిన మేకతోటి దయాసాగర్

**చిలకలూరిపేట,మార్చి25,ప్రభాతవార్త:**

శాసనమండలి సభ్యుడిగా విజయం సాధించిన మర్రి రాజశేఖర్‌ను శనివారం వారి నివాసంలో ప్రత్తిపాడు నియోజకవర్గ నాయకు లు, మాజీ హోంమంత్రి మేకతోటి సుచరిత భర్త మేకతోటి దయాసాగర్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం శాలువా కప్పి రాజశేఖర్‌ను సత్కరించారు. శ్రీ వేంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని బహుకరించారు. దయాసాగర్‌తో పాటు ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నాయకులు పాల్గొన్నారు.



# గన్నమనేని కన్‌స్ట్రక్షన్స్ పరీక్షా సామాగ్రి అందజేత

**సత్తెనపల్లి, మార్చి 25 ప్రభాతవార్త :** గన్నమనేని కన్‌స్ట్రక్షన్స్ సహకారంతో మండలంలోని అబ్బూరు, కట్టమూరు గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా కన్‌స్ట్రక్షన్స్ అధినేత శ్రీనివాసరావు మాట్లాడుతూ పదవ తరగతిలో మండలస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన వారికి రూ.10 వేలు, గణితంలో నూటికి నూరుశాతం మార్కులు సాధించిన విద్యార్థికి రూ.10 వేలు అందజేస్తానన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాపయ్య, సి.హెచ్.రత్తయ్య, పత్తిపాటి హరికృష్ణ, ఎం.కాళివరప్రసాద్, పి.సూర్యప్రకాష్, రావిపాటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీ వసతి గృహాల ఆకస్మిక తనిఖీ

**సత్తెనపల్లి, మార్చి 25 ప్రభాతవార్త :** సత్తెనపల్లిలోని బీసీ వసతి గృహం, కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను శుక్రవారం రాత్రి రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్ ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు తనిఖీలు నిర్వహించి విద్యార్థినులతో మాట్లాడారు. తరగతి గదులను, రాత పుస్తకాలను, వారికి అందుతున్న సదుపాయాలను పరిశీలించడంతో పాటు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థినుల అభ్యాసన సామర్థ్యాన్ని మరింత పెంపొందేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట పలువురు అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావుకు మాతృవియోగం

**సత్తెనపల్లి, మార్చి 25 ప్రభాతవార్త :**

సత్తెనపల్లి మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు మాతృమూర్తి మల్లికాంబ శనివారం కన్నుమూశారు. అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతూ ఆమె మృతిచెందినట్లు వారి కుటుంబసభ్యులు తెలియజేశారు. ఆదివారం గుంటూరులోని వారి స్వగృహం నుండి అంతిమయాత్ర జరుగుతుందని తెలియజేశారు.

# నిబంధనలకు విరుద్ధంగా నూనె ప్యాకెట్లు, డబ్బాల తయారీ

**సత్తెనపల్లి, మార్చి 25 ప్రభాతవార్త :** డివిజన్ పరిధిలో కల్తీ నూనె మాఫియా రెచ్చిపోతోంది. వంట నూనెలను కల్తీ చేసి విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో కొందరు వ్యక్తులు చెలగాటం ఆడుతున్నారు. హానికరమైన నూనెలను తయారు చేస్తూ లక్షలు గడిస్తున్నారు. నిబంధనలను తుంగలో తొక్కి నిర్వహిస్తున్న ఈ అక్రమ దందా సంబంధితశాఖ అధికారులకు తెలిసినప్పటికీ చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నూనెలను వినియోగిస్తున్న వారు తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారు. వంటనూనెలను తయారు చేయాలంటే గజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం నుండి లైసెన్స్ తీసుకోవాలి. కాని డివిజన్ పరిధిలోని కొన్ని ఆయిల్ తయారీ కేంద్రాలకు కేవలం ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం నుండి అనుమతులు మంజూరయ్యాయి. కాని వంట నూనెలను ప్యాకింగ్ చేసుకునేందుకు మాత్రమే కొన్నింటికి లైసెన్స్ ఇచ్చారు. కాని చాలా చోట్ల నూనెలనే కల్తీ చేసి తయారు చేస్తున్నారు. నూనెల తయారీలో ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలను అనుసరించి తయారు చేయాలి. అయితే అక్రమార్కులు తయారు చేస్తున్న నూనె ప్యాకెట్లపై ఎలాంటి వివరాలు నమోదు చేయడం లేదు. నూనె తయారీలో ఏమేమి ఉపయోగిస్తున్నారో, ప్యాకింగ్ చేసిన తేదీ, ప్లాంట్‌ల వివరాలతో కూడిన డిక్లరేషన్‌ను ప్యాకెట్లపై ముద్రించాలి. ఇవేమి పాటించకుండా మామూలు పాలిథిన్ కవర్లలో నూనెను ప్యాక్ చేసి విక్రయిస్తున్నారు. పలుచోట్ల లూజుగా నూనెను విక్రయిస్తున్నారు. పామాయిల్, పత్తిగింజల నూనె మార్కెట్లో అత్యంత చౌకగా లభిస్తుంది. ఈ నూనెలను జిన్నింగ్ ఆయిల్ మిల్లుల నుండి గుట్టుచప్పుడు కాకుండా ట్యాంకర్లలో పెద్ద సంఖ్యలో దిగుమతి చేస్తున్నారు. అయితే కొన్ని ప్యాకెట్లపై పల్లీలు, పొద్దుతిరుగుడు బొమ్మలను ముద్రించి స్వచ్ఛమైన నూనెలుగా విక్రయిస్తున్నారు. నూనెను ప్యాకెట్లలోనే కాకుండా డబ్బాలలో కూడా నిల్వ చేసి ఇతర జిల్లాలకు యథేచ్ఛగా పెద్ద ఎత్తున రవాణా చేస్తున్నారు. ఈ దందా కోట్ల రూపాయలలో సాగుతోంది. ఇప్పటికైనా సంబంధిత ఆహార నియంత్రణ ఉన్నతాధికారులు స్పందించి కల్తీ నూనెలను తయారు చేస్తున్న ప్లాంట్‌లపై దాడులు చేసి అక్రమ కల్తీ నూనె తయారీలను అడ్డుకొని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# తొలగని మురుగు, కదలని చెత్త

**సత్తెనపల్లి, మార్చి 25 ప్రభాతవార్త :** పట్టణంలోని 24వ వార్డులో గల మున్సిపల్ కార్యాలయం పక్కనే ఉన్న మురుగు కాలువ చెత్తాచెదారంతో నిండిపోయింది. కాలువకు అడ్డుగా మంచినీటి పైపులు కూడా నిర్మించారు. దీంతో తీవ్ర దుర్గంధం వెదజల్లుతూ దోమలు, ఇతర క్రిమికీటకాలతో ఆ ప్రాంత ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పలుమార్లు మున్సిపల్ అధికారులకు చెప్పినా ఫలితం లేదన్నారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని, కాలువకు అడ్డుగా ఏర్పాటు చేసిన మంచినీటి పైపులను తొలగించాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.



# నేటి లేగ దూడలే రేపటి పాడి పశువులు

**రాజుపాలెం, మార్చి 25 ప్రభాతవార్త :** మండలంలోని మొక్కపాడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శనివారం లేగదూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృత్రిమ గర్భధారణ ప్రాముఖ్యత, లింగ నిర్ధారిత వీర్యదానం, పశువులలో పిండి మార్పిడి వంటి ఆధునాతన అంశాల గురించి జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్య నిర్వాహణాధికారి డాక్టర్ బాలశంకర్ పాడి రైతులకు వివరించారు. చూడి పశువుల పెంపకం, లేగ దూడల పోషణ వంటి అంశాల గురించి పల్నాడు జిల్లా పశు సంవర్థకశాఖ ఉప సంచాలకులు డాక్టర్ నరసింహులు వివరించారు. గాలికుంటు టీకాల కార్యక్రమం నిర్వహిస్తామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాజుపాలెం ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ వీరయ్య రైతులను కోరారు. రాజుపాలెం మండల వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ కొండ్రెడ్డి సుజాత, రెడ్డిగూడెం ఎంపిటిసి షేక్.భృగుబండ బీబీ, కోఆప్షన్ సభ్యులు సుభాని మాట్లాడుతూ నేటి లేగదూడలే రేపటి పాడి పశువులని, వాటిని నిపుణులు చెప్పిన విధంగా శాస్త్రీయంగా పెంచాలని రైతులకు సూచించారు. అనంతరం పోటీలో పాల్గొన్న అందమైన దూడలను గుర్తించి పాడి రైతులను అభినందిస్తూ ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా మాదల పశు వైద్యాధికారి డాక్టర్ పుల్లారెడ్డి, దొడ్లేరు పశు వైద్యాధికారి డాక్టర్ మల్లయ్యలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కంచుపాటి నాగేశ్వరరావు, సిబ్బంది కిరణ్, జీవన్, సలీం, హైమావతి, మహేష్, శ్రీనులతో పాటు పాడి రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# ప్రతిభకు వన్నెతెచ్చిన ఎన్టీఆర్ రంగస్థల పురస్కారాలు

**తెనాలి, మార్చి 25, ప్రభాత వార్త :** శకపురుషుడు ఎన్టీఆర్ శత జయంతి మహోత్సవాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న క్రమంలో శనివారం సాయంత్రం ఎన్టీఆర్ శతాబ్ది రంగస్థల పురస్కార ప్రధానోత్సవ సభ ఆద్యంతం అలరించింది. ప్రతిభావంతులైన కళాకారులను ఎంపిక చేసి ఎన్టీఆర్ పురస్కారంతో సత్కరించడం ద్వారా వారి ప్రతిభకు మరింత వన్నె తెచ్చే తీరుగా ఉందని ప్రముఖ నటుడు, దర్శకుడు, ప్రయోక్త కె.ఎస్.టి.సాయి నిర్వాహకులను ప్రశంశించారు. ప్రముఖ సినీ సంభాషణల రచయిత డాక్టర్ సాయిమాధవ్ బుర్రా అధ్యక్షతన



నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ రంగస్థల నటులు, దర్శకుడు చలసాని కృష్ణప్రసాద్ పురస్కార గ్రహీతలైన మన్నె శ్రీనివాసరావు, అన్నాబత్తుల నాగమణిల నాటక ప్రస్థానంపై సుదీర్ఘ ఉపన్యాసం చేశారు. సభాధ్యక్షులు సాయిమాధవ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ శతాబ్ది ఉత్సవాలను సంవత్సర కాలం నిర్వహిస్తున్న నేపథ్యంలో తెనాలికి ప్రపంచ వ్యాప్తంగా అరుదైన గౌరవం లభిస్తోందన్నారు. గౌరవాధ్యక్షులుగా నందమూరి బాలకృష్ణ కార్యక్రమ సారధిగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అందిస్తున్న ప్రోత్సాహంతో తెనాలిలో కళాకారుల పండుగ కొనసాగుతోందన్నారు. సత్కార కార్యక్రమాలకు ఎంపిక చేసే కళాకారుల ప్రాధాన్యతను ఎన్టీఆర్ పురస్కారం మరింతగా పెంచేందుకు దోహదపడుతుందన్నారు. ఈ క్రమంలో రేపల్లెకు చెందిన సాహితీవేత్త, ప్రఖ్యాత రంగస్థల నటులు మన్నే శ్రీనివాసరావును ఎన్టీఆర్ రంగస్థల పురస్కారంత ఘనంగా సత్కరించారు. ప్రఖ్యాత సినీ, టివి, రంగస్థల నటీమణి అన్నాబత్తుల నాగమణిని ఎన్టీఆర్ రంగస్థల పురస్కారంతో నిర్వాహక కమిటీ ఘనంగా సత్కరించారు. మాజీ ఎంపిపి కేసన కోటేశ్వరరావు చేతుల మీదుగా పురస్కార గ్రహీతలను దుశ్శాలువతో, గజమాలతో ఘనంగా సత్కరించారు. సత్కార గ్రహీతలు తమ ప్రసంగాల్లో ఎన్టీఆర్ వంటి మహానటుడు పేరుమీద తమకు పురస్కారం లభించడం పూర్వజన్మ సుకృతంగా అభివర్ణించారు. ఎన్టీఆర్ జీవన గమనంలో అటు సినీ రంగం, ఇటు రాజకీయ రంగంలోను తనదైన ముద్ర వేసుకున్న నందమూరి తారక రామారావు కారణజన్ముడని పురస్కార గ్రహీతలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. తొలుత వెంకటలక్ష్మి శిశ్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. సహజ కవి డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు సభకు స్వాగతం పలుకగా ఎన్టీఆర్ విగ్రహం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని కొనసాగించారు. ఎంతో విభిన్నతను సంతరించుకున్న కార్యక్రమంలో పలువురు కళాకారులు, కళాభిమానులు, సాహితీవేత్తలు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి స్కాలర్‌షిప్ సాధనలో పుట్టి అఖిల దిట్ట

**తెనాలి, మార్చి 25, ప్రభాత వార్త :** నేషనల్ మీన్స్ కమ్‌మెంట్ స్కాలర్‌షిప్ కోసం ఫిబ్రవరి 5వ తేదిన పట్టణంలోని మున్సిపల్ పాఠశాలలో నిర్వహించిన అర్హత పరీక్షల్లో ఎన్ఎస్ఎస్ఎం హైస్కూల్ విద్యార్థులు ఏడుగురు తమ ప్రతిభతో స్కాలర్‌షిప్ పొందే అవకాశాన్ని దక్కించుకోగా, వీరిలో పుట్టి అఖిల అనే బాలిక పట్టణంలోని పురపాలక సంఘ పాఠశాలల అన్నిటిలోను ప్రదమ స్థానంలో నిలవడమే కాక జిల్లా స్థాయిలో 10వ స్థానాన్ని దక్కించుకుంది. ఈ సందర్భంగా



ఎన్ఎస్ఎస్ఎం స్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం రాజకిషోర్ స్కాలర్‌షిప్ అవకాశాన్ని చేజిక్కించుకున్న విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి ఏటా రూ.12వేల చొప్పున నాలుగు సంవత్సరాల పాటు కేంద్ర ప్రభుత్వం నుండి ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్ధులకు ఈ స్కాలర్‌షిప్ లభిస్తుందని, తమ విద్యార్ధులు విశేష ప్రతిభ కనబరచడం పట్ల స్కూల్ ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. కాగా పుట్టి అఖిలతో పాటుగా స్కూల్ విద్యార్థులు లక్ష్మీమాధురి, కొండమూది రజిత, షేక్ ఫరీద్, రూపస్‌పాల్, తూమాటి సిందు, షేక్ ఇర్షాద్‌లు ఉన్నారు. విద్యార్థులను అభినందించిన వారిలో రాయన్నప్రసాద్, సాయిఫరీద్, బాషా, ప్రకాశరావు, శర్మ, అస్మతున్నీస్సా, బెల్లంకొండ వెంకట్, రత్నకుమారి, స్వర్ణమంజరి, రసూనాదేవి, తదితరులున్నారు.

# సిఎం జగన్ తీరు దొంగే దొంగా అని అరిచినట్లు ఉంది

## మాజీ మంత్రి ఆలపాటి

**తెనాలి, మార్చి 25, ప్రభాత వార్త :** మాజీ సిఎం తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు నుద్దేశించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చేస్తున్న ఆరోపణలు అసందర్భ వ్యాఖ్యలు దొంగే దొంగా దొంగా అని అరిచినట్లు ఉందని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సిఎం తీరు పట్ల తీవ్రంగా స్పందించారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తమ అధినేత చంద్రబాబునాయుడుపై సిఎం జగన్ మరోసారి అవినీతి బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. వాస్తవ పరిస్థితులు వదిలేసి అవాస్తవాలను ప్రచారం చేస్తూ అధికార పార్టీ నాయకులు అనుసరిస్తున్న విధానాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. స్కిల్ డవలప్‌మెంట్‌లో అవినీతి జరిగిందని గతంలో ఆరోపించారని దాంట్లో నిజాలు తేల్చలేక పోయారన్నారు. అతనికంటే గనుడు ఆ చంట మల్లన్న ఉన్న తీరుగా అదికార పార్టీలోని అందరూ తమ నాయకుడిపై విమర్శలకు దిగారని వారి ఓర్వలేని



తనానికి ఇదో నిదర్శనమన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో తెలుగుదేశం విజయాన్ని, ఎమ్మెల్యేల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ అభ్యర్థి విజయాన్ని చూశాక ముఖ్యమంత్రికి మతి భ్రమించిందని ఆ పార్టీ నాయకులే అనుకుంటున్నారని తమ ఎమ్మెల్సీ అభ్యర్థికి జగనే ఓటు వేసి ఉంటారని ఆ పార్టీ నాయకుల్లో ప్రచారం జరుగుతోందన్నారు. లక్షల కోట్ల అవినీతితో జైలుకు వెళ్ళి బెయిల్‌పై ముఖ్యమంత్రిగా పని చేసిన వైఎస్ జగన్మోహనరెడ్డి తాజాగా ఇప్పుడు తమ అధినేత చంద్రబాబునాయుడపై చేస్తున్న ఆరోపణలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. సాక్షి పేపర్‌లో తప్పుడు ఫోటోలు వేసి తప్పుడు వ్రాతలతో ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి ఆలపాటి ఖండించారు. పేదలకు టిడ్కో గృహాలు కట్టినవి ఇవ్వడానికి ఈ రోజుకు కూడా ఈ పాలకులకు సమయం దొరకడం లేదన్నారు. 22లక్షలు ఇళ్ళు కట్టాం అని గొప్పగా చెబుతున్నారని, ఎక్కడ కట్టారో చూపాలన్నారు. పేదవాడికి సెంటు భూమికి ఇస్తూ ఆ సెంటు భూమిపై నాయకులు కోట్లు సంపాదించుకున్నారని ఆరోపించారు. భారీ ఎత్తున చేస్తున్న అప్పులపై కాగ్ ప్రశ్నించే దానికి పాలకుల నుండి సమాధానం ఉండటం లేదన్నారు. ఇదే విధానాలను కొనసాగిస్తే రాబోయే రోజుల్లో వైసిపి నాయకులకు గర్వభంగం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు మహ్మద్ ఖుద్దూస్, ఈదర పూర్ణచంద్, ఈదర శ్రీనివాసరావు, రావి చిన్ని, కనక రాంబాబు, అన్నాబత్తుని జయలక్ష్మి, తాడిబోయిన హరిప్రసాద్, కంచర్ల ఏడుకొండలు, కుదరవల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కలిగించాలి

**కొల్లిపర, మార్చి 25 ప్రభాతవార్త:** ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కలిగించాలని ఎంపిడిఓ శ్రీనివాసులు అన్నారు. శనివారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ సిబ్బందితో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అందించే విషయంలో పేదవాడికి అన్యాయం జరగకూడదన్నారు. సమావేశంలో హౌసింగ్ ఏఈ సుబ్బారావు, ఈఓపిఆర్‌డి సమతావాణి, పరిపాలనాధికారి చంద్రమోహన్, సీనియర్ అసిస్టెంటు భీమవరపు మధుసూధనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క లబ్ధిదారుడు గృహాన్ని నిర్మించుకోవాలి

**కొల్లివర, మార్చి 25 ప్రభాతవార్త:** జగనన్నకాలనీల్లో ప్రతి ఒక్క లబ్ధిదారుడు గృహాన్ని నిర్మించుకోవాలని తహశీల్దార్ నాంచారయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని దావులూరు, వల్లభాపురం, కొల్లిపరలో నూతనంగా నిర్మించిన గృహాలను మండల



స్థాయి అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా నాంచారయ్య మాట్లాడుతూ పేదవాడి సొంతింటి కల నెరవేర్చాలన్నదే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసులు, హౌసింగ్ ఏఈ సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శులు భార్గవ్, మాధురి పాల్గొన్నారు.

# సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

**గుంటూరు విద్య, మార్చి 25, ప్రభాతవార్త :** రాష్ట్ర అసెంబ్లీలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి దళిత క్రైస్తవులకు ఎసీ స హోదా విషయంలో కేంద్రాన్ని ఉద్దేశించి అసెంబ్లీలో తీర్మానాన్ని చేయించడం పట్ల హర్ ం వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాయం ఎదుట ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సీఎం చిత్రపటానికి ఇద్వా మహిళలతో కలసి పాలాభిషేకం చేసి మాట్లాడుతూ గత 50సంవత్సరాల నుండి దళిత క్రైస్తవులు మత స్వేచ్ఛ కోల్పోయి ఎసీ స హోదా విషయంలో పలు అగచాట్లకి గురవుతున్న విషయం అందరికీ తెలిసిందేనని రాజసుందర బాబు పేర్కొన్నారు. దీనిపై భారతదేశం అన్ని గ్రామాల నుండి ప్రతిరోజు డిల్లీ జంతర మంతర్ దగ్గర ధర్నాలు ర్యాలీలు చేస్తూనే ఉన్నారని అయినా కేంద్రం నిరంకుశత్వంగా దళిత క్రైస్తవులకు అన్యాయం చేస్తూ క్రైస్తవ మతం ముస్లీం మతం స్వీకరించిన ఎసీ స లు రిజర్వేషన్లు కోల్పోతారంటూ సుప్రీంకోర్టులో సమాదానం వేయడాన్ని బట్టీ రాష్ట్ర సీఎం అది సమంజసం కాదంటూ ఎస్సీలు మతం మారిన వారిపట్ల ఉన్న అంతరానితనం దారిద్ర్యం కులవివక్షత అతా ్యచారాలు కొనసాగుతూనే ఉన్నాయని కనుక వారిని ఎస్సీహోదా కల్పించాలని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేయించడం ఇది ఒక సాహసోపేతంగా డాక్టర్ గోళ్ళమూడి రాజసుందర్‌బాబు ప్రముఖ సామాజికవేత్త అభివర్ణించారు. అంతే కాకుండా సుప్రీంకోర్టులో ఈ కేసులో ఆం ధ్రప్రదేశ్ రాష్ట్ర దళిత క్రైస్తవులు తరుపున రా ష్ట్ర ప్రభుత్వం ఇంప్లీడౌతూ నిర్ణయించడం పట్ల హర్షం వ్యక్తంచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పెదగొట్టిపాడు దళిత మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి తిప్పబోతుని గోవిందు అధ్యక్షత వహించగా మద్దు ప్రేమజ్యోతిబాబు పాల్గొని జగన్మోహనరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. విద్వా నాయకురాలు కొచ్చర్ల మార్తమ్మ, దేవరపల్లి సువార్తమ్మ, అలేఖ్య, జ్ఞానమ ్మ తదితరులు నాయకత్వం వహించారు.

# యువజన కాంగ్రెస్ నల్లబ్యాడ్జిలతో నిరసన

**గుంటూరు విద్య, మార్చి 25, ప్రభాతవార్త :** రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దుచేసిన విధానాన్ని ఖండిస్తూ గుంటూరు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కట్టా జవహర్‌బాబు ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జిలతో రాజీవ్‌గాంధీ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజున ప్రజాస్వామ్యానికి బ్లాక్‌డే అని, ఇది ప్రజాస్వామ్య గొంతు నొక్కే చర్యని, ఆదాని అక్రమాలపై జాయింట్ పార్లమెంటరీ కమిటిని నియమించాలని రాహుల్‌గాంధీ డిమాండ్‌ని కప్పి పుచ ్చకునే చర్యలో భాగంగా హుటాహుటిన అనర్హత వేటు వేయడం జరిగిందని దీనిపై కాం గ్రెస్ పార్టీ న్యాయంగా, రాజకీయంగా పోరాడుతుందని, రాజకీయపార్టీలు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు అందరూ కలసి ఈ యొక్క చర య్ని ఖండించాలని ప్రజాస్వామ్యానిన పరిరక్షించాలని కోరారు. కార్యక్రమంలో యువజన కాం గ్రెస్ ఉపాధ్యక్షులు సందీప్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పాలపాట అనిల్, స్టేట్ జనరల్ సెక్రటరీ పగడాల ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు అఖిల్, లీగల్ సెల్ ఛైర్మన్ సుధీర్‌బాబు, పశ్చిమ అధ్యక్షులు మహమూద్, తూర్పు అధ్యక్షులు మహబూబ్ ఆలీ, తాడికొండ సెక్రటరీ లియాఖత్ ఆలీ, జిల్లా కమిటీ సభ్యులు జగదీష్ నాయుడు, నీలం జయరామ్, హేమంత్, జాషువా తదితరులు పాల్గొన్నారు.

# శెలవురోజు జిఎంసీ క్యాష్ కౌంటర్లు

**గుంటూరు నగరపాలక సంస్థ, మార్చి 25, ప్రభాతవార్త :** పన్ను చెల్లింపుదార్లకు వీలుగా ఆదివారం సెలవురోజు అయినప్పటికీ నగరపాలక సంస్థ క్యాష్ కౌంటర్లు యధావిధిగానే పనిచేస్తాయని నగర కమీషనర్ కీర్తి చేకూరి శనివారం తెలియజేశారు. కమీషనర్ ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పన్ను బకాయి అంతా ఏకమొత్తంగా చెల్లించినవారికి వడ్డీ రాయితీ కూడా ప్రకటించిందని, నగర ప్రజలు ఈ నెలాఖరులోపు తమ



ఆస్తి, ఖాళీ స్థల పన్నులు పూర్తిగా చెల్లించి వడ్డీ రాయితీని పొందాలని తెలిపారు. నగరంలో నిర్మాణంలో భవన యజమానులకు ఖాళీ స్థల పన్నుపై వడ్డీ రాయితీ ప్రకటించడం సదవకాశమని అలాగే నగరంలో ఖాళీ స్థల పన్ను విధించుకొని ఇతర రాష్ట్రాలు, దేశాల్లో నివశించే యజమానులు కూడా వడ్డీ మినహాయింపు అవకాశాన్ని తెలియజేయాలని అడ్మిన్ కార్యదర్శులను ఆదేశించామన్నారు. సెలవు రోజుల్లో కూడా పన్నుచెల్లింపుదారులకు వీలుగా నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయాల్లో క్యాష్ కౌంటర్లతో పాటుగా, భారతపేటలోని 140, పెద్దపలకలూరు రోడ్డులోని 106, వసంతరాయపురం మెయిన్‌రోడ్డులోని 148వార్డు సచివాలయాల్లో కూడా క్యాష్ కౌంటర్లు ఉదయం 8నుంచి సాయంత్రం 8గంటల వరకు పనిచేస్తాయన్నారు. కావున నగర పాలక సంస్థకు చెల్లించాల్సిన ఆస ్తిపన్ను, నీటిపన్ను, ఖాళీస్థలం పన్ను, నీటీ మీటర్ చార్జీలు, డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్‌లు చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కోరారు.

# గుంటూరు నగరపాలక సంస్థ వార్షిక బడ్జెట్ ఆమోదం

**గుంటూరు నగరపాలక సంస్థ, మార్చి 25, ప్రభాతవార్త :**


గుంటూరు నగర సమగ్రాభివృద్ధే ధ్యేయంగా నగరపాలక సంస్థ 2023-24వార్షిక బడ్జెట్‌ను రూ.1377.53 కోట్ల అంచనాలతో శనివారం నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఆమోదించారు. మేయర్ మాట్లాడుతూ 2022-23 సంవత్సర అంత్య నిల్వ 608.93కోట్లను రివైజ్డ్ అంచనాలతో 2023-24 సంవత్సరానికి ప్రారంభ నిల్వగా ఉంటుందన్నారు. 2023-24ఆర్థిక



సంవత్సరానికి సంబంధించి ఆదాయం రూ.768.59కోట్లుగా ,ఖర్చులు రూ.976.25కోట్లు అని అన్నారు. ప్రారంభ నిల్వ, ఆదాయం కలుపుకొని రూ.1377.53కోట్ల నగరపాలక సంస్థ వార్షిక బడ్జెట్‌ను సభ్యులు సూచించిన సవరణలతో నగరపాలక సంస్థ కౌన్సిల్ ఆమోదించడమైందన్నారు. బడ్జెట్ గుంటూరు నగర సమగ్రాభివృద్ధికి అద ్ం పట్టేలా ఉందని, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్ల సూచనలు పరిగణనలోనికి తీసుకొని బడ్జెట్‌ని రూపొందించామని తెలిపారు. ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా నగరంలో ప్రతి ప్రాంతం సమగ్రాభివృద్ధి చెందేలా ప్రతిఒక్కరికి స్వచ్ఛమైన తాగునీరు, పారిశుధ్యం, ఆహ్లాదకరమైన వాతావరణం అందించేలా పార ్కల అభివృద్ధికి మౌలిక వసతుల కల్పనకు అధిక కేటాయింపులు చేశామన్నారు. పార్టీలు, ప్రాంతాలకు అతీతంగా నగర సమగ్రాబివృద్ధికి దోహదపడేలా బడ్జెట్ ఉందన్నారు. సదరు సమావేశంలో డిప్యూటీ మేయర్ షేక్ సజీల, అదనపు కమీషనర్ పెద్దిరోజా, డిప్యూటీ కమీషనర్లు బి.శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ నాగ శ్రీనివాస్, ఎస్ఈ భాస్కర్, సిటి ప్లానర్ ప్రదీప్‌కుమార్, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు నగరపాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఉపాధ్యాయుల కృతజ్ఞతాంజలి

**గుంటూరు విద్య, మార్చి 25, ప్రభాతవార్త :** ప్రభుత్వం మున్సిపల్ ఉపాధ్యాయులకు యూనిఫైడ్ సర్వీసు రూల్స్ డ్రాఫ్ట్ రూల్ స విడుదల చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ టీచర్ స ఆనందంగా ఉన్నారని ప్రోగ్రెసివ్ మున్సిపల్ టీచర్ స ఫెడరేషన్ అధ్యక్షులు సోమరౌతు శ్రీనివాసరావు అన్నారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న శుభతరునం రానున్న దని ప్రభుత్వానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తు న్నామని పేర్కొన్నారు. 1975 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ 2000నుండి ఆపాయింట్‌మెంట్‌లో మాత్రమే అమలు జరిగిందని ,పదోన్నతుల బదిలీల్లో జరగడం లేదని ప్రస్తుతం ప్రభుత్వ నిర్ణయంతో 1975



ప్రెసిడెన్షియల్ ఆర ్డర్ పూర్తిగా అమలు కానున్నది సంతోషం వ్యక్తంచేస్తున్నారు. 1984లో మంజూరు కాబడిన స్కూల్ సూపర్‌వైజర్ పోస్టులు, 2011లో మంజూరు కాబడిన మున్సిపల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పోస్టులు, జీవో939 ప్రకారం మున్సిపల్ టీచర్స్ వాటాగా రావల్సిన జూనియర్ లెక్చరర్స్ పోస్టులు కూడా మున్సిపల్ టీచర్స్ యూనిఫైడ్ సర్వీసు రూల్స్‌నందు పొందుపరచాలని డిమాండ్ చేస్తున్నారు. గత నాలుగు సంవత్సరాలుగా మంత్రి బొత స సత్యనారాయణ మున్సిపల్ టీచర్ స యూనిఫైడ్ సర్వీసు రూల్స్ విడుదల విషయమై హామి ఇచ్చి, తన మాట నిలుపుకున్నారని మున్సిపల్ ఉపాధ్యాయులు మంత్రికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మున్సిపల్ విద్యావ్యవస్థను పటిష్టంగా నిర్మిస్తున్న విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, విద్యాశాఖ ఉన్నతాధికారులకు మున్సిపల్ టీచర్స్ తరుపున ప్రోగ్రెసివ్ మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ హృదయపూర ్వక ధన్యవాదాలు తెలియజేస్తుంది.

# వేంకటేశ్వరరావుకు డాక్టరేట్ ప్రధానం

**గుంటూరు విద్య, మార్చి 25, ప్రభాతవార్త :** ప్రముఖ వ్యాపారవేత్త బొందలపాటి వేంకటేశ్వరరావు (ఇంద్ర)కు పాండిచ్చేరిలోని గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ, డాక్టరేట్‌ను శనివారం ప్రధానం చేసింది. గుంటూరు మండలం చినపలకలూరు గ్రామానికి చెందిన ఇంద్ర సాంస్కృతిక, ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలకు తనవంతు సేవలు అందిస్తున్నారు.



అనతికాలంలోనే మంచి పేరు గడించారు. ఆపదలో ఉన్న వారికి తన వంతు మానవతా విలువలతో సాయం చేస్తునా ్నరు. ఈ నేపథ్యంలో యూనివర్సిటీ వారు అతని సేవలు గుర్తించి డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. ఇకపై ఆయన డాక్టర్ ఇంద్రగా కీర్తిప్రతిష్టలు గడించారు. పేద, మధ్యతరగతి కుటుంబానికి చెందిన ఇంద్ర మొదటి నుండి వ్యాపారంగంపై దృష్టి సారించి అంచెలంచెలుగా ఎదిగారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనేది తన అభిప్రాయమని, తన సేవలకు తగిన గుర్తింపు లభించడం ఆనందంగా ఉందని వేంకటేశ్వరరావు అలియాస్ ఇంద్ర విలేకరులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన్ను పలువురు అభినందించారు. జీవితంలో మరెన్నో అవార్డులను సొంతం చేసుకోవాలని వారు ఆకాంక్షించారు.

# పిల్లలకు పోషణ పక్వాడ కార్యక్రమం

**పెదనందిపాడు, మార్చి 25, ప్రభాతవార్త :** పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా పెదనందిపాడు మండల పరిధిలోని గోరిజవోలు గుంటపాలెం జడ్పిహెచ్ హైసూ ్కల్లో పోషణ పకా ్వడ కార్యక్రమం ద్వారా చర్చించిన విషయాలు చిరుధాన్యాల్లో ప్రాముఖ్యత గురించి తెలియజేయడం జరిగింది. వారంలో



కనీసం రెండు రోజులు మునగాకును తినాలని అన్నం తినే మొదటి ముద్దలో మునగాకు పౌడర్ ను కలుపుకొని తినాలని తెలియజేశారు. ప్రతి గృహంలో మునగాకు, కరివేపాకును పౌడర్ రూపంలో ఆహార పదార్థాల్లో వాడాలని తెలిపారు. ఆహార పదార్థాల్లో ఉప్పు వాడకండి తగ్గించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హైసూ ్కల్ హెచ్ఎం జి లీలా కుమారి, ఏ.శ్రీనివాసరావు, స్కూల్ స్టాఫ్ కె.సంతోష్, ఆశా కార్యకర్తలు భవాని, మేరీ రాయపాడు, గోరిజవోలు గుంట పాలెం, వరగాని అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొని నిర్వహించారు.

# విద్యార్థులకు ఆల్కాలైన్ వాటర్ సదుపాయం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 25, ప్రభాతవార్త :** విశ్వవిద్యాలయంలోని విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనలో బాగంగా వసతి గృహాల్లో బాలికలకు స్వచ్ఛమైన నాణ్యత కలిగిన రోగనిరోధక శక్తిని పెంపొందించే తాగునీటి సదుపాయాన్ని ప్రారంభించారు. గతంలోనూ బాలుర వసతి గృహాల్లో ఈ అల్కాలైన్ నీటి వసతి కల్పించడం జరిగింది. ఈ ప్లాంటుకి దాదాపుగా 20సంవత్సరాలపాటు నిర్వహణా వ్యయం కూడా ఉండదని పేర్కొన్నారు. రూ. 4లక్షల



వ్యయంతో విద్యార్థులకు నాణ్యమైన అల్కాలైన్ తాగునీరు అందించే కార్యక్రమం తలపెట్టడం హర్షణీయమని విశ్వవిద్యాలయ విద్యారు ్థలు ఆనందం వ్యక్తంచేశారు. విద్యార్థుల విద్యాఆరోగ్య ఉమ్మడి పరిరక్షణకై ఉపకులపతి నిరంతరం శ్రమిస్తున్నారని విశ్వవిద్యాలయ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది హర్షం వ్యక్తంచేస్తున్నారు. రాష్ట్రంలోని మరే ఇతర విశ్వవిద్యాలయంలోనూ ఇలాంటి మంచినీటి సదుపాయం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ కరుణ, ఓఎస్‌డి సునీత, వార్డెన్ వెంకటరత్నమ్మ, కుమార్ రాజ, డిఈఈ సుబ్బారావులు పాల్గొన్నారు.

# నల్లమడ రైతు సంఘం నిరాహార దీక్ష

**పెదనందిపాడు, మార్చి 25, ప్రభాతవార్త :** నల్లమడ రైతులు చేస్తున్న పెదనందిపాడు మండల పరిధిలోని పాతబస్టాండ్ సెంటర్లో గుంటూరు హైలెవల్ ఛానల్ బడ్జెట్‌లో నిధులు కేటాయించక పోవడంపై నల్లమడ రైతు ఆధ్వర్యంలో రైతు నిరాహార దీక్ష శనివారం ప్రారంభించారు. దీక్షలో 40మంది రైతులు మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమంలో దళిత బహుజన జేపిసి కన్వీనర్ చిలకా బసవయ్య మాట్లాడుతూ గుంటూరు హైలెవల్ ఛానల్‌ను పొడిగించమని 80ఏళ్ళుగా ఉద్యమం చేస్తున్నారు. కృష్ణానది నుండి ఇక్కకు 50కిమీ దూరం అన్నపూర్ణ అని పేరు చెప్పుకునే అటువంటి ఆంధ్రరాష్ట్రంలో ఉన్నామా మనం లేదా ఇక్కడ సుమారు 50వేల ఎకరాలు సాగునీరు తాగునీరు ఇచ్చే అటువంటి చానల్‌ను ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తుంది. రైతు వ్యతిరేక విధానాలను ఈ ప్రభుత్వం మార్చుకోకపోతే రానున్న రోజుల్లో జగన్మోహనరెడ్డి ప్రభుత్వానికి రైతులంతా చరమ గీతం పాడతారు. గుంటూరు చానల్ కోసం రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశంలో రూ.300కోట్లు విడుదల చేయాలని లేదంటే నల్లమడ రైతులతో కలసి ఎంతటి పోరాటానికైనా సిద్ధమే అని అన్నారు. కార్యక్రమంలో మాజీమంత్రి వడ్డే శోభనాదీశ్వరరావు, గుంటూరు జిల్లా జనసేన నాయకులు గాదె వెంకటరావు, మాజీ ఎంపిటీసీ నర్రా బాలకృష్ణ, నల్లమడ రైతు సంఘం నాయకులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# సమర్థ వినియోగ సూత్రాలు పాటిస్తేనే నేటి,రేపటి తరానికి నీటిభరోసా

**గుంటూరు కల్చరల్, మార్చి 25, ప్రభాతవార్త :**

ప్రతి ఒక్కరికీ సురక్షితమైన తాగునీరు సులువుగా అందుబాటులో ఉండేలా స్థిరమైన పరిష్కారాలను కనుకొనటం చాలా అవసరమని సమర్థ వినియోగసూత్రాలు పాటించి నేటి, రేపటి తరానికి నీటి భరోసా ఇవ్వాల్సి ఉందని అవగాహన సంస్థ నిర్వహించిన ప్రపంచ జల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో నీటి విషయాల విశ్లేషకులు ఆర్.వి.సింగరయ్య మాట్లాడుతూ భవిష్యత్తులో నీటి కొరత పెరగకూడదంటే ప్రతి ఒక్కరూ అవసరాలకు అనుగుణంగా నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. వ్యర్థజలాలలను చెరువులు, నదుల్లోకి వదులుతున్న కర్మాగారాలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ద్వారా నీటికాలుష్యాన్ని నివారించవచ్చన్నారు. అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ కురిసే ప్రతినీటి బొట్టు ఒడిసిపట్టి సమర్థంగా వినియోగించటం, విస్తృతంగా మొక్కలను పెంచటం పెద్దఎత్తున సాగాలన్నారు. పర్యావరణ ప్రచారకులు ఆర్.వెంకటరత్నం మాట్లాడుతూ నీటి సరఫరా పారిశుద్ధ్య వ్యవస్థల కోసం మౌలిక సదుపాయాలపై పెట్టుబడి, నీటి నిర్వహణను మెరుగు పర్చటం అత్యవశ్యకమన్నారు. కార్యక్రమంలో వాణిజ్యవేత్త వెంకటరత్నం, తదితరులు ప్రసంగించారు.

# దళిత గిరిజనుల అభివృద్ధే ధ్యేయం

**గుంటూరు విద్య, మార్చి 25, ప్రభాతవార్త :** డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ స్ఫూర్తితో దళిత, గిరిజనుల సమగ్రాభివృద్ధి సాధన ధ్యేయంతో ముందుకు సాగాలని దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వినయ్‌కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక ఓ హోటల్లో దళిత బహుజన రిసోర్స్ సెంటర్, దళిత గిరిజన బడ్జెట్ వాచ్ సంయుక్తంగా నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ దళిత గిరిజనుల సమగ్రాభివృద్ధిపై నిర్వహించిన రాష్ట్రస్థాయి సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. దళిత నాయకులు, ఉద్యమ సంస్థలు



తమ గమనంపై ఆత్మపరిశీలన చేసుకొని అంబేడ్కర్ ఉద్యమ పునర్నిర్మాణానికి కృషిచేయాలని దళిత గిరిజన బడ్జెట్ వాచ్ రాష్ట్ర కన్వీనర్ అల్లాడి దేవకుమార్ మాట్లాడుతూ దశాబ్ధకాలం కష్టించి సాధించిన ఎస్సీ, ఎస్టీ, సబ్‌ప్లాన్ చట్టాన్ని పటిష్టంగా అమలుచేస్తున్నందుకు దళిత గిరిజనులందరూ పార్టీలకు అతీతంగా సమైక్యంగా ఆర్థిక పరిస్థితులను అర ్ధం చేసుకొని వ్యక్తులుగా సమూహాలుగా అభివృద్ధి చెందడానికి కార్యాచరణను రూపొందించుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం కాలపరిమితిని మరోక 10సంవత్సరాల పాటు పొడిగించడంలో దళిత గిరిజన బడ్జెట్ వాచ్ చేసిన కృషిపై రూపొందించిన బుక్‌లెట్‌ను ఈ సందర ్భంగా ఆవిష్కరించారు. ఈ సదస్సులో 7జిల్లాల నుండి 150మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

# జైలు పిలుస్తోంది, జగన్ రెడీగా ఉండు

- పెట్టిన ఇబ్బందులు మరచిపోం వడ్డీతో చెల్లిస్తాం
- ఎక్కువ కేసులు ఉన్నవారికే పార్టీలో పెద్ద పీట
- పాత మద్యం విధానాన్ని తీసుకువస్తాం

**శ్రీసత్యసాయి జిల్లా, మార్చి 25, ప్రభాతవార్త ప్రతినిధి:** అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ అయిన మిష్టర్ జగన్ జైలు పిలుస్తోంది... రెడీగా ఉండూ అంటూ యువగళం పాదయాత్ర బహిరంగ సభలో తెలుగుదేశం పార్టీ జాతీయప్రధాన కార్యదర్శి నారాలోకేష్ వ్యాఖ్యానించారు. శనివారం శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గంలోని



ఓబుళదేవర చెరువు మండల కేంద్రం సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, నాలుగు సంవత్సరాలలో తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలకు పెట్టిన ఇబ్బందులను మరచిపోయేది లేదని, అధికారంలోకి రాగానే వడ్డీతో సహా చెల్లించి తీరుతామన్నారు. అరాచక ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించారని, ఎవరిపై ఎక్కువ కేసులు ఉన్నాయో అలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్న వారికే పార్టీలో పెద్ద పీట వేస్తామన్నారు. ప్రస్తుతం నాణ్యత లేని మద్యం విధానంతో చాలా మంది అనారోగ్యం పాలౌతున్నారని, తాము అధికారంలోకి రాగానే పాత మద్యం విధానాన్ని తీసుకువస్తామన్నారు. జగన్ అభద్రతా భావంతో ఎవరినీ నమ్మడం లేదన్నారు. జగన్ పతనం నెల్లూరు నుండే ప్రారంభమైందన్నారు. గంజాయిసరఫరాకు రాష్ట్రాన్ని కేంద్ర బిందువుగా మార్చారన్నారు. యుగళం పాదయాత్ర తాడేపల్లి ప్యాలెస్‌నే కదిలిస్తోందన్నారు. అధికారంలోకి రాగానే సామాన్యులపై పడిన భారాన్ని తగ్గించే విధంగా నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించేందుకు కృసి చేస్తామన్నారు. పడించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని, రైతన్నకు అండగా ఉంటామన్న భరోసాను ఇచ్చారు. మోటార్లకు మీటర్లు బిగించే ఈ ప్రభుత్వ విధానాన్ని తాము అధికారంలోకి రాగానే దానిని రద్దు చేస్తామన్నారు. ప్రతి యేటా జనవరిలో జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేస్తామన్నారు. నిరుద్యోగులపై అభిమానం లేదని, సహచరులైన ఖైదీలపైన ఆయనకు అభిమానమన్నారు. భయం నా బయోడేటాలో లేదని, ఇక తగ్గేదే లేదని లోకేష్ సవాల్ విసిరారు. ఉమ్మడి అనంతపురం జిల్లా వాసులు ఎన్‌టిఆర్ నుండి నేటి మా ముద్దుల మామయ్య వరకు ఆదరించి అండగా నిలిచారన్నారు. భగవాన్ సత్యసాయి బాబా జన్మించిన పుట్ట ప్రాంతాన్ని తాము అధికారంలోకి రాగానే పర్యాటకంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారం చేజిక్కించుకోవడం ఖాయమన్నారు. ఉన్మాదుడైన జగన్‌పై మేమేకాదు మీరందరూ పోరటం చేసి రాష్ట్రాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డిని చేసేందుకు కీలక పాత్ర వహించిన రెడ్డికులస్తులకు న్యాయం జరిగిందా? అని ప్రశ్నించారు.

ఎన్నికల ముందు యువతకు ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ఎన్నికల ప్రణాళికలో మెగా డిఎస్‌సిని విడుదల చేస్తానని ప్రకటించిన జగన్ నేటికి డిఎస్‌సి ఊసే ఎత్తడం లేదన్నారు. బిసిల రక్షణ, సంక్షేమం కోసం ప్రత్యేక చట్టం తెస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ప్రజాధనం దోపిడీలో దిట్ట అని, పుట్టపర్తిలోని ఓ బిల్డర్ వద్ద భవన నిర్మాణాల అనుమతి కోసం కోటి 50 లక్షల రూపాయలు దొబ్బాడని ఆరోపించారు.

పుట్టపర్తి పరిసర ప్రాంతాలలో ఏ లే ఔట్ వేయాలన్నా దుద్దుకుంట కాదు దోపిడి కుంట శ్రీదర్ రెడ్డి అనుమతి పొందాల్సిన దుస్థితి విచారకరమన్నారు.

# కేంద్రం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి



## - ప్రభుత్వ మీడియా సంస్థల అధికారులతో కేంద్రమంత్రి మురుగన్

**తిరుపతి,మార్చి 25ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోని ప్రజలకోసం ముఖ్యంగా పేదల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను కేంద్రం అమలుచేస్తోందని, వీటిని విస్తృత ప్రచారంతో ప్రజలకు చేర్చాల్సిన అవసరం ఉందని కేంద్రసమాచార ప్రసార,మత్స్య,పాడిపరిశ్రమలశాఖ మంత్రి డాక్టర్ ఎల్.మురుగన్ సూచించారు. విస్తృత ప్రచారం వల్ల ఎక్కువమంది ప్రజలు ఈ పథకాలను ఉపయోగించుకుంటారని అన్నారు. శనివారం తిరుపతిలో ఆకాశవాణి, దూరదర్శన్, సెంట్రల్ బ్యూరోఆఫ్ కమ్యూనికేషన్, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో అధికారులతో కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్షించారు. కేంద్ర సంక్షేమ కార్యక్రమాలకు విస్తృత ప్రసారం చేయాలని, ఆకాశవాణి, దూరదర్శన్ ప్రచారంపై వివిధ రకాల కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువకావాలన్నారు. ప్రచారాల ద్వారా ప్రజలకు గరిష్ట ప్రయోజనం లబ్దిదారులకు చేరుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జనపనార పరిశ్రమను ప్రోత్సహించేందుకు ,ప్రభుత్వం జూట్ ప్యాకేజింగ్ మెటీరియల్స్ చట్టం అమలుచేయాలని గుర్తుచేశారు.

అన్ని వర్గాల ప్రజలకు కేంద్రం అమలుచేస్తున్న పథకాలను మరింత చేరువచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఆకాశవాణి డైరెక్టర్ ఎం.బాలసుబ్రమణ్యం, దూరదర్శన్ కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ కె.ఉమ, కడప సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ డిప్యూటీ డైరెక్టర్ ఎం.శివహరినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకళాసుధ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు



హాస్యనటుడు ఆలీకి ఉగాది పురస్కారం అందజేస్తున్న నరసింహన్

**చెన్నై, మార్చి 25 ప్రభాతవార్త :** శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ శోభకృత ఉగాది నామ సంవత్సర వేడుకలు చెన్నై, మ్యూజిక్ అకాడమీలో ఇటీవల ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ ముఖ్య అతిథిగాను, విశిష్ట అతిథులుగా ప్రముఖ సినీ నేపథ్య గాయని పి.సుశీల, హాస్యనటుడు ఆలీ, ప్రముఖ నిర్మాత వై.రవిశంకర్, సౌత్ ఈస్ట్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ ముప్పా పద్మయ్య తరపున ఆయన కుమారుడు ముప్పా మహేష్ హాజరయ్యారు. వీరందరినీ శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ ఘనంగా సన్మానించింది. ఈ వేడుకల్లో విశిష్ట పురస్కార్ అవార్డును ప్రముఖ పారిశ్రామికవేత్త, ఎన్నారై, తానా ఫౌండేషన్ కార్యదర్శి వల్లేపల్లి శశికాంత్, సంగీత మొబైల్స్ ఎండీ ఎల్.సుభాష్ చంద్ర, జీవిత సాఫల్య అవార్డును ప్రసాద్ ఫిల్మ్ ల్యాబొరేటరీ ప్రైవేట్ లిమిటెడ్ తరపున సాయిప్రసాద్ అందుకున్నారు. సినీ రంగం నుంచి ఉత్తమ నటుడు, ఉత్తమ చిత్రం (బింబిసార) అవార్డును నందమూరి కళ్యాణ్‌రామ్ స్వీకరించారు. బాపు బొమ్మ అవార్డును సినీనటి ఈశ్వరీరావు, బాపు-రమణ అవార్డును దర్శకుడు హను రావిపూడి, మహిళా రత్న అవార్డును డాక్టర్ స్వర్ణలత, ఆర్‌ఆర్‌ఆర్ చిత్రానికి ఉత్తమ నిర్మాత అవార్డును డీవీవీ దానయ్య, లతా మంగేష్కర్ అవార్డును మహిళా సంగీత దర్శకురాలు ఎంఎం శ్రీలేఖ, వీఎస్ఆర్ స్వామి పురస్కారాన్ని మేజర్ సినిమా డీఓపీ వంశీ పచ్చిపులుసు అందుకున్నారు. కార్యక్రమంలో హాస్య నటుడు ఆలీ మాట్లాడుతూ ఈ వేదికపై పదేళ్ల క్రితం వెయ్యి చిత్రాలు పూర్తయిన సందర్భంగా వెంకయ్యనాయుడు చేతుల మీదుగా వెండి కిరీటంతో సత్కరించారని, ఇప్పటివరకూ 1125 చిత్రాల్లో నటించానని గుర్తు చేసుకున్నారు. ఇన్ని చిత్రాలు చేసే అవకాశాన్ని తెలుగు చిత్ర పరిశ్రమ నాకు కల్పించిందన్నారు.

ఈ రోడ్లపై సైకిల్ తొక్కుతూ ఈ మ్యూజిక్ అకాడమీలో అవార్డు తీసుకోగలనా? అని అనుకునేవాడినని, ఇప్పుడు ఇక్కడకు కారులో వచ్చి ఈ అవార్డును తీసుకోవడం తన తల్లిదండ్రుల పూర్వజన్మ సుకృతమని తెలిపారు. కార్యక్రమంలో ముందుగా అశ్వినీశాస్త్రి, రోహిణీశాస్త్రి వేద ఆశీర్వచనం పఠనం చేయగా, ఘంటసాల సావిత్రి శివకుమార్ ప్రార్థనా గీతాన్ని ఆలపించగా, కళాసుధ వ్యవస్థాపకులు బేతిరెడ్డి శ్రీనివాస్ నేతృత్వం వహించారు.

# నెప్పలిలో బాధితులకు తానా సభ్యుల దాతృత్వం

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగర సమీపంలోని నెప్పల్లి గ్రామంలో తానా సభ్యులు దాతృత్వం చూపించారు. నెప్పల్లి గ్రామంలో విద్యుత్తు షార్ట్ సర్క్యుట్ కారణంగా ఇల్లు కాలిపోయిన గోర్ల భవాని కుటుంబానికి అదే గ్రామానికి చెందిన చలసాని నాగమణి ఫౌండేషన్,అమ్మాజీ చారిటబుల్ ట్రస్ట్ అరుణ్ ప్రసాద్ సహకారంతో అమెరికా చికాగో నగరానికి చెందిన తానా సభ్యులు శ్రీమేమ కానూరు, సందీప్ వెల్లంపల్లి రూ.15వేల ఆర్థిక సహాయం అందించారు.గ్రామానికి చెందిన ఈడ్పుగంటివి కిరణ్‌తో సహా పలువురు విద్యార్థులకు రూ.30వేలను అందించారు.నల్లూరి కిరణ్,వల్లభనేని శివ,ట్రస్టు సభ్యులు ఆళ్ళ శ్రీనివాసరెడ్డి,కొండవీటిఇ రత్నబాబు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విఆర్వోలపై మారని అధికారుల తీరు

## విఆర్వో రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు

**విజయవాడ, మార్చి 25, ప్రభాతవార్త :** కొంతమంది అధికారుల తీరుపై రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారులను పనులు చేయమంటారు గాని వారికి కావాల్సిన మౌలిక వసతులు కల్పించకుండా అటు రీసర్వే, ఇటు రోజువారి విధులతో విఆర్వోలను, అధికారులు ఈ మధ్యకాలంలో విధులు చేస్తున్న చోటు నుండి 100 కిలోమీటర్ల దూర ప్రాంతాలకు రీసర్వే పేరుతో డిప్యుటేషన్ చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారు. పనిచేస్తున్న గ్రామాల్లో ప్రస్తుతం ఎఫ్‌పిఓఎల్‌ఆర్ రీసర్వే వర్క్ జరుగుతున్నా వేరే గ్రామాల్లో విఆర్వోలు లేరని డిప్యుటేషన్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రెండున్నర సంవత్సరాలుగా రూ.15వేల రూపాయలతో విధులు నిర్వహిస్తూ ఆర్థికంగా మానసికంగా ఇబ్బందులు పడుతున్నా, ముందుగా పెట్టుబడి పెట్టి పనులు చేయాలని వేదిస్తున్నా, విధులు నిర్వహిస్తున్న వారికి ఒక్క రూపాయి ఇవ్వకుండా కిందిస్థాయిలో అధికారులు చేస్తున్న వత్తిడిపై గ్రేడ్-2 విఆర్‌వోలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. 13 జీవో ప్రకారం, సర్వే ఎగ్జామ్ మరియు సిపిటి పాస్ అయినవారికి రూల్స ప్రకారం రిజల్ట్స్ వచ్చి కూడా సుమారు 3 నెలలైన గ్రేడ్-2 విఆర్వోలకు ప్రొబేషన్‌పై కొంత మంది అధికారులు ఆదేశాలు వస్తే కాని ప్రొబేషన్ చేయమని ఇబ్బందులకు గురిచేస్తున్నారని రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల తీరు ఇలాగే ఉంటే సమస్యలపై ఉద్యమానికి పిలుపునిస్తామని రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలనాయుడు తెలియచేశారు.

# రాష్ట్రంలో రెండేళ్లలో స్టార్టప్ రిజిస్ట్రేషన్ 65శాతానికి పెరిగాయి

## - కేంద్ర,వాణిజ్య పరిశ్రమల మంత్రి సోమ్‌ప్రకాష్

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీలో రెండేళ్ళలో స్టార్టప్ రిజిస్ట్రేషన్ 65శాతానికి పెరిగిందని కేంద్ర,వాణిజ్య పరిశ్రమలశాఖా మంత్రి శ్రీసోమ్‌ప్రకాష్ తెలిపారు.రాజ్యసభలో వైకాంగ్రెస్ పార్టీ ఎంపీ పరిమళ్ నత్వాని శనివారం అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి బదులిస్తూ 2020-22లో 231 నుండి 382కు పెరిగింది. జాతీయ స్థాయిలో పరిశ్రమల ప్రోత్సాహం, అంతర్గత వాణిజ్య విభాగం (డిపిఐఐటి) ద్వారా స్టార్టప్‌లుగా గుర్తించబడిన సంఖ్య 2020-22లో 14చ498 నుండి 26,542కి పెరిగిందని వాణిజ్య,పరిశ్రమల శాఖ సహాయ



ఎంపి పరిమళ్ నత్వాని

మంత్రి శ్రీసోమ్ ప్రకాష్ వివరించారు. ఏపీలో స్టార్టప్ సంఖ్య గణనీయంగా పెరుగుతున్న విషయం తెలిసింది. పారిశ్రామికంగాను రాష్ట్రం వైపు. జాతీయ బ్రాండెడ్ కంపెనీ, పారిశ్రామిక సంస్థలు ఆసక్తిచూపిస్తున్నాయి. ఈ నెల3,4 తేదిల్లో విశాఖలో జరిగిన జీఐసీలో సీఎం జగన్‌తో పలు జాతీయ అంతర్జాతీయ సంస్థలు చర్చించాయి. అంబానీ కంపెనీ పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చింది. 380కి పైగా రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయులు చేసుకున్నాయి. దాదాపు ఈ కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పట్టేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం స్థలం,ఇతర మౌలిక,రవాణా సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తుంది.ఇక స్టార్టప్ రిజిస్ట్రేషన్స్ చేస్తున్న వారిలో తెలుగు,రాష్ట్రాలకు చెందిన ఔత్సాహికులు ఉండట విశేషం.

# మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు ఇంటికి సిఐడి పోలీసులు

**విశాఖపట్నం, మార్చి 25, ప్రభాతవార్త** మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు ఇంటికి సీఐడి పోలీసులు రావడంతో మరోసారి నర్సీపట్నంలో రాజకీయ వేడి మొదలైంది. శనివారం నర్సీపట్నం సీఐడీ పోలీసులు చేరుకున్నారు. చింతకాయల అయ్యన్నపాత్రుడు ఇంటికి మంగళగిరి సిఐడి పోలీసులు గతంలో కేసు నమోదు చేశారు. చింతకాయల విజయ్ ఇంటి వద్ద లేకపోవడం అయ్యన్నపాత్రుని కలిసి మాట్లాడుతున్నారు. మరికొంత పూర్తి సమాచారం తెలియాల్సి వుంది.





# ఆయుర్వేద ఫార్మశీ నుంచి 314 నూతన ఔషధ ఉత్పత్తులు

## - జెఇఒ సదాభార్గవి

**తిరుమల,మార్చి 25ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధీనంలోని చంద్రగిరి నరసింగాపురంలో ఆయుర్వేద ఫార్మశీ నుంచి 314 నూతన ఔషధ ఉత్పత్తులుకోసం కసరత్తు జరుగుతున్నట్లు టిటిడి జెఇఒ సదాభార్గవి తెలిపారు. మొదటి విడతగా 10 రకాల ఔషదాలు తయారుచేయానికి అత్యాధునిక యంత్రాలతో ఏర్పాటుచేసిన నూతన షెడ్‌ను ఈనెలాఖరుకు అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. రోగులకు ఆధునిక వైద్యం అందించడానికి అదనంగా 314 రకాల ఔషధాలు తయారుచేయాలని యాజమాన్యం నిర్ణయించిందన్నారు. ఇందుకు అనుగుణంగా 5కోట్లరూపాయలతో ఫార్మసీని అభివృద్ధి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. టిటిడి సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇలు సత్యనారాయణ, వేంకటేశ్వర్లు,ఆయుర్వేదకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మురళీకృష్ణ, ఆయుర్వేద ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రేణుదీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# కాచిగూడ-డోన్ రైలు మార్గంలో వంద శాతం పూర్తయిన విద్యుదీకరణ

## సికింద్రాబాద్-బెంగుళూరు ప్రధాన రైలు మార్గం విద్యుదీకరణతో

## కాచిగూడ-బెంగుళూరు మధ్య వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను నడిపేందుకు సన్నాహాలు

**గుంతకల్లు రైల్వే, మార్చి 25 ప్రభాతవార్త** డీజల్ వినియోగాన్ని తగ్గించి, కార్బన్ ఉద్గారాలను నికర సున్నా లక్ష్యాన్ని చేరుకునే క్రమంలో యుద్ద ప్రాతిపాదకన చేపట్టిన విద్యుదీకరణ ప్రాజెక్టు పనులు తెలుగు రాష్ట్రాల్లోని కీలకమైన కాచిగూడ-డోన్ సెక్షన్‌లో వంద శాతం పూర్తఅయ్యాయి. దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో మన్మాడ్-ముద్ఖేడ్-డోన్‌ల మధ్య 769 రూట్ కిలోమీటర్ల విద్యుత్ రైలు మార్గం పనులను చేపట్టేందుకు రైల్వే బోర్డు 2018-19 వార్షిక బడ్జెట్‌లో రూ.916.07 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. అప్పటికే పూర్తైన సికింద్రాబాద్-ఫలక్‌నుమా-ఉందానగర్- మహబూబ్ నగర్ నగర్ సెక్షన్‌ను మినహాయించి, మహబూబ్ నగర్-డోన్‌ల మధ్య విద్యుదీకరణ ప్రాజెక్టు పనులను చేపట్టారు. ఇందులో భాగంగా ఈ ప్రాజెక్టును అలహాబాద్‌లోని కేంద్ర రైల్వే విద్యుదీకరణ సంస్థ (కోర్), సికింద్రాబాద్ ప్రాజెక్టు యూనిట్ బృందం తొలుత, డోన్-కర్నూలుల మధ్య 54 రూట్ కిలోమీటర్లను, మహబూబ్ నగర్-గద్వాల మధ్య 73 రూట్‌కిలోమీటర్ల విద్యుత్ రైలు మార్గం పనులను పూర్తి చేసి, తాజాగా గద్వాల-కర్నూలుల మధ్య మరో 54 రూట్ కిలోమీటర్ల విద్యుత్ రైలు మార్గం పనులను పూర్తి చేసింది. ఈప్రాజెక్టులో జీవనదులైన కృష్ణా, తుంగభద్ర నదులతోపాటు వనపర్తి, వెల్దుర్తి డోన్‌ల వద్ద గల వంతెనలు ఉండటం విశేషం. రైల్వే జోనల్ పిసిఇఇ పిడి.మిశ్రా, కోర్ సంస్థకు చెందిన సంబంధిత ఉన్నతాధికారుల బృందం శనివారం గద్వాల-కర్నూలు మధ్య విస్తృత తనిఖీలు నిర్వహించింది. నిర్ణీత కాల వ్యవధిలోగా గద్వాల-కర్నూలు ప్రాజెక్టు పనులను పూర్తి చేయడం పట్ల అధికారుల బృందం సంతృప్తి వ్యక్తం చేసింది. ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటక రాష్ట్ర రాజధానిలైన సికింద్రాబాద్-డోన్-ధర్మవరం-బెంగుళూరు ప్రధాన రైలు మార్గంలో విద్యుదీకరణ పూర్తికావడంతో ఈ మార్గం మీదుగా సికింద్రాబాద్/కాచిగూడ-బెంగుళూరు మధ్య వందేభారత్ హై స్పీడ్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను నడిపేందుకు సంబంధిత ఉన్నతాధికారులు కార్యచరణ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు రైల్వే వర్గాల సమాచారం.



గద్వాల-కర్నూలు రైలు మార్గంలో తుంగభద్రనది బ్రిడ్జిపైన పూర్తైన విద్యుత్ రైలు మార్గం పనులను తనిఖీ చేస్తున్న పిసిఇఇ పిడి మిశ్రా బృందం

# శబరిమలలో పిల్లలకు, మహిళలకు ప్రత్యేక క్యూ

## ట్రావెంకోర్ దేవస్థానం అధ్యక్షుడు అనంతగోపన్ హామీ

**రాజంపేట అర్బన్, మార్చి 25 ప్రభాతవార్త** వచ్చే యేదాది అయ్యప్పస్వామి మండల, పూజ మకరవిళక్కు సీజన్లలో పిల్లలకు, మహిళలకు, వికలాంగులకు ప్రత్యేక క్యూ ఏర్పాటు చేసేందుకు కేరళ ట్రావంకోర్ దేవస్వామ్ బోర్డు ఛైర్మన్ అనంతగోపన్ హామీ ఇచ్చినట్లు అఖిలభారత అయ్యప్ప ప్రచారసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏనుగుల బాలాంజనేయులు తెలిపారు. శనివారం ముంబైలోని శ్రీ హరిహరపుత్ర భజన సమాజ్ ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి సమాచార కేంద్రాన్ని ట్రావంకోర్ ప్రారంభించింది. ఈ సందర్భంగా బోర్డు అధ్యక్షున్ని బాలాంజనేయులును కలిసి అయ్యప్ప భక్తులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించారు. అందుకు స్పందించిన ట్రావంకోర్ దేవస్వామ్ బోర్డు అధ్యక్షులు అనంతగోపన్ స్పందించి వచ్చే సీజన్‌లో ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేస్తామని ప్రకటించినట్లు తెలిపారు. భక్తులకు ఆన్‌లైన్ ద్వారా గదులను పొందేందుకు ఏర్పాట్లు చేస్తామన్నారు. మకరవిళక్కు(మకర జ్యోతి దర్శనం) సమయంలో 100 గదులను ఆన్‌లైన్ ద్వారా అందుబాటులో ఉంచేవారమని, వచ్చే సీజన్‌లో ఈ సంఖ్యను మరింత పెంచి భక్తులకు గదులను అందుబాటులోకి తీసుకువస్తామని ఛైర్మన్ చెప్పినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎబిఎపి జాతీయ అధ్యక్షులు అయ్యప్పదాస్, రాష్ట్ర అధ్యక్షుడు హరిప్రసాద్, తెలంగాణ అధ్యక్షుడు తిరుమలరావు, హరిహరపుత్ర భజనసమాజ్ అధ్యక్షుడు జయంత్‌లాపి స్రయా తదితరులు పాల్గొన్నారు.



ట్రావెంకోర్ దేవస్థానంబోర్డు ఛైర్మన్ అనంతగోపన్‌తో మాట్లాడుతున్న ఎబిఎపి జాతీయ కార్యదర్శి బాలు

# గుట్కా తదితర పొగాకు ఉత్పత్తులను నిషేధించే అధికారం ఆహారభద్రత కమీషనర్‌కు లేదు

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** గుట్కా,పాన్‌మసాలా తదితర పొగాకు ఉత్పత్తుల తయారీ, నిల్వ,విక్రయం,సరఫరా,పంపిణీ తదితరాలను నిషేదించే అధికారం ఆహార భద్రత కమీషనర్‌కు లేదని హైకోర్టు స్పష్టం చేసింది. పొగాకు,పొగాకు ఉత్పత్తులు “ఆహారం” నిర్వచన పరిధిలోకి రావని హైకోర్టు వెల్లడించింది.ఎఫ్ఎస్ఎస్ఏ కింద పొగాకు ఉత్పత్తుల తయారీ,అమ్మకాలు తదితరాలను నియంత్రించే అధికారం మా త్రమే కమీషనర్ ఉందని హైకోర్టు వ్యాఖ్యానించింది.నిషేదం విధించే అధికారం లేదని తెలిపింది. కమీషనర్ ఇచ్చిన నోటిఫికేషన్‌ను కొట్టేసింది.హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా,న్యాయమూర్తి జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులుతో కూడిన ధర్మాసనం తీర్పు చెప్పింది.సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి పొగాకు ఉత్పత్తు కేంద్ర ప్రభుత్వ చట్టపరిధిలోకి వస్తాయన్నారు.అందువల్ల ఆహార భద్రత కమీషనర్ జారీ చేసిన నోటిఫికేషన్ చట్టవిరుద్దమంటూ వ్యాపారులు పిటిషన్లు దాఖలు చేసారు.

# 28న ఆంధ్రా షిర్డీ ముత్యాలంపాడు సాయిబాబాకు కోటి రుద్రాభిషేకం

**విజయవాడ, మార్చి 25, ప్రభాతవార్త :** ఆంధ్రా షిర్డీ ముత్యాలంపాడు సాయిబాబా మందిరంలో మంగళవారం షిర్డీ సాయి మందిరం నుండి వచ్చిన పూజారులచే తెల్లవారుఝాము 3 గంటలకు బాబా వారికి కాగడా హారతి, 4 గంటలకు భక్తులచే అభిషేకము, 4.15లకు గణపతి పూజ, పుణ్యాహవచనము మండపారాధన తదుపరి మహన్యాస పారాయణం, రుద్రాక్ష అభిషేకం ప్రారంభం, ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు రుద్రహోమం, గణపతి, లక్ష్మీగణపతి, నవగ్రహ హోమం, ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు చండీ హోమం, ఉదయం 10 గంటలకు విశాఖ శ్రీ శారదా పీఠ స్వామిజీచే రుద్రాక్షల అభిషేకం, బాబా వారికి రుద్రాక్ష మాలల సమర్పణ, ఉదయం 11 గంటలకు ఇంటర్‌నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారిచే అవార్డు ప్రధానము, మధ్యాహ్నం 12 గంటలకు షిర్డీ పూజారులచే మధ్యాహ్న హారతి, ఉదయం 10 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామీజీ, శ్రీశ్రీశ్రీ అష్టాక్షరీ స్వామీజీ, శ్రీశ్రీశ్రీవాసుదేవానందగిరి స్వామీజీ, శ్రీశ్రీశ్రీ మాతాజీ ప్రతిష్టానంద, శ్రీశ్రీశ్రీ నంబూరు మాతాజీ, శ్రీశ్రీశ్రీ తుళ్లూరు స్వామీజీ మరియు వేద విద్యార్థులచే రుద్రాక్ష అభిషేకాలు, సాయంత్రం 6.30, రాత్రి 11 గంటలకు షిర్డీ పూజారులచే సంధ్యా హారతి, ఉదయం 10 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు 28,29,30 తేదీల్లో ఆలయ సమయాల్లో సుమారు లక్ష మందికి నిరంతర అన్న ప్రసాద వితరణ, 29, 30 తేదీల్లో రుద్రాక్షలతో నిండిన బాబా వారి దర్శనం, 29 నుండి కైంకర్యములు చెల్లించిన భక్తులకు రుద్రాక్ష మాలు అందచేయబడతాయని ఆలయ గౌరవ ప్రెసిడెంట్ పి.గౌతమ్‌రెడ్డి, ప్రెసిడెంట్ పి.లక్ష్మణరావు, జనరల్ సెక్రటరీ పి.మల్లయ్య తెలిపారు. కార్యక్రమమునకు దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారామ్, గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, ఇరిగేషన్ మంత్రి అంబటి రాంబాబు తదితర ప్రజా ప్రతినిధులు మరియు వివిధ శాఖల అధికారులు, వివిధ పార్టీ ప్రతినిధులు విచ్చేస్తారని కోశాధికారి ఎం.సత్యశ్రీహరి తెలిపారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఏపిఎస్ఎఫ్ఎల్ చైర్మన్, ఆలయ గౌరవ ప్రెసిడెంట్ పూనూరు గౌతమ్‌రెడ్డి

# రంగస్థల కళాకారులకు రంగస్థల పురస్కారాల ప్రదానం

**గుంటూరు కల్చరల్, మార్చి 25, (ప్రభాతవార్త) :** స్థానిక బృందావన్ గార్డెన్స్ లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై కళావిపంచి,హైదరాబాద్ ఆరాధన ఆర్ట్స్ అకాడమీ గుంటూరు వారి సంయుక్త నిర్వహణలో ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా సోమ,మంగళవారాల్లో నిర్వహించనున్న వేడుకల్లో రంగస్థలానికి విశేష సేవలను అందించిన,అందిస్తున్న విశిష్ట కళాకారులకు రంగస్థల పురస్కారాలను అందిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా నిర్వహించనున్న సభా కార్యక్రమాలకు అనేకమంది ప్రముఖులు పాల్గొని కళాకారులను పురస్కారాలతో సత్కరిస్తారని ఆలయ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో కళావిపంచి అధ్యక్షులు బొప్పన నరసింహారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆరాధన ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు డి.తిరుమలేశ్వరరావు మాట్లాడుతూ గుర్రజాల,బళ్ళారి రాఘవ,సి.ఎస్.ఆర్ గరికపాటి రాజారావు,వనారస గోవిందరావు,రఘురామయ్య పురస్కారాలను వరికూటి శివప్రసాద్,యు.సుబ్బరాయశర్మ, ఎంపిఎల్ నరసింహారావు,కృష్ణేశ్వరరావు, ఎస్.ఆంజనేయులు నాయుడు,కె.వెంకటకృష్ణలకు అందించనున్నట్లు తెలిపారు.సభానంతరం చెరుకూరి సాంబశివరావు రచన,దర్శకత్వం వహించిన ఉషోదయ కళానికేతన్ వారిచే ప్రఖ్యాత నాటిక ప్రదర్శన జరుగుతుందన్నారు.మంగళవారం సాయంత్రం తొలుత అమృతలహరి థియేటర్ ఆర్ట్స్ గుంటూరు వారిచే నాన్నా-నేనొచ్చేస్తా నాటిక ప్రదర్శన జరుగుతుందని,అనంతరం సభాకార్యక్రమం ఉంటుందన్నారు.సభానంతరం ఏడుకొండలు,మాచర్ల వారిచే మయసభ ఏకపాత్రాభినయం ఉంటుందన్నారు.కళాకారులు,కళాభిమానులు,కళాపోషకులు,భక్తులు విశేషంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.సమావేశంలో జి.మల్లికార్జునరావు,జి.వి.జి.శంకర్ పాల్గొన్నారు.

# సిఎం నిర్ణయం అభినందనీయం

**గుంటూరు విద్య, మార్చి 25, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రతిపాదించినటువంటి దళిత క్రిస్టియన్స్ కి ఎస్సీ హోదా బిల్లు ఒక చారిత్రాత్మక నిర్ణయమని,శాసనసభ మొత్తం ఏకగ్రీవంగా ఆమోదించడం అభినందనీయమని ఏపి బిసి చైర్మన్ ఎలమంచిలి ప్రవీణ్ తదితరులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ఒక దళిత కుటుంబంలో ఇద్దరు బిడ్డలు ఉండి ఒకరు అదే మతంలో ఉండి,రెండవవాడు క్రైస్తవ్యాన్ని స్వీకరిస్తే ఈ రెండవ వానికి రిజర్వేషన్ వర్తించదని అదేవిధంగా దళితులకు వచ్చే రాయితీలు ఏవి ఆ రోజు నుండి రావని అనడం దుర్మార్గం అని పేర్కొన్నారు.అప్పటినుండి ఇప్పటివరకు ఏ ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం అన్యాయమన్నారు.నేనిప్పుడు రావడం నిజంగా దురదృష్టకరం అన్నారు.ఈనాటికి దళితుల పక్షాన నిలబడే ఒక గొప్ప మనస్సున్న ముఖ్యమంత్రిగా ఆంధ్ర రాష్ట్రానికి ఉండడం మరియు వారు చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని ముందుకు వెళ్లడం అభినందనీయమన్నారు.కులం పుట్టుకతో వస్తుంది మతం మధ్యలో వస్తుందని గుర్తించి అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి సుప్రీంకోర్టులో కూడా కేసులో ఇంప్లీడ్ అయి వాదనలు వినిపిస్తానని అనడం నిజంగా క్రైస్తవ లోకం మొత్తం జగన్మోహనరెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతుంది.ఈ నిర్ణయం పట్ల ఆంధ్రప్రదేశ్ బిషప్స్ కౌన్సిల్ ఏపిబిసి ధన్యవాదాలు తెలియజేస్తూ మీ మేలు ఏ దళిత క్రైస్తవుడు మరువడని ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్,రాష్ట్ర అధ్యక్షుడు బిషప్ బాలరాజు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిషప్ వానాల దేవిడ్‌రాజు కొనియాడారు.ఈనాడు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ప్రతి దళిత క్రైస్తవుడికి ఎస్సీ హోదా ఇయ్యాలని తీర్మానించిన ఈ నిర్ణయం మరియు ఈ దళిత క్రైస్తవ బిల్లు చరిత్రలో నిలిచిపోతుందని ఆకాంక్షించారు.కార్యక్రమంలో బిషప్ కౌన్సిల్ ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# బాలుడి కడుపునుంచి తాళం చెవి తొలగింపు

**గుంటూరు విద్య, మార్చి 25, ప్రభాతవార్త :** ఆటలు ఆడుకుంటూ తాళం చెవిని నోట్లో పెట్టుకొని మింగిన బాలుడి కడుపు నుంచి సకాలంలో తాళం చెవి బయటకు తీసిప్రాణాపాయ స్థితినుండి బాలుడ్ని కాపాడారు. శనివారం స్థానిక గుంటూరువారితోట లోని కేర్‌వెల్ సూపర్‌స్పెషాలిటీ హాస్పటల్లో జరిగిన విలేకరుల సమావేశంలో గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ షేక్ నాగూర్‌బాషా మీడియాకు వివరాలు వెల్లడించారు.ప్రకాశం జిల్లా బేస్తవారిపేట మండలం గంటాపురం గ్రామానికి చెందిన వడ్లమాని సుబ్బారావు మార్కాపురంలో హాస్టల్లో ఉంటూ 8వ తరగతి చదువుతున్నాడు.గతనెల 11న హాస్టల్లో తనకున్న పెట్టె తాళం చెవిని నోట్లోపెట్టుకుని ఆటలాడుతూ మింగేశాడు.సుమారు 40రోజులపాటు తాళం చెవి కడుపులోనే ఉండిపోయింది.గత 10రోజులుగా కడుపనొప్పి రావడంతో విద్యార్థి తండ్రి బాలసుబ్బయ్య శనివారం బాలుడ్ని గుంటూరు కేర్‌వెల్ ఆస్పత్రికి తీసుకొచ్చారు.కడుపులో ఉన్న తాళం చెవి మోషన్ ద్వారా బయటకు వస్తుందని,ఇన్ని రోజులు వేచి చూశామని,కానీ తాళం చెవి రాకపోవడంతోపాటు తీవ్రంగా కడుపు నొప్పి వస్తుందని విద్యార్థి తండ్రి డాక్టర్‌కు వివరించారు.డాక్టర్ నాగూర్‌భాషా వ్యాధి నిర్దారణ పరీక్షలు చేసి తాళం చెవి చిన్నపేగులో ఇరుక్కుపోయినట్లు గుర్తించారు.సాధారణంగా పొట్టలో కాకుండా చిన్నప్రేగుల్లో ఏదైనా వస్తువు ఇరుక్కుపోతే తప్పనిసరిగా పెద్ద ఆపరేషన్ చేయాల్సి వస్తుందన్నారు.అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తమ ఆస్పత్రిలో అందుబాటులో ఉండడంతో ఎండోస్కోపిక్ ద్వారా చిన్న పేగులో ఇరుక్కుపోయిన తాళం చెవిని కేవలం పది నిమిషాల వ్యవధిలో బయటకు తీశామన్నారు.సుమారు 40రోజులపాటు చిన్నపేగులో తాళం చెవి ఉండడంతో తుప్పు పట్టిందని,పేగు లోపన రంధ్రం పడేందుకు సిద్దంగా ఉందన్నారు.తాళం చెవి బయటకు తీయని పక్షంలో పేగుకు రంధ్రాలు పడి పిల్లవాడికి ప్రాణాపాయం సంభవించేదన్నారు.పిల్లలు ఏవైనా వస్తువులు మింగినప్పుడు ఆలస్యం చేయకుండా తక్షణమే వైద్యులను సంప్రదించడం ద్వారా ప్రాణాపాయ స్థితికి చేరుకోకుండా పిల్లలను కాపాడవచ్చన్నారు.40రోజులుగా పడుతున్న ఆందోళనను తగ్గించిన వైద్యులకు బాలుడి తండ్రి బాలసుబ్బయ్య కృతజ్ఞతలు తెలిపారు.



# చిరుధాన్యాలతో మరింత ఆరోగ్యం

గుంటూరు విద్య, మార్చి 25, ప్రభాతవార్త : చిరుధాన్యాలతో మరింత ఆరోగ్యాన్ని చేకుర్చే అంశాల్లో హెచ్‌యుఎల్ సంస్థ చాక్లెట్ ఫ్లేవర్‌లో మిల్లెట్ హార్లిక్స్‌ను ప్రవేశపెట్టిందని ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు.ఈ సూపర్ గ్రెయిన్‌తో హెచ్‌యుఎల్ మొదటి ఉత్పత్తి కాగా,దీన్ని ఫింగర్ మిల్లెట్(రాగి), జొన్న (జోవర్),ఫాక్స్‌టైల్ మిల్లెట్ (కొర్రలు),పెరల్ మిల్లెట్(సజ్జలు) వంటి పలు రకాల చిరుధాన్యాలతో తయారుచేశారు.మల్టి మిల్లెట్స్ కాల్షియం,ఐరన్,ప్రొటీన్,ఫైబర్‌ల సహజ మూలం కాగా,ఇవి పెరుగుతున్న పిల్లలకు కీలకమైన పౌష్టికతను అందిస్తాయి.

# బిఎస్6ఫేజ్ 2 ఎమిషన్ నిబంధనలతో వాణిజ్య వాహనాల ధరలపెంపు


**గుంటూరు విద్య, మార్చి 25, ప్రభాతవార్త :** వాణిజ్య వాహనాల తయారీ సంస్థ టాటా మోటార్స్ ఏప్రిల్ 1నుండి తన వాణిజ్య వాహనాలపై 5శాతం వరకు ధరల పెరుగుదలను అమలుచేయనుందని ఆ సంస్థ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు.మరింత కఠినమైన బిఎస్6 ఫేజ్ 2ఉద్గార నిబంధనలకు అనుగుణంగా కంపెనీ చేసిన ప్రయత్నాల ఫలితంగా ధరలపెంపు నిర్ణయం తీసుకోబడిందని వెల్లడించారు.టాటా మోటర్స్ తన మొత్తం వాహన పోర్ట్‌ఫోలియోను ఈ ప్రమాణాలకు అనుగుణంగా మార్చినందున,మొత్తం వాణిజ్య వాహనాల శ్రేణిలో ధరల పెరుగుదల వర్తించబడుతుంది.వ్యక్తిగత మోడల్,వేరియంట్‌ను బట్టి ధరల మొత్తం మారుతుందని తెలిపారు.

# హెచ్‌ఎండి గ్లోబల్ నూతన ఆవిష్కరణ

**గుంటూరు విద్య, మార్చి 25, ప్రభాతవార్త :** హెచ్‌ఎండి గ్లోబల్, తమ నూతన ఆవిష్కరణ ఫలితాలను వెల్లడించింది.ఈ నేపథ్యంలో నోకియా సీ12ప్రో విడుదల చేస్తున్నట్లు వెల్లడించింది.సౌకర్యవంతమైన అనుభవాలను అందించడంతో పాటుగా,మన్నిక,భద్రతను గతానికి కంటే మిన్నగా అందిస్తుందనే భరోసా ఇస్తుందని పేర్కొన్నారు.దీనియొక్క నిర్మాణం అత్యంత కఠినమైన పరీక్షలను సైతం తట్టుకోవడం వల్ల,సీ 12ప్రో ను పూర్తిగా విశ్వసించవచ్చని హెచ్‌ఎండి గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ ఇండియా అండ్ మెనా సన్మీత్‌సింగ్ కొచ్చార్ వెల్లడించారు.

# టీకాల కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**అద్దంకి , మార్చి, 25 ప్రభాతవార్త :**



జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య సూచించారు. శనివారం అద్దంకిలోని ఏరియా పశువైద్యశాలలో పశువులకు గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని చైతన్య ప్రారంభించారు. నెల రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో పశుపోషకులైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర ఎం. మోహనరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ పద్మేష్, జ్యోతి హనుమంతరావు, కాకాని రాధాకృష్ణ మూర్తి, సందిరెడ్డి రమేష్, నర్రావుల ఏడుకొండలు, ఎల్ రవి, డైరెక్టర్ భువనేశ్వరి, రామకోటేశ్వరరావు, సుబ్బారావు, సాంబిరెడ్డి, లక్ష్మయ్య, చిరంజీవి, పాదయాత్ర రోశయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అనిశెట్టి-పినిశెట్టిల సాహిత్యంపై విస్తృత అధ్యయనం జరగాలి

- రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి25, ప్రభాతవార్త:** అనిశెట్టి-పినిశెట్టిల సాహిత్యం అజరామరం అని రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి అన్నారు. వర్సిటీలోని తెలుగు-ప్రాశ్చభాషా విభాగం ఆధ్వర్యంలో 'అనిశెట్టి-పినిశెట్టి సాహిత్యం-సామాజిక దృక్కోణం' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు శనివారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న రెక్టార్ మాట్లాడుతూ సంస్కృత నాటకకర్తలలో కాళిదాసు, భవభూతి, శ్రీహర్షుడులను నాటకత్రయ కర్తలుగా చెబుతారని వారి రచనల్లో ఎంత గొప్ప తనమున్నా, ఎన్ని విలువలున్నా నేటి కాలం మెచ్చకపోయినా రాబోవుకాలంలో తమ సాహిత్యం అజరామరం అవుతుందని భవభూతి చెప్పినట్లుగా అనిశెట్టి-పినిశెట్టిల సాహిత్యం కూడా అజరామరంగా నిలుస్తుందన్నారు. ఆత్మీయ అతిధిగా పాల్గొన్న యూజిసి కోఆర్డినేటర్ ఆచార్య పి.జె.రత్నాకర్ మాట్లాడుతూ తెలెగు సాహిత్యంతో తనకు దగ్గరసంబంధం ఉందన్నారు. తన చిన్నతనంలో అనిశెట్టి-పినిశెట్టిల నాటకాలను వాటిలోని విలువల్ని బాల్యంలోనే గ్రహించినట్లు పేర్కొన్నారు. వారిపై జాతీయ సదస్సు నిర్వహించడం అబినందనీయమన్నారు. ఈ సదస్సులో ఆచార్య తరపట్ల సత్యనారాయణ, ఆచార్య ఎన్.వి.కృష్ణారావు, విభాగాధిపతి డా॥ఇ.మాధవిలు ప్రసంగించారు. ఈ సదస్సులో అతిధి అధ్యాపకులు డా॥కొమ్ము లలితకుమారి, డా॥కచ్చళ్ళ బలరామ్, డా॥పిల్లి వాసు, డా॥పవన్‌కుమార్, డా॥యశ్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మానవ వసరుల వినియోగంలో సమన్యాయం అవసరం

- జాతీయ సదస్సులో ఏఎన్‌యు వీసి రాజశేఖర్ వెల్లడి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి25, ప్రభాతవార్త:**

ఏసంస్థ అయినా వృద్ధి సాధించాలంటే మానవ వనరుల వినియోగంలో సమన్యాయం అంతర్భాగమవ్వాలని ఏఎన్‌యు వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ అన్నారు. వర్సిటీలోని మానవ వనరుల నిర్వహణా విభాగం ఆధ్వర్యంలో ' మానవ వనరుల నిర్వహణలో వైవిద్యం-సమన్యాయం- అంతర్భాగం' అనే అంశంపై రెండు రోజుల జాతీయసదస్సు శనివారం ప్రారంభమైంది. ప్రారంభసభకు సదస్సు డైరెక్టర్ డా॥బట్టు నాగరాజు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న వీసి మాట్లాడుతూ దేశంలో ఉన్న అనేక సంస్థలలో మానవ వనరుల నిర్వహణ ఎలా ఉందో వివరించారు. అన్నిరంగాలలోనూ సమన్యాయం అవసరంగా పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను అలవర్చుకోవాలని, వాటి ఆధారంగా స్థిరపడాలని సూచించారు. దీనికి కృషి, పట్టుదల, కష్టించేతత్వం అవసరమన్నారు. మానవ వనరుల సద్వినియోగంపై ప్రతీ హెచ్.ఆర్ దృష్టిసారించి ఆయా సంస్థల అభ్యున్నతికి పాటుపడాలని సూచించారు. కీలకోపన్యాసకులుగా పాల్గొన్న రాజమండ్రిలోని ఓఎన్‌జిసి మానవవనరుల విభాగాధిపతి రాఫ్ నవేద్ మాట్లాడుతూ మానవ వనరులు ఉద్యోగి ఉత్పాదకతను గరిష్టస్థాయికి పెంపొందించే వ్యాపార రంగమన్నారు. ఆయా సంస్థలలోని ఉద్యోగులను నిర్వమించడంతో పాటు విధివిధానాలను, పద్దతులను మానవ వనరుల నిర్వాహకులు రూపొందిస్తారన్నారు. ఉద్యోగుల శిక్షణ, సంబంధాలు, జీతబత్యాలలో నిపుణులై ఉంటారని తెలిపారు. సంస్థకు కావలసిన ప్రతిభాపాటవాలను గుర్తించి వాటిని కలిగిఉన్న నిపుణులను గుర్తించడం హెచ్‌ఆర్‌ల బాధ్యతగా పేర్కొన్నారు. గౌరవ అతిధులుగా పాల్గొన్న శ్రీలక్ష్మీ ఆగ్రో పేపర్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ఉన్నత చదువులేకపోయినా ఉన్నత లక్ష్యాలతో, పట్టుదలతో వ్యాపారం చేసి ఉన్నతస్థాయిలో ఉన్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు నైపుణ్యాలు ముఖ్యమని, వాటిని సరైన పద్దతిలో నిర్వహిస్తే విజయాలు సాధిస్తారని సూచించారు. సదస్సు డైరెక్టర్ డా॥ బట్టు నాగరాజు మాట్లాడుతూ సదస్సు లక్ష్యాలను వివరించారు. మానవ వనరులను సక్రమంగా వినియోగించేందుకు, ఆయా సంస్థల్లో ఉన్న లోటుపాట్లును అవగాహన చేసుకునేందుకు, వాటికి పరిష్కారమార్గాలు కనుగొనేందుకు ఇటువంటి సదస్సులు దోహదపడతాయన్నారు. ఈ సదస్సులో రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య స్వరూపరాణి, హైద్రాబాద్‌కు చెందిన వై ఫౌండేషన్ సిఇఓ టి.విశ్వేశ్వర, గుంటూరు జయ కాటన్ ఇండస్ట్రీస్ ఎండి ఎన్.సందీప్, ఇందిరాఫుడ్స్ ఎండి మండవ విశాల్, గణపవరంకు చెందిన సీనియర్ హెచ్ డా॥బి.బాబూరావు, జె.ఎస్.డబ్ల్యూ సిమెంట్స్ నుంచి టి.వి.సాంబశివరావు, రాజమండ్రి గైట్ విద్యాసంస్థల నుంచి ఆచార్య పి.ఆర్.కె.రాజు, విట్‌ఏపి నుంచి ఆచార్య శామ్యూల్ జాన్సన్, హిందూ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ఎస్.వి.రమణ, డా॥అనిత, ఆచార్య సరస్వతీరాజు అయ్యర్‌లు పాల్గొన్నారు. సదస్సుకు కోశాధికారిగా డా॥వి.తులసీదాస్ వ్యవహరించారు.




# దెబ్బతిన్న పంటల పరిశీలన

**బల్లికురవ , మార్చి, 25 ప్రభాతవార్త :**



మండలంలో రెండు రోజుల క్రితం గాలివానతో దెబ్బతిన్న పంటలను శనివారం అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య పరిశీలించారు. ప్రధానంగా పెనుగాలితో కొన్నిపంటలు నేలకూలిపోగా, వాటిని పరిశీలించారు. అంబడిపూడి, కొమ్మినేనివారిపాలెం గ్రామాలలో మొక్కజొన్న పంట పూర్తిగా నేలకు కూలిపోయింది. వ్యవసాయాధికారులతో కలిసి చైతన్య ఆయా పంట పోలాలో పరిశీలించి నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని హామి ఇచ్చారు.

# పోటీ పరీక్షలలో చైతన్య విద్యార్ధులు ప్రతిభ

**అద్దంకి , మార్చి, 25 ప్రభాతవార్త :**

అద్దంకి పట్టణంలోని శ్రీచైతన్య స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు ఐఎన్‌టిఎస్‌ఒ సెకండ్ లెవల్ పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ కనపరిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కాట్రగడ్డ రవీంద్రబాబు తెలిపారు. ఈ ఫలితాలు సాధించడంలో ఉపాధ్యాయులు కృషి, ఆయన ప్రసంశించారు. ఈ ఫలితాలలో గ్రాండ్ ప్రైజ్ కొల్లిసాయి దీపిక, ప్రధమ బహుమతి పి. పంకజ్‌పార్ద్, మూడవ బహుమతి జి. చరణ్, నాల్గవ బహుమతి ఎం. నవనీతకుమార్, బి. హాసినీ, ఐదవ బహుమతి కె. రేమాగ్రెస్, జి. కార్తికేయ, ప్రత్యేక బహుమతులు 8మందికి, కన్సోలేషన్ బహుమతులు 30మందికి, గోల్డ్‌మెడల్ పొందినవారు 115మందికి, మెరిట్ సర్టిఫికేట్ పొందినవారికి ఆర్ఐ.ఒ అనిల్, అంజయ్య, అంజూమ్, డీన్ శ్రీహరి,లు విద్యార్థినీ, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.



# నేడు మేదరమెట్లలో అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ

**కొరిశపాడు , మార్చి, 25 ప్రభాతవార్త :**

మండలంలోని మేదరమెట్ల గ్రామములో ఆదివారం సాయంత్రం 6గంటలకు బొడ్డురాయి సెంటర్‌లోని విజయలక్ష్మి థియోటర్ వద్ద భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహా అవిష్కరణ కార్యక్రమం జరగనున్నది. ఆంధ్రప్రదేశ్ ఎస్.సి. కమీషన్ చైర్మన్ మారుముడి మారుతి విక్టర్ ప్రసాద్ ముఖ్య అతిధిగా పాల్గొన్ని విగ్రహా అవిష్కరణను నిర్వహించనున్నారు. బల్లి రవిచంద్ర, బాచిన కృష్ణచైతన్య. వైవి భద్రారెడ్డి, బాచిన చెంచు గరటయ్యలు విశిష్ట అతిధిలుగా హాజరు కానున్నారని గ్రామ సర్పంచ్ బొనిగల ఎలిసమ్మ తదితరులు ఆత్మీయ అతిధిలు హాజరు కానున్నారు.

# ఎర్ర కలువలు, మందారాలతో దుర్గమ్మకు పుష్పార్చనలు

**ఇంద్రకీలాద్రి, మార్చి 25, ప్రభాతువార్త' :**

ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో శనివారం వసంత నవరాత్రుల్లో నాలుగవ రోజు సందర్భంగా చిన్న రాజగోపురం శ్రీ లక్ష్మీ గణపతి స్వామివార్ల మందిరం ఎదురుగా శ్రీశ్రీశ్రీ అమ్మవారికి కనకాంబరాలు, ఎర్ర కలువలు మందారాలతో అమ్మవారికి ప్రత్యేక పుష్పార్చనలు ఆలయ వైదిక సిబ్బంది ఆధ్వర్యములో శాస్త్రోక్తముగా అర్చకస్వాములు నిర్వహించారు. ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, పాలక మండలి సభ్యులు ఈ విశేష పుష్పార్చనలో పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే లక్ష్యం

మహిళల అభివృద్ధి కోసం వైఎస్సార్సీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అండగా ఉంటామని ఇచ్చిన హామీ మేరకు అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఇప్పటి వరకు వైసిపి ప్రభుత్వం అధికారం చేప్పటిన తరువాత మహిళ సంక్షేమనికి వివిధ సంక్షేమ పథకాల రూపంలో 2లక్షల 25వేల కోట్లు రూపాయలు మహిళలకు అందించడం జరిగిందని అన్నారు.అదే విధంగా 2019సం.మర్చి31 నాటికి పొదుపు సంఘాలు బాకి ఉన్న రూ.25.516 కోట్లు మాఫి చేస్తామని హామి ఇచ్చి అందులో భాగంగా వైఎస్ఆర్ ఆసరా ద్వారా గత రెండు విడతలగా రూ.12758 కోట్లు నేరుగా పొదుపు సంఘాల ఖాతల్లో జామచేసామని అన్నారు,ఇప్పుడు మూడో విడతగా రాష్ట్రం వ్యాప్తంగా 78లక్షల94వేల 169 మహిళలకు వైఎస్ఆర్ ఆసరా ద్వారా నేరుగా వారి ఖాతాలకు రూ6419కోట్లు నిధులు విడుదల చేయడం జరిగిందని అన్నారు.ఈ విధంగా ఇప్పటి వరకు వైఎస్ఆర్ ఆసరా పథకం కింద మహిళ పొదుపు సంఘాలకు రూ19178వేల కోట్లు నేరుగా బ్యాంకు ఖాతాలకు జమ చేసామని అన్నారు,మహిళలకు ఈ పథకం కింద విడుదలచేసే నిధులతో స్వయం ఉపాధి పొందాలంటే అందుకు అన్ని రకాలగా రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉండి తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 9లక్షల86 వేల 616 మంది మహిళలను బ్యాంకులకు అనుసంధానం చేసి 4వేల355కోట్లు రుణాలు ఇప్పించి వ్యాపారాలు పెట్టుకునేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందించిందని అన్నారు.గత టిడిపి ప్రభుత్వం హాయంలో 2014సం.నుండి2019సం.వరకు 14వేలకోట్ల రూపాయలు మహిళలకు బ్యాంకుల ద్వార రుణాలు ఇచ్చిందని అన్నారు.అయితే వైసిపి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తరువాత మహిళ ఆర్ధిక పరిపుష్ఠికోసం పొదుపు సంఘాలకు బ్యాంకుల అనుసంధానం ద్వారా ప్రతి ఏటా రూ.30వేల కోట్లు రుణాలు అందించి మహిళల జీవన స్థితిగతులు మెరుగు పరచడానికి మా ప్రభుత్వం తమ పూర్తి సహకారాలు అందిస్తుందని అన్నారు.పొదుపు సంఘాలకు బ్యాంకుల ద్వారా అందించే రుణాలపై వడ్డి శాతం సైతం తగ్గించేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.ఇందులో భాగంగా రూ.3లక్షలు బ్యాంకు అనుసంధానం ద్వారా రుణం పొందిన వారికి 13శాతం వడ్డి ఉండగా దాన్ని 7శాతానికి తగ్గించామని అన్నారు.అదే విధంగా బ్యాంకు అనుసంధానం ద్వారా రూ.5లక్షల రుణం పొందిన వారికి 13 శాతం వడ్డి ఉంటే 9.5శాతం వడ్డి తగ్గిచండం జరిగిందని,త్వరలో ఈ వడ్డి శాతాన్ని మరింత తగ్గించేందకు బ్యాంకర్లతో చర్చిస్తున్నామని సిఎం జగన్ స్పష్టం చేసారు.పొదుపు సంఘాల ద్వారా మహిళలకు ఆర్ధిక అభివృద్దితో దేశానికి ఆంధ్రరాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.అంతేకాకుండా ఆంధ్రరాష్ట్రంలో పొదుపు సంఘాలద్వారా మహళలు రుణాలు తిరిగి సక్రమంగా చెల్లించే విషయంలో 99.55శాతం తిరిగి చెల్లింపుల్లో ఆంధ్రరాష్ట్ర దేశానికి రోల్ మోడల్‌గా నిలిచిందని అన్నారు.వైసిపి ప్రభుత్వం మహిళ సంక్షేమనికి,అభివృద్ధికి గత 45నెలలుగా వైసిపి ప్రభుత్వ చూపుతున్నా చిత్తశుద్ధికి ఇదే నిరదర్శమని అనా న్నరు.వైసిపి అధికారంలోకి వచ్చకా సున్నా వడ్డి పథకానికి రూ.3వేల36కోట్లు తిరిగి చేల్లించదని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 82 లక్షల మంది విద్యార్ధులకు అమ్మఒడి పథకం కింద రూ.19వేల674కోట్లు విద్యార్ధుల తల్లుల ఖాతల్లో జామ చేసామని అన్నారు.రాష్ట్రంలో 26లక్షల39వేల మందికి రూ.14వేల219కోట్లు చేయూత పథకం ద్వారా అందిచామన అన్నారు.అదే విధంగా కాపు నేస్తం పథకం ద్వారా 3లక్షల56వేల మందికి రూ.1518కోట్లు,ఈబిసి నేస్తం పథకం ద్వారా 596కోట్లు,విద్యాదీవేన పథకం ద్వారా 26లక్షల 99వేలమందికి రూ.9947కోట్లు,వసతిదీవేన పథకం ద్వారా 22లక్షల57వేల మందికి 3360కోట్లు నిధులు అందించడం జరిగిందని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 22లక్షల మంది మహిళలకు ఇళ్ళ నిర్మాణం చెపట్టడం జరిగిందని త్వరలో వారి అందజేయడం జరుగుతుందని అన్నారు.మహిళలను అన్ని రంగల్లో అభివృద్ధి పథం వైపు నడిపించలనే కృషి చేస్తున్నా ప్రభుత్వం దేశంలో ఎక్కడలేదని అన్నారు.మహిళలకు అన్ని రంగల్లో 50శాతం అమలు విషయం చట్టరూపం దాల్చడమే కాకుండ ప్రముఖ వ్యాపార దిగ్గజ సంస్థలలైన ఎల్ఎన్‌టి,రిలయన్స్ ,మహేంద్ర,హిందుస్ధాన్ యూనిలివర్,అమూల్,ఐటిసి,పిఆండ్‌జి,పామగేర్,కాల్‌గుడి వంటి వ్యాపార సంస్దలతో ప్రభుత్వం ఒప్పందాలు చేసుకోని ఈ సంస్దలను బ్యాంకులకు అనుసంధానం చేసి మహిళలకు అపారమైన వ్యాపార మర్గాలు చూపడానికి ప్రభుత్వం శెరవేగంగా అడుగులు వేస్తుందని అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళల రక్షణకోసం దిశా యూప్‌ను ఎంతో ప్రతిష్మకంగా అమలు చేయడం పాటు 1కోటి 15లక్షలమందిని దిశా యాప్‌లో రిజిష్టేన్ చేసి వారికి అండగా నిలుస్తున్నామని అన్నారు.భవిష్యత్‌లో కుడా మహిళల సంక్షేమమ,అభివృద్ధికి వైసిపి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని సిఎం జగన్‌మోహనరెడ్డి స్పష్టం చేసారు.ముందుగా జ్యోతి ప్రజ్వాలజ చేసి వైఎస్ఆర్ ఆసారా పథకాన్ని సభ వేదిక నుండి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సభ వేదిక పై మంత్రులు సిఎం జగన్‌తో సెల్ఫీదిగడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలోఉప ముఖ్యమంత్రులు కొట్టు సత్యానారయణ,బూడి ముత్యాలనాయుడు, రాష్ట్ర మంత్రులు తానేటి వనిత,ఆర్‌కె రోజా,కారుమూరి నాగేశ్వరరావు,ఉషాశ్రీచరణ్,పిలిపే విశ్వరూప్,ఎంపిలు కోటగిరి శ్రీధర్.మిధన్‌రెడ్డి,రాజ్యసభ సభ్యులు పిల్లి సూభాష్‌చంద్రబోస్,ప్రభుత్వ చిప్‌విఫ్ మూదునూరి ప్రసాదరాజు,జడ్‌పి ఛైర్మన్ కవూరు శ్రీనివాస్,ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహన్,సెర్ప్ సిఈఓ ఇంతియాజ్,ఎంఎల్‌సి వంక రవీంద్ర,జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్,ఏలూరు రెంజ్ డిఐజి పాల్‌రాజు,ఎస్‌పి రాహల్‌దేవ్‌శర్మ,జాయింట్ కలెక్టర్ అరుణ్‌బాబు,నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శరాజేంద్ర,ఎమ్మెల్యేలు ఆళ్ళ నాని,చెరుకువాడ శ్రీరంగనాథరాజు,కోటారి అబ్బయ్య చౌదరి,దూలం నాగేశ్వరరావు,మేకా వెంకటప్రతాప్ అప్పారావు,పుప్పాల వాసుబాబు,తెల్లం బాలరాజు,ఉన్నమట్ల ఏలిజా,తలారి వెంకట్రావు,పాముల పుష్పశ్రీవాణి,కురసాల కన్నబాబు,ఏలూరు అర్భన్ అధారిటి ఛైర్ పర్సన్ మాద్యానపు ఈశ్వరి,శెట్టిబలిజ కార్పోరేషన్ ఛైర్మన్ గుబ్బల తమ్మయ్య,సాహిత్య అకాడమి చైర్‌పర్సన్ పిల్లగోళ్ళల శ్రీలక్ష్మి, దెందులూరు జడ్‌పిటిసి ఘంటా పద్మశ్రీ,సిఎం పర్యటన పరిశీలకులు తలసీల రఘురాం అధికారులు ప్రజాప్రతినిధులు భారి సంఖ్యలో మహిళలు పాల్గోన్నారు.

# ఏప్రిల్ 13 నుంచి ఎస్ఎస్‌సి మూల్యాంకనం

## 11 జిల్లా కేంద్రాల్లో.. 18 సెంటర్లలో స్పాట్ వాల్యుయేషన్

## జిల్లా కలెక్టర్లు, డిఇఒలతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఏప్రిల్ 3 నుంచి ప్రారంభం కానున్న 10వ తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించిన మూల్యాంకనం(స్పాట్ వాల్యుయేషన్)ను ఏప్రిల్ 13 నుంచి ప్రారంభించనున్నారు. మూల్యాంకనం ప్రక్రియను ఏప్రిల్ 21 వరకు ఒకే విడతలో పూర్తి చేయాలని అధికారులు నిర్ణయించారు. ఎస్ఎస్‌సీ మూల్యాకంనాన్ని రాష్ట్రంలోని 11 జిల్లా కేంద్రాల్లో మొత్తం 18 సెంటర్లలో నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను తెలియజేయడానికి ఏప్రిల్ 8న ఎగ్జిమినర్లకు సూచనలు, సలహాలు చేయడానికి ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో ఏప్రిల్ 3 నుంచి 13 వరకు ఎస్ఎస్‌సీ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శుక్రవారం జిల్లా కలెక్టర్లు, డిఇఒలతో విడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఎస్ఎస్‌సీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సీఎస్ అధికారులను ఆదేశించారు. పరీక్షలకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4,94,616 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. వారి కోసం రాష్ట్రంలో 2652 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశా రు. పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30వరకు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

# రాష్ట్రవ్యాప్తంగా 88.51 లక్షల మందికి కంటి పరీక్షలు

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఇప్పటి వరకు రాష్ట్రంలో 88,51,164 మందికి కంటి పరీక్షలను నిర్వహించారు. వారిలో 14,69,533 మందికి రీడింగ్ గ్లాసులను పంపిణీ చేశారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారి దృష్టిలోపాలను నివారించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు రాష్ట్రంలో విజయవం తంగా కొనసాగుతోంది. రాష్ట్ర ముఖ్య మంత్రి కె చంద్రశేఖరరావు అంధత్వ రహిత సమాజాన్ని నిర్మించాలనే గొప్ప సంకల్పంతో జనవరి 19 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం ద్వారా కంటి సమస్యలు దూరమవుతున్నాయని ప్రజలు సంబురపడుతున్నారు. 18 సంవత్సరాలు పైబడిన వారికి కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి కళ్లద్దాలు ఉచితంగా పంపిణీ చేస్తుండటంతో కళ్లద్దాలు తీసుకున్న వారు మురిసిపోతున్నారు. కంటి చూపు సరిగా కనిపించక ఇబ్బందులు పడుతున్న వారు తమ దగ్గరకు వచ్చి కంటి వెలుగు శిబిరాలు ఏర్పాటు చేసి కంటి పరీక్షలు నిర్వహించి తమ జీవితాల్లో వెలుగులు నింపుతున్న ముఖ్యమంత్రి సల్లగుండాలని తమ దీవెనలిస్తున్నారు. శిబిరాలకు వచ్చే ప్రజలు ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమం మంచిదని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కంటి వెలుగును జూన్ 15 వరకు కొనసాగించనున్నారు. సెలవు దినాల్లో మినహా సిబ్బంది స్థానికంగా అందుబాటులో ఉంటూ పరీక్షలను త్వరగా పూర్తి చేసేలా చొరవ చూపుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1500 బృందాలతోపాటు బఫర్ బృందాలను కూడా ఏర్పాటు చేశారు. అన్ని మండలాల్లో, పురపాలక కేంద్రాల్లో పనిచేస్తున్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను యూనిట్‌గా తీసుకుని గ్రామాలను ఎంపిక చేశారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, అధికారులు గ్రామాల్లో జనాభా వారీగా వివరాలు సేకరించి అందుకు అనుగుణంగా శిబిరాలు నిర్వహిస్తున్నారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుంటున్నారు. స్థానిక ప్రజాప్రతినిదులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, పురపాలక ఛైర్మన్, కమిషనర్లు, కౌన్సిలర్ల సహాయం తీసుకుంటూ ఆ ప్రాంతంలోని 18 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరూ పరీక్షలు చేయించుకునేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలను సంపూర్ణ ఆరోగ్యవంతులను చేయడమే లక్ష్యంగా గ్రామ గ్రామాన ఆరోగ్య మహిళా కేంద్రాలను ఏర్పాటు చేసింది. మహిళ ఆరోగ్యం ఇంటికి సౌభాగ్యం అనే లక్ష్యంతో మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ప్రత్యేకంగా మహిళా ఆరోగ్య కేంద్రాలను ప్రారంభిం చింది. మహిళా ఆరోగ్య కేంద్రాల ద్వారా 8 విభాగాల్లో మహిళలకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి తదుపరి చికిత్సను పూర్తి ఉచితంగా అందించేందుకు మహిళా ఆరోగ్యన కేంద్రాలు దోహదపడుతు న్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఆరోగ్య మహిళా కేంద్రం నిర్వహణపట్ల విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రాథమిక డయాగ్నస్టిక్, క్యాన్సర్ స్క్రీనింగ్, సూక్ష్మ పోషకలోపాలు, మూత్రనాళ ఇన్ఫెక్షన్‌లు, పీఐడీ, పీసీఓఎస్, కుటుంబ నియంత్రణ, రుతుస్రావ సమస్యలు, మోనోపాజ్ మేనేజ్‌మెంట్, లైగింక వ్యాధులు, శరీర బరువు అంశాలు ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేస్తున్నారు.



# తొలి టి20లోనే పాక్‌కు అఫ్ఘాన్ షాక్

## పాక్ జట్టుపై అవలీలగా గెలిచిన పసికూన

**షార్జా:** పాకిస్థాన్ ఆఫ్ఘనిస్తాన్ జట్లమధ్య జరిగిన తొలి టి20 మ్యాచ్‌లోనే పసికూన అఫ్ఘాన్ పాకిస్తాన్‌కు చుక్కలుచూపించింది. షార్జా వేదికగాజరిగిన ఈమ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన పాకిస్థాన్‌టీమ్ ఆఫ్ఘనిస్థాన్ బౌలర్ల దెబ్బకు నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 92 పరుగులే చేసింది. లక్ష్యఛేదనలో అఫ్ఘాన్ టీమ్ 17.5 ఓవర్లలోనే నాలుగు వికెట్లనష్టంతో 98 పరుగులుచేసి పాక్‌కు చుక్కలు చూపించింది. టి20 క్రికెట్‌చరిత్రలో పాకిస్థాన్‌పై ఆఫ్ఘన్‌జట్టు గెలవడం ఇదే తొలిసారి. మ్యాచ్‌లో టాస్‌గెలిచిన పాక్ కెప్టెన్ షదాబ్‌ఖాన్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. కొన్నేళ్లుగా షార్జాలో పాక్ మ్యాచ్‌లు ఆడుతున్నా ఆఫ్ఘన్ బౌలర్లధాటికి టీమ్ బ్యాటర్లు చేతులెత్తేసారు. ఓపెనర్ మహ్మద్ హ్యారిస్ ఆరుపరుగులతో తొలివికెట్‌గా క్రీజువీడాడు. తర్వాత తాహిర్ 16 పరుగులు, ఇమాద్ వసీమ్ 18, షదాబ్‌ఖాన్ 12, ఆస్రఫ్ రెండు, నసీమ్‌షా రెండు పరుగులతోపాటు సాఫిక్, ఆజామ్‌ఖాన్‌లు పరుగులులేకుండానే పెవిలియన్‌కు చేరారు. టీమ్‌లో ఇమామ్ వసీమ్‌చేసిన 18 పరుగులే టాప్‌స్కోరుగా నిలిచింది. ఆఫ్ఘన్ బౌలర్లలో ఫరూఖీ, ముజీబ్, నబీ తలోరెండు అజ్రతుల్లా నవీన్ ఉల్‌హాల్, రషీద్‌ఖాన్ ఒక్కో వికెట్‌తీసారు. లక్ష్యఛేదనలో ఆఫ్ఘన్‌టీమ్ కూడా మొదట తడబడింది. ఓపెనర్లు రహ్మాతుల్లా216, ఇబ్రహీం తొమ్మిదితోపాటు గుల్బుద్దీన్‌నబీ పరుగులు లేకుడానే తక్కువ స్కోరుకే ఔట్ అయ్యారు. మహ్మద్‌నబీ మాత్రం 38 బంతుల్లో మూడు ఫోర్లు ఒక సిక్స్‌తో 38 పరుగులు సాధించాడు. చివరివరకూ క్రీజులో నిలిచాడు. ఆతడికి కరీమ్ (7), నజీబుల్లా జర్దాన్(17) అండగా నిలిచారు. దాంతో 17.5 ఓవర్లలో ఆఫ్ఘనిస్తాన్ నాలుగు వికెట్లనష్టానికి 98 పరుగులతో విజయం సాధించింది. పాక్ బౌలర్లలో ఇస్రానుల్లా రెండు, నసీమ్‌షా, ఇమాద్‌వసీమ్ చెరో వికెట్ తీసారు.

# శ్రీలంకపై తొలి వన్డేలో కివీస్ సూపర్ విక్టరీ

## 198 పరుగుల తేడాతో శ్రీలంక ఓటమి



**ఆక్లాండ్:** న్యూజిలాండ్‌గడ్డపై శ్రీలంకతో జరుగుతున్న వన్డేసిరీస్‌లో కివీస్‌జట్టు తొలి వన్డేలో విజయం సాధించింది. ఆక్లాండ్ వేకదిగా జరిగిన తొలి వన్డేలో కివీస్ బౌలర్ల దెబ్బకు శ్రీలంక టీమ్ 198 పరుగుల తేడాతో ఓటమి పాలయింది. మూడు వన్డేల సిరీస్‌లో 1:0తో కివీస్ ప్రస్తుతం ఆధిక్యంలో ఉంది. రెండో వన్డే మంగళవారం జరుగుతుంది. మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన కివీస్‌జట్టు 49.3 ఓవర్లలో 274 పరుగులుచేసింది. జట్టులో ఓపెనర్ ఫిన్ అలెన్ 51పరుగులు చేసాడు. డారలనఈమిచెల్ 47, గ్లెన్ ఫిలిప్స్ 39, రచిన్‌రవీంద్ర 49 పరుగులతోచెప్పుకోదగిన స్కోరుచేసారు. మరో మూడు బంతులు మిగిలి ఉండగానే కివీస్ ఆలౌట్ అయింది. శ్రీలంక బౌలర్లలో కరుణరత్నే నాలుగు, రజిత లాహిరుకుమార రెండేసి వికెట్లు, మధుశంక, శనక చెరోవికెట్‌తీసారు. 275 పరుగుల లక్ష్యఛేదనలో శ్రీలంక టీమ్ మొదటినుంచి వికెట్లు నష్టపోయింది. ఓపెనర్లు నిశాంక తొమ్మిది, ఫెర్నాండో నాలుగు పరుగులుచేసి సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యారు. తర్వాత వచ్చిన కుశాల్‌మెండిస్ 16 బంతులు ఆడినా పరుగులు రాలేదు. అసలంక తొమ్మిది, కెప్టెన్ శనక వంటివారు సైతం క్రీజును వీడారు. వనిందు హసరంగ రెండు, రజిత ఐదు, తక్కువ స్కోరుకే ఔట్ అయ్యారు. ఏంజెలో మాథ్యూస్ 18 పరుగులుచేస్తే చమిక కరుణరత్నె 11, లాహిరుకుమార పదిపరుగులు మాత్రమే డబుల్ డిజిట్‌స్కోరును చేసారు. కివీస్ బౌలర్లలో హెనీ సిప్లీ ఐదు వికెట్లు తీస్తే డార్లీ మిచెల్, టిక్నర్ చెరో రెండు వికెట్లుతీసారు. ఓవరాల్‌గా 19.5 ఓవర్లలోనే శ్రీలంక 76 పరుగులకే ఆలౌట్ అయింది.




# బాక్సింగ్‌లో తొలిస్వర్ణం

## 48 కిలోల విభాగంలో నీతూఘంగాన్ విజయం

**న్యూఢిల్లీ:** దేశ రాజధానిలోజరుగుతున్న మహిళల ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ తొలి స్వర్ణం సాధించింది. 48 కిలోల విభాగం ఫైనల్ బౌట్‌లో నీతూ ఘంగాన్ మంగోలియాకు చెందిన లుట్సాయ్‌ఖాన్ అల్‌టాంట్ సెట్‌సెగ్‌పై 5:0 తేడాతో విజయంసాధించి ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో తొలి స్వర్ణం కైవసంచేసుకుంది. హర్యానాకు చెందిన 22 ఏళ్ల నీతూ 2022 బర్మింగ్ హామ్ కామన్వెల్త్ క్రీడల్లోనూ స్వర్ణం గెలిచి వెలుగులోకి వచ్చింది. ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో తొలి బౌట్‌నుంచి ఆధిపత్యంతో ఉన్న నీతూ తొలిమూడు బౌట్‌లను రిఫరీమ్యాచ్‌ను నిలిపివేయడంతో (ఆర్‌ఎస్‌సి) విజయం సాధించింది. సెమీస్‌లో కజకిస్తాన్‌కు చెందిన అలువా బాల్కిబెకోవాపై 5:2 తేడాతో విజయం సాధించిన ఘంగాన్‌ఫైనల్‌లో మంగోలియా బాక్సర్‌ను మట్టికరిపించి పసిడిపతకం పట్టింది. ఈరోజే జరిగిన మరో పసిడిపోరులో సావిటీ బూరా 81 కిలోల విభాగంలో తన అదృష్టం పరీక్షించుకోనుంది. ఆదివారం జరిగే మరో రెండు పసిడిపోరాటాల్లో లవ్లీనా బోర్గోహైన్ 75 కిలోలు, ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ నిఖత్‌జరీన్ 50 కిలోల విభాగంలో వేరువేరు ప్రత్యర్థులతో తలపడనున్నారు.

# ఉప్పల్ స్టేడియంలో ఆరెంజ్ ఆర్మీ ప్రాక్టీస్ షురూ



**హైదరాబాద్:** క్రికెట్ అభిమానులను ఎంతో అలరించే క్యాష్‌రిచ్‌లీగ్ ఐపిఎల్ 2023 మరికొన్నిరోజుల్లోప్రారంభం అవుతుండగా జట్లు అన్నీ కూడా ప్రాక్టీస్‌సెషన్‌లో మునిగి తేలుతున్నాయి. ఆహ్మదాబాద్ వేదికగా తొలిమ్యాచ్ డిఫెండింగ్ ఛాంపియన్ గుజరాత్ టైటాన్స్, సీఎస్కె జట్లమధ్య జరుగుతుంది. ఇప్పటికే మెగా లీగ్‌కోసం జట్లు అన్నీ కూడా నెట్‌ప్రాక్టీస్‌చేస్తున్నాయి. అదేదారిలో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుసైతం ఉప్పల్ మైదానంలో నెట్స్‌లో తీవ్రంగా ప్రాక్టీస్‌చేస్తోంది. జట్టు బ్యాటర్ హ్యారీబ్రూక్ నెట్‌ప్రాక్టీస్ వీడియోను ఎస్సార్‌హెచ్ ట్వీట్‌చేసింది. నెట్స్‌లో ఫాస్ట్ బౌలర్లను ఎదుర్కొన్న బ్రూక్ భారీసిక్స్‌లతో విరుచుకుపడ్డాడు. ఈ వీడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. ఇక ఐపిఎల్ 2023 మినీ వేలంలో ఇంగ్లండ్ విధ్వంసకర ఆటగాడు హ్యారీబ్రూక్‌ను 13.25 కోట్లభారీ ధర వెచ్చించి ఎస్సార్‌హెచ్ కొనుగోలుచేసింది. బ్రూక్ మంచి ఫామ్‌లో ఉన్నాడు. తన సూపర్‌ఫామ్‌ను ఐపిఎల్‌లో కూడా కొనసాగించాలని ఆరెంజ్ ఆర్మీ ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. ఎస్ఆర్‌హెచ్‌తన తొలిమ్యాచ్ ఏప్రిల్ రెండున ఉప్పల్ వేదికగా రాజస్థాన్ రాయల్స్‌తో తలపడుతుంది.



## వాణిజ్యం

# ఇంటెల్ సహ వ్యవస్థాపకుడు మృతి

**శాన్‌ఫ్రాన్సిస్కో, మార్చి 25:** ఇంటెల్ కార్పొరేషన్ సహ-వ్యవస్థాపకుడు, మాజీ చైర్మన్ అయిన గోర్డాన్ మూర్ 94 సంవత్సరాల వయస్సులో మరణించినట్లు కంపెనీ ప్రకటించింది. శుక్ర వారం హవాయిలోని తన ఇంట్లో కుటుంబసభ్యుల సమక్షంలో తుదిశ్వాస విడచినట్లు గోర్డాన్, బెట్టీ మూర్ ఫౌండేషన్ ఒక ప్రక టనలో తెలిపింది. ఎలక్ట్రానిక్స్ సెమీకండక్టర్ చిప్‌ల రూపకల్పన, తయారీలో ముఖ్యమైన పాత్ర పోషిం చిన మూర్, సిలికాన్ వ్యాలీ మార్గదర్శకుడిగా, ఎలక్ట్రాని క్స్ ఉత్పత్తులలో కొత్త ఆవిష్కరణలకు నాంది పలికారు. మూర్, అతని సహచరుల రాబర్ట్ నోయిస్, ఆండ్రూ గ్రోవ్‌తో కలిసి జులై 1968లో ఇంటెల్‌ను స్థాపించారు. తర్వాత కాలంలో ఇది ప్రపంచంలోనే అతిపెద్ద సెమీకండక్టర్ల తయారీ సంస్థగా ఎదిగింది. ప్రస్తుతం ప్రపంచంలోనే 80శాతం కంప్యూటర్లకు ఈ సంస్థే మైక్రోప్రాసెసర్‌లను సరఫరా చేస్తుంది. మూర్ 1975 వరకు ఇంటెల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా, 1979లో బోర్డ్ చైర్మన్‌గా, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా, 1997 వరకు చైర్మన్‌గా ఉన్నాడు. 2023లో ఫోర్బ్స్ మ్యాగజైన్ మూర్ నికర సంపదను 7.2బిలియన్ డాలర్లుగా అంచనా వేసింది. 2000 సంవత్సరంలో తన భార్యతో కలిసి, గోర్డాన్, బెట్టీ మూర్ ఫౌండేషన్‌ను స్థాపించాడు. మూర్ 2002లో అప్పటి అమెరికా ప్రెసిడెంట్ జార్జ్ డబ్ల్యూడాట్ బుష్ నుంచి ఆ దేశ అత్యున్నత పురస్కారం మెడల్ ఆఫ్ ఫ్రీడమ్‌ను అందు కున్నాడు. మూర్ 1965లో రాసిన ఒక వ్యాసం ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఆదరణ పొందింది. ముఖ్యంగా రానున్న కాలంలో టెక్నాలజీ పెరుగుదలలో భాగంగా మైక్రోచిప్‌లపై ట్రాన్సిస్టర్ల సంఖ్య ప్రతి యేడాది పెరుగుతుందని, కంప్యూ టర్ల ప్రాసెసింగ్ సామర్థ్యం రెట్టింపవుతుందంటూ ఆయన చెప్పిన సిద్ధాంతం 'మూర్స్ లా' గా పేరుగాంచింది. అలాగే చిప్‌ల కారణంగా ఆటోమొబైల్, కంప్యూట ర్‌లు, కమ్యూనికేషన్‌తో సహా వివిధ రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు వస్తాయని అప్పుడే మూర్ తన వ్యాసంలో పేర్కొన్నాడు.

# క్రెడిట్ స్యూయిస్‌పై యుబిఎస్ విలీనం ఎఫెక్ట్



**వాషింగ్టన్, మార్చి 25:** అమెరికా బ్యాంకింగ్ రంగంలోకి వచ్చిన సంక్షోభం సెగలు అటుతిరిగి ఇటు తిరిగి ఇప్పుడు భారతదేశాన్ని కూడా తాకుతున్నాయి. అయితే ఈ క్రమంలో నష్ట పోతు న్నది మాత్రం వేల సంఖ్యలో ఉద్యోగులే. మరోపక్క ఈ గందరగోళం ఇన్వెస్టర్లకు భారీగా ఆర్థిక నష్టాలను కలిగిస్తోంది. తాజాగా యూరప్‌లోని అతిపెద్ద బ్యాంకు క్రెడిట్ స్యూయిస్ కుప్పకూలడంతో దానిని కాపాడేందుకు రెగ్యులేటరీలు చర్యలు చేపట్టాయి. దీంతో క్రెడిట్ స్యూయిస్-యుబిఎస్ విలీనమై ఒకే సంస్థగా మారి పోనున్నాయి. వివరాల ప్రకారం ఈ మెర్జర్ డీల్ 3.25 బిలియన్ డాలర్లకు జరిగిందని తెలు స్తోంది. స్విస్ అధికారులు దీనిని దగ్గరుండి పూర్తి చేసినట్లు సమాచారం. అయితే రెండు బ్యాంకులను విలీనం చేయాలనే నిర్ణయం భారతదేశంలోని ఉద్యో గాలపై పెద్ద ప్రభావాన్ని చూపుతోంది. దేశంలోని మూడు నగరాల్లో ఈ కంపెనీలకు చెందిన దాదాపు 14వేల మంది ఉద్యోగులు పనిచేస్తు న్నారు. దేశంలో యుఎస్‌బి, క్రెడిట్ స్యూయిస్ రెండింటి సాంకేతిక కేంద్రాలు స్విస్ ప్రభుత్వ మద్దతుతో స్వాధీనం చేసుకున్న తర్వాత భారీ దెబ్బకు గురవుతాయి. ఈ టెక్నాలజీ సెంటర్లలో దాదాపు 7వేల మంది భారతీయులు పనిచేస్తున్నారు. తాజా విలీనం తర్వాత ఖర్చులను తగ్గిం చేందుకు యుబిఎస్ దృష్టిసారించవచ్చని తెలు స్తోంది. ఉద్యోగుల కోతల గురించి కంపెనీ ఎలాంటి అధికారిక ప్రకటన చేయనప్పటికీ, 2027నాటికి కంబైన్డ్ కంపెనీ వార్షిక వ్యయాన్ని 8 బిలియన్ డాలర్లకుపైగా తగ్గించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మొత్తం గత సంవత్సరం క్రెడిట్ స్యూయిస్ చేసిన ఖర్చుల్లో సగం. చర్చలు ముగిసి డీల్ పూర్తియ్యేంత వరకు క్రెడిట్ స్యూయిస్ ఉద్యోగులను ప్రత్యర్థులుగానే చూడాలని, వారిని వ్యాపారానికి సంబంధించిన ఎలాంటి రహస్యాలను వెల్లడించొద్దని యుబిఎస్ సిఇఒ రాల్ఫ్ హామర్స్ ఉద్యోగులకు మెమో ద్వారా వెల్లడించారు. ఇదే సమయంలో బ్యాంకుపై ఎలాంటి ఆందోళనలు వద్దని క్రెడిట్ స్యూయిస్ చైర్మన్ ఆక్సెల్ లెమాన్, సిఇఒ ఉల్రిచ్ కోర్నర్ ఉద్యోగులను కోరారు.


75 Azadi Ka Amrit Mahotsav

G20 भारत 2023 INDIA

గమనిక! GST పన్ను చెల్లింపుదారులకు

ఎవరి మొత్తం వార్షిక టర్నోవర్ నిర్దేశిత పరిమితికి మించుతుందో అట్టి వారు ఆర్థిక సంవత్సరం 2023-24 కి

31 మార్చి, 2023 వరకు

GST కాంపోజిషన్ పథకాన్ని ఎంచుకోవచ్చు

అర్హత గల పన్ను చెల్లింపుదారులైతే, కాంపోజిషన్ పథకాన్ని ఎంచుకోవాలనుకుంటారో, అట్టి వారు GST పోర్టల్ (www.gst.gov.in) యందు దిగువ శ్రేణులను అనుసరించాల్సి ఉంటుంది.

పన్ను చెల్లింపుదారుల ఇంటర్ ఫేస్‌కు లాగిన్ అవ్వండి

సేవలు > నమోదు > కి వెళ్లండి. కాంపోజిషన్ లేవీ దరఖాస్తును ఎంచుకోండి

ఫారం GST CMP-02 ను పూరించి సమర్పించండి

అర్హత గల ఏ పన్ను చెల్లింపుదారులు ఎవరైతే, ఈపాటికే కాంపోజిషన్ పథకాన్ని ఎంచుకున్నారో, వారు మళ్లీ GST CMP-02 ఫారాన్ని ఫైల్ చేయాల్సిన అవసరం లేదు

ప్రయోజనాలు

సులభమైన & సౌలభ్యవంతమైన సమ్మతి

ఆకర్షణీయమైన పన్ను రేట్లు

కనిష్ట సమ్మతి అవసరాలు

సరుకులు మరియు సేవల సరఫరాదారులకు లభ్యం

తక్కువ బుక్‌కీపింగ్

యాంత్రిక రెన్యూవల్ మరియు అందిపుచ్చుకొనుటలో సౌలభ్యం

| * సరఫరాదారుల తరహా | | # ఆ.సం. 2022-23లో మొత్తం వార్షిక టర్నోవరు |
|---|---|---|
| సరుకుల సరఫరాదారు | 08 నిర్దేశిత రాష్ట్రాల్లో నమోదిత పన్ను చెల్లింపుదారులు | రూ.75 లక్షల వరకు |
| | ఇతర రాష్ట్రాల్లో నమోదిత పన్ను చెల్లింపుదారులు | రూ.150 లక్షల వరకు |
| సేవల సరఫరాదారు | | రూ.50 లక్షల వరకు |

వివరములకు దయచేసి స్కాన్ చేయండి

మరిన్ని వివరముల కోసం దయచేసి CGST రూల్స్ యొక్క విభాగము 10 ఆఫ్ CGST చట్టం, రూల్ 3-7లను మరియు నోటిఫికేషన్ నెం.14/2019-సెంట్రల్ ట్యాక్స్ తేదీ 07.03.2019ని చూడగలరు.

cbc 15502/13/0022/2223

GST కాంపోజిషన్ పథకం: చిన్న పన్ను చెల్లింపుదారులకు భారీ ప్రయోజనాలు

Central Board of Indirect Taxes and Customs

@cbic_india @cbicindia @cbicindia @CBIC INDIA @cbic www.cbic.gov.in


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14